సంపుటి : 78 సంచిక : 04 పుటలు : 52

జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు కార్తిక బహుళ షష్ఠి
10-16 నవంబర్ 2025
వెల : ₹20/-

కోనసీమ కొబ్బరి

ఉనికి కోసం ఉక్కిరి బిక్కిరి

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

భారత్ వికాస్ జనరిక్ మెడికల్ షాపులు

గత 12 సంవత్సరాలుగా మేము జంటనగరాలలో 14 కు పైగా ఉన్న మా భారత్ వికాస్ జనరిక్ మెడికల్ షాపుల ద్వారా అందిస్తున్న సేవలను షుమారు నెలకు 20,000 మందికి పైగా ప్రజలు వినియోగించుకుంటూ, ప్రతి నెలా కోటి రూపాయల వరకు అదా చేసుకుంటున్నారు. మా వద్ద షుగర్, బి.పి., గ్యాస్ ట్రబుల్, గుండె జబ్బు, నరాల బలహీనత, ఎలర్జీ మొదలైన రోగాలకు మరియు కాల్షియం, విటమిన్‌లకు సంబంధించిన షుమారు 600 రకాల జనరిక్ మందులు అందుబాటులో ఉన్నాయి. మేము నాణ్యమైన మందులు మరియు సిప్లా, ఎలంబిక్, ర్యాన్‌బ్యాక్సీ, ఆబ్బోట్ వంటి ప్రముఖమైన కంపెనీల మందులను మాత్రమే అమ్ముతున్నాము.

Rate Chart of Few Generic Medicines

S.No.	Brand Name	Company Price	Generic Brand Name	Generic Medicine	Prescribed Price	BVP Price
1	Amaryl 2 (10's)	166.64	Glimicut-2mg (10's)	Glimipride 2mg	62	10
2	Rosuvas-10mg (10's)	210	Rosu-HDL (10's)	Rosuvastatin 10mg	185	34
3	Clopitab-75 (10's)	85	Clopizen 75mg (10's)	Clopidogrel 75mg	77.50	18
4	Telma-40 (10's)	96.39	Telmiwock 40mg (10's)	Telmisartan 40mg	72.57	19
5	Shelcal (15's)	131	Sheldeal (15's)	Calcium Carbonate 500mg+D3	90	17
6	Pantop-40mg (10's)	155	Pantosec 40mg (10's)	Pantoprazole 40mg	130.51	26
7	Zincovit (15's)	105	Zincotop (15's)	B Complex with Vitamins	81	47
8	Amlopres-AT (10's)	34.96	Amlip AT (10's)	Amlodipine+Atenolol	72.60	12
9	Augmentin Duo 625 (6's)	126.70	Megamentin 625mg (6's)	Amoxycillin+Potassium Clavulanate	96	71
10	Pregalin-m-75mg (10's)	174	Pregabanyl (10's)	Pregabalin+Mehylcobalamin	130	42
11	Glycomet-gp1 (10's)	100.50	Glymp M1 (10's)	Glimipride+Metformin	96.25	12

* రూ. 500/- ఆపై విలువగల ఆర్డర్‌లకు డోర్ డెలివరీ ఉచితం *

KOTI - 93929 36187 • MOOSAPET - 78936 45599 • PADMARAO NAGAR - 88859 69292 • KPHB ROAD #4 - 93917 99239
MADHURA NAGAR - 93929 36185 • VIVEKANANDA NAGAR COLONY - 93919 07080 • CHANDA NAGAR - 93919 16073
S.R. NAGAR - 93919 04207 • MALKAJGIRI - 040-35490428 • CHIKKADPALLY - 93919 03805 • MUSKIPET - 040-35102572
SANTOSH NAGAR - 72070 57737 • KUKATPALLY - 93914 24994 • SHANTINAGAR - 040-35166998

For any Enquiries & Other Shops Details, Contact Manager: 93905 08904 / 74160 57751
e-mail: agm@bvpgenerics.org, mngr.ops@bvpgenerics.org.

జాగృతి చదువుదాం.. చదివిద్దాం..

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.

రండి.. జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

ఐదు సంవత్సరాల
చందా రూ.4000/-
http://payit.cc/S18973

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి. లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

సం.ర చందా మ్యాగ్జిన్ పోస్టు
వెల : రూ.1474/-
https://payit.cc/S32796

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్ (మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/-
+ మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/-)

విడి ప్రతి రూ.20/-

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

వివరాలకు సంప్రదించండి సర్క్యులేషన్ మేనేజర్ : 040-2756 1453, 99599 97013

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagrititv 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 **సంవత్సర చందా రూ.850**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

దేశం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మా కుటుంబం విరగబడి త్యాగాలు చేసిందని చెప్పుకునేవారు మన ప్రజాస్వామిక వ్యవస్థలో ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తారు. కుటుంబ పాలన లేదా వంశ పారంపర్య పాలన..బ్రాండ్ అంబాసిడర్లుగా చిరకాలంగా విలసిల్లుతున్నవారు మాత్రం గాంధీ-నెహ్రూ కుటుంబం వారే. అంతటి ఘనకీర్తి ఆధునిక ప్రపంచంలో ఎవరికీ లేదు. భారత పరిపాలన వారి జన్మహక్కు అనే భావనను ఆ కుటుంబం తరతరాలుగా నమ్ముతున్నది. జాతి జనుల చేత నమ్మించాలనీ చూస్తోంది. దేశంలో కుటుంబ పాలనలకీ, వంశ పారంపర్య ఏలుబడులకీ కావలసినన్ని ఉదాహరణలే ఉన్నా, గాంధీ-నెహ్రూ కుటుంబం అందుకు నమూనాగా నిలిచిపోతుంది. ఈ విషయం బిహార్ ఎన్నికల నేపథ్యంలో చర్వితచర్వణంగా చర్చకు వచ్చింది. ఈ చర్చను ఈసారి లేవదీసినవారు బీజేపీ లేదా ఆర్ఎస్ఎస్, ఇతర కాంగ్రెసేతర పక్షాలేవీ కావు. కాంగ్రెస్ ప్రముఖుడు, ఎంపీ శశిథరూర్ అక్షరబద్ధం చేసినవి.

కుటుంబ పాలన, ఆ ఆలోచన దేశ ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమించిందని థరూర్ నీళ్లు నమలకుండా చెప్పేశారు. ప్రజాస్వామ్యాన్నీ, దేశాన్నీ వారసుల పాల్జేయకుండా, కాస్త ప్రతిభవైపు దృష్టి సారించవలసిన సమయం వచ్చేసిందని ఆయన ఇటీవల రాసిన ఒక వ్యాసంలో ఎలాంటి శషభిషలు లేకుండానే అభిప్రాయ పడ్డారు. ప్రాజెక్ట్ సిండికేట్ పోర్టల్‌కు రాసిన ఆ వ్యాసం శీర్షికే, భారత రాజకీయాలంటే కుటుంబ వ్యవహారం. ఇది కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ తగలాలో అక్కడే తగిలేసింది. ఈ వయోధిక వృద్ధ పార్టీని అంటకాగుతున్న సమాజ్‌వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్‌లకి కూడా కాస్త అంటి ఉండవచ్చు. ఇప్పుడు ఆర్‌జేడీ కుటుంబం, దాని వెనకే తోక ఊపుకుంటూ కాంగ్రెస్ కుటుంబం బిహార్ ఎన్నికలే అవకాశంగా అధికారం కోసం తలకిందులుగా తపస్సు చేస్తున్నాయి.

చిత్రంగా, దేశంలో రాజ్యాంగ వ్యవస్థలనీ, ప్రజాస్వామ్యాన్నీ అధికార బీజేపీ ఛిద్రం చేస్తోందని తీరిక లేకుండా గగ్గోలు పెట్టే ఇండీ కూటమిలోనే కుటుంబ దుకాణాలు ఎక్కువ. రాజకీయ అధికారం తమ కుటుంబ జన్మహక్కు అన్న ధోరణికి నెహ్రూ కూడా అతీతుడు కాదు, ఆద్యుడేనని థరూర్ చెబుతున్నారు. ఇందిర, రాజీవ్

శాలివాహన 1947 శ్రీ విశ్వావసు కార్తిక బహుళ షష్ఠి

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

కోనసీమ కొబ్బరి

ఉనికి కోసం ఉక్కిరి బిక్కిరి

వ్యాసపీఠం

మహేతిహాసం 'శివరహస్యమ్'

14లో

ధారావాహిక నవల

గణపతిదేవుడు

- మత్తి భానుమూర్తి

20లో

జాగృతి

సంపాదకీయం

ఇద్దరూ దేశాన్ని ఉద్ధరించారు. ఇప్పుడు రాహుల్ వరసలో ఉన్నారు. భారత్‌ను కొన్ని క్లిష్ట పరిస్థితుల నుంచి గట్టెక్కించినవారిగా ఘనత సాధించిన కాంగ్రెస్ ప్రధానులను సైతం రాహుల్ తృణప్రాయంగా చూస్తారు. ఈయన అసమర్థత ఏనాడో తిరుగులేకుండా రుజువైంది కాబట్టి, ప్రియాంకా గాంధీ వాద్రా అనే రెండు ఇంటిపేర్ల గాంధీ–నెహ్రూ కుటుంబ వారసురాలిని కూడా ముందు జాగ్రత్త కోసం వరసలో నిలబెట్టారు. భారత రాజకీయాలను ఈ కుటుంబం కొన్ని దశాబ్దాల పాటు మర్రిచెట్టులా కమ్మేసిందన్న భావనను కూడా థరూర్ వ్యక్తం చేశారు. నిజానికి దేశం మీద కుటుంబ పాలన రుద్దిన గాంధీ–నెహ్రూ వంశాన్ని

కుటుంబ పాలనల ముప్పు

విమర్శిస్తూనే రాజకీయ రంగంలో స్థానం సంపాదించుకున్న కొన్ని పార్టీలు చివరికి కుటుంబ పాలననే ఆయా ప్రాంతాల మీద కూడా రుద్దాయి. సమాజ్‌వాదీ పార్టీ, ఆర్‌జేడీ, కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్, బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, శివసేన (ఉద్ధవ్), డీఎంకే, బిజూ జనతాదళ్ కుటుంబ పాలనను సుస్థిరం చేసుకునే కృషిలోనే ఉన్నాయి. వీరిలో చాలామంది రెండోతరం వారు ముఖ్యమంత్రులయ్యారు. నేషనల్ కాన్ఫరెన్స్‌లో అయితే మూడో తరం వారు కూడా ముఖ్యమంత్రి పీఠం ఎక్కి ఆనందించారు. ఎన్‌డీఏలో లోక్‌జనశక్తి పార్టీ కూడా అలాంటిదే అంటారు థరూర్. ప్రజాస్వామ్యం గురించి, రాజ్యాంగ రక్షణ గురించి, ఆఖరికి హక్కుల గురించి సదా చీదర చిమ్మే ఈ పార్టీలేవీ మహిళలను మాత్రం ముందు వరసలో నిలబెట్టవు. కృత్యాద్యవస్థ మీద పదవులు అప్పగించినా పగ్గాలు మాత్రం పురుషుల చేతిలోనే ఉంటాయి.

ఘనత వహించిన మన ప్రజాస్వామ్య వ్యవస్థలో కుటుంబ పాలన ఇంత దృఢంగా తిష్టవేయడానికి గల కారణాలను కూడా థరూర్ చక్కగా చెప్పారు. మొదటి తరం నేతను ఆరాధించిన తీరులోనే ఆయన కొడుకును ఆరాధించడానికి నిజం చెప్పాలంటే కొత్త బానిసత్వాన్ని వెంటనే నెత్తికెక్కించుకోవడానికి పార్టీ శ్రేణులు సదా సంసిద్ధంగా ఉంటాయట. పార్టీ నిధులన్నీ మొదటి తరం నేత సొంత ఆస్తి తరహాలోనే కొడుకు ఖాతాలోకి వచ్చి పడతాయి. ఈ దేశ ప్రధాని పీఠం మీద గాంధీ–నెహ్రూ కుటుంబీకులు తప్ప వేరొకరు ఆసీనులు కావడం ఘోర అపచారం అన్నట్టే రాహుల్ మాటలు, చేతలు ఉంటాయి. ఈ క్రమంలో ఇతర ప్రధానుల సామాజిక నేపథ్యాలతో విమర్శలకు దిగడానికి సిగ్గుపడరు.

మధ్యయుగాల ఆలోచనలను దాటని ఆ కుటుంబ పాలకులను మెప్పించడానికి పార్టీల తైనాతీలు, తోకలు, చెమ్చాలు వేసే కుప్పిగంతులు తీరు మరీ జుగుప్సాకరం. ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వీరంగం వేయడం అలాంటిదే. ఈ ఖర్గే కుమారునితో కర్ణాటకలో ఇదే మాట అనిపించి, కోర్టు చేత లెంపకాయ వేయించుకున్న కాంగ్రెస్, తండ్రి చేత మళ్లీ ఇప్పుడు అదే కూత కూయించింది. అనుభవజ్ఞుడైన పెద్ద ఖర్గేకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, కాంగ్రెస్ అధ్యక్షునిగా ఆ పార్టీలో తన మాటకు ఉన్న విలువ ఏపాటిదో, నిజంగా నిర్ణయాలు తీసుకునేది ఎవరో ఒక్కసారి జాతికి చెబితే బావుటుంది. కాంగ్రెస్‌ను పతనం చేసే గుత్తాధిపత్యం గాంధీ–నెహ్రూ కుటుంబానికి మాత్రమే ఉంది, ఇతరులెవరు దాని కోసం ప్రయత్నించినా చూస్తూ ఊరుకోం అన్నట్టే ఉంటారు, సోనియా, రాహుల్, రెండు ఇంటిపేర్ల ప్రియాంక వాద్రా గాంధీ. థరూర్ చెప్పిన కుటుంబ పాలనను రోడ్డు మీదకు విసిరి, ప్రతిభకు పట్టం కట్టండి అన్న అభిప్రాయాన్ని ఇక ఎవరైనా గౌరవించవలసిందే. గాంధీ–నెహ్రూ కుటుంబం బాధ నుంచి భారత్‌కు విముక్తి కల్పించాలన్న థరూర్ పిలుపు స్వాగతించదగినది. ★

36లో

కథ

చివరి జ్ఞాపకం

- డా. లక్ష్మీరాఘవ



కమ్యూనిస్టు కోటలో కాషాయ జెండా? (జాతీయం) - 12
తొలి తొలకరి-తేనె జల్లు... (గళమెత్తిన గతం) - 16
ఇంధన భద్రతకు ఆసియన్ దేశాల స్నేహం.. (అంతర్జాతీయం) - 24
హిందూ ధర్మరక్షణ కోసం ఆత్మబలిదానం (ప్రత్యేక వ్యాసం) - 26
ప్రైవేట్ విద్యా సంస్థలు 'బకాయిల' పోరుబాట (తెలంగాణ) - 28
కోస్తాపై 'మొంథా' ప్రకోపం (ఆంధ్రప్రదేశ్) - 30
పత్రికా రత్నాలు (మహిళ) - 32
గురూజీని కుశ్వంత్ సింగ్ కలిసినపుడు.. (ఆర్ఎస్ఎస్-100) - 34
భారత ప్రపంచ కప్ కల నిజమాయెగా! (క్రీడ) - 43
చిల్లర పాత్రల 'మాస్ జాతర' (సినిమా) - 50

కొబ్బరిచెట్టును భూలోక కల్పవృక్షమని భక్తిగా పిలుచుకుంటారు. ఏ శుభకార్యం జరిగినా అక్కడ పగిలేది కొబ్బరికాయే. నారికేళానికి భారతీయ సంప్రదాయంలో ఉన్న ప్రాముఖ్యం ఎంతటిదో సంవద సృష్టిలోను ఆ ఫలానికి ఉన్న చోటు అంతే విశేషమైనది. అలాంటి అద్భుత వృక్షానికి నిలయమే కోనసీమ. బంగాళాఖాతమే అంచుగా, గోదావరి రెండు పాయలకు మధ్యలో ఉండే అందాల భూమి కోనసీమ. రావులపాలెం నుంచి అంతర్వేది వరకు విస్తరించి ఉంటుంది. కొడుకు కంటే కొబ్బరిచెట్టు మేలని, కొబ్బరిచెట్టు కుటుంబానికి పెద్ద కొడుకు వంటి నానుడులు వినిపించే చోటు అది. కోనసీమ పేరు చెబితే కొబ్బరితోటలు కళ్ల ముందు కదలాడతాయి. కానీ ఇందుకు తగ్గట్టుగా కొబ్బరి రైతుకీ, సాగుకీ ప్రోత్సాహం ఉన్నదా? రక్షణ ఉన్నదా? అంటే లేదనే సమాధానం వస్తుంది. కోనసీమ నుంచి కొబ్బరి అంతమయ్యే పరిస్థితులు ఉన్నా జాగ్రత్త పడే సూచనలు నామమాత్రంగానే కనిపిస్తున్నాయి. సహజవాయువు వెలికితీత కార్యకలాపాలు, ఆగిపోయిన డ్రెయిన్ పనులు, రొయ్యల సాగు కోనసీమ జీవ వైవిధ్యాన్ని ధ్వంసం చేసే స్థాయికి చేరాయి. ఆ అందాల సీమ, కొబ్బరిచెట్ల నిలయం ఉనికికే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి.

కోనసీమ కొబ్బరి

ఉనికి కోసం ఉక్కిరి బిక్కిరి

జాతీయ స్థాయిలోని కొబ్బరి అభివృద్ధి మండలికి ఈ దుస్థితి తెలియదని అనుకోలేం. ఈ సంవత్సరం జనవరిలోనే మండలి 45వ వ్యవస్థాపక దినోత్సవాలు రావులపాలెంలోనే జరిగాయి. దానికి బోర్డు జాతీయ అధ్యక్షుడు శుభా నాగరాజ్ హాజరయ్యారు. సంకర జాతి రకాల అభివృద్ధి, ఉత్పత్తి పెంచడం, రైతుల సంక్షేమం కోసం బోర్డు ప్రయత్నిస్తున్నదని చెప్పారు. పంట పరిరక్షణ, అందుకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవడం వంటి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కొబ్బరి అభివృద్ధి మండలిని 1981లో కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కొచ్చిలో దీని ప్రధాన కార్యాలయం ఉంది. ఇంకా బెంగళూరు, చెన్నై, గౌహతి, పట్నాలలో ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. కొబ్బరి దిగుబడిలో దేశంలోనే కీలకంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో రాష్ట్ర కార్యాలయం మాత్రమే ఉంది. అభివృద్ధి మండలి పూర్తిస్థాయి సేవలు కోనసీమ కొబ్బరి రైతుకు ఎప్పుడు అందుబాటులో వస్తాయో వేచి చూడాలి.

ఆంధ్రప్రదేశ్- కోనసీమ-కొబ్బరి

కొబ్బరి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌ది దేశంలో నాల్గవ స్థానం. కర్ణాటక, కేరళ, తమిళనాడు పై స్థానాలను ఆక్రమించాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో లేదా ప్రస్తుత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో గజానికో కొబ్బరి చెట్టు కనిపిస్తుందంటే అతిశయోక్తి కాదు. ఒక అంచనా ప్రకారం ఈ జిల్లాలో 38,983.32 హెక్టార్‌లలో కొబ్బరి సాగు ఉంది. పెద్ద కాయ, నూనె కూడా కూడా అధికంగా రావడం వల్ల దీనికి దేశంలోనే కాకుండా, కొన్ని ఆసియా దేశాలలోను గిరాకీ ఉంది. దేశంలోనే ఎంతో ఖ్యాతి ఉన్న కోనసీమ కొబ్బరి 2016లోనే చైనా, జపాన్, దుబాయ్, పాకిస్తాన్‌లకు కోనసీమ కొబ్బరి వెళ్లిందని 2016లోనే ది హిందూ ఒక నివేదిక వెలువరించింది. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి దిగుబడిలో 50 శాతం కోనసీమ నుంచే.

తరువాత పశ్చిమ గోదావరి, శ్రీకాకుళం, విశాఖ పట్నం జిల్లాలు కూడా కొబ్బరి ఉత్పత్తికి ఎంతో దోహదం చేస్తున్నాయి. అయితే కోనసీమను ఆంధ్ర కొబ్బరిదేశం అంటారు. తేమ వాతావరణం, మంచి వర్షపాతంతో కల్పవృక్షంగా జనం పిలుచుకునే కొబ్బరికి కోనసీమ ఆవాసమైంది. ఇది ఆ ప్రాంత ప్రజల ప్రధాన ఆదాయ వనరు కూడా. కాయ ఒక్కటే కాదు, కాయపైన పీచు, కాండం, ఆకులు కూడా ఎంతో ఉపయోగపడతాయి. కోనసీమలోని 16 మండలాలలో కొబ్బరిసాగు ఉంది. వ్యవసాయదారులకు సరే, నూనె గానుగలకు, కొబ్బరి పీచు పరిశ్రమ, స్వర్ణకారులు ఇలా మొత్తం 15 వివిధ వృత్తులకు ఇదే ఆధారం. కోనసీమలో కొబ్బరిచెట్టుకు ఉన్న సామర్థ్యం, ఉత్పాదనా శక్తి మిగిలిన చోట్ల కనిపించదు. ఏడాదికి ఒక చెట్టు దాదాపు 220 కాయలు ఇస్తుంది. కల్పరక్ష అనే కొబ్బరి రకం ఇక్కడ వాతావరణానికి ఎంతో అనుకూలంగా ఉండి, అదే రాజ్యమేలుతున్నది.

గిరాకీ ఉంది, గిట్టుబాటు లేదు

కొబ్బరికాయకు నిత్యం గిరాకీ ఉంటుంది. పట్టణాలలో, నగరాలలో దీని ధర ఆకాశంలో ఉంటుంది. కానీ కోనసీమ కొబ్బరిరైతు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాలకు తోడు, దళారీ వ్యవస్థ కూడా కొబ్బరిని ముప్పెరగొన్నాయి. కొబ్బరిసాగు ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

తుపానులతో

చమురు-సహజవాయువు అన్వేషణ పనులతో 1980 దశకం నుంచి కోనసీమ కొబ్బరికి చేటుకాలం ప్రారంభమైందనవచ్చు. 1996 నాటి కోనసీమ కిల్లర్ తుపాను (సైక్లోన్ 07బి) 50 లక్షల కొబ్బరిచెట్లను కూల్చింది. ఒక మాదిరి తుపాను వచ్చినా చెట్టు నుంచి మూడు-నాలుగేళ్లు దిగుబడిని ఆశించనక్కర లేదు. తరువాత 2010, 2011 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌ను తాకిన వరస తుపానులు ఇంకొన్ని వేల చెట్లను నేలమట్టం చేశాయి. ఎక్కువ నష్టం కోనసీమకే. ఇంకా, యానాం, కోటిపల్లి కూడా నష్టాన్ని చవిచూశాయి. తుపానుల తరువాత వచ్చే ఎర్ర చుక్క తెగులు కొబ్బరికి విశేషంగా హాని చేస్తూ ఉంటుంది. ఇవన్నీ దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపేవే. అప్పుడు కొబ్బరిసాగుకు, పరిశ్రమకు తగిలిన దెబ్బ ఎంత తీవ్రమైనదో అంబాజీపేట ఎగుమతిదారుల సంఖ్యలో వచ్చిన దారుణ పతనం సూచిస్తుంది. అమలాపురం పట్టణానికి సమీపంగా ఉన్న అంబాజీపేట అంటే దేశంలో రెండో కాలికట్. అంబాజీపేట కొబ్బరి ఎగుమతి మార్కెట్‌గా కళకళలాడిపోతూ ఉండేది. 2005 సంవత్సరానికి ఇక్కడ దాదాపు 160 మంది కొబ్బరి ఎగుమతిదారులు ఉండేవారు. కానీ 2015 నాటికి ఇద్దరు ముగ్గురు మాత్రమే ప్రధానంగా మిగిలారు. తాజా లెక్కలు ఇంకాస్త కలవరపెడుతున్నాయి. శంకరగుప్తం డ్రెయిన్ ద్వారా ముంచెత్తుతున్న ఉప్పునీరు వల్ల 250 హెక్టార్లలో కొబ్బరి సాగు పాడైంది. ఇది 2022-2023 ప్రాంతంలో అధికారికంగా జరిపిన సర్వేలో తేలిన విషయం. అది ఇప్పుడు ఇంకా పెరిగి ఉండాలి. ఈ రెండేళ్లలోనే ఆ ప్రాంతంలో నశించిన చెట్లు 45,000 నుంచి 50,000 వరకు ఉంటాయని మరొక అంచనా. మొత్తంగా ఆ సమస్యతో పది పదకొండు ఏళ్లలోనే దాదాపు లక్ష చెట్లు నాశనమైనాయి. మలికిపురం, మామిడికుదురు, సఖినేటిపల్లి మండలాలలో ఒక దశాబ్దం క్రితం వరకు వారానికి ఒక గ్రామం నుంచి లక్ష నుంచి రెండు లక్షల కొబ్బరి కాయలు ఎగుమతి అయ్యేవి. ఇప్పుడు నెల రోజులు వేచిచూసినా లక్ష కాయలు పోగవడం లేదు. ఇప్పుడున్న పరిస్థితి నిజంగా కన్నీరు తెప్పిస్తుంది. పుష్కరం క్రితం వరకు ప్రతి నెల మొదటి తేదీన కొబ్బరి దిగుబడి అయ్యేది. దీనినే గోదావరి జిల్లాలలో 'దింపు తీయడం' అంటారు. ఇప్పుడు రెండు నెలలకు



కొబ్బరి ఉత్పత్తి సంస్థలు రావాలి: ఎంపీ హరీష్ బాలయోగి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జీవనోపాధిగా సాగుతున్న కొబ్బరి పంటల ఉత్పత్తుల ద్వారా రైతులకు మేలు చేసేందుకు జిల్లాలో కొబ్బరి ఉత్పత్తి సంస్థలు నెలకొల్పాలని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి పార్లమెంట్‌లో కోరారు. ఆంధ్ర రాష్ట్రంలో మొత్తం కొబ్బరి ఉత్పత్తిలో దాదాపు సగం వాటా కోనసీమదేనని చెప్పవచ్చన్నారు. అనేక జిల్లాల్లో గణనీయ స్థాయిలో ఉత్పత్తి ఉన్నప్పటికీ రైతులు తమ ఉత్పత్తులను పూర్తి విలువను పొందడానికి స్థానికంగా అవసరమైన మద్దతు లేదన్నారు. కొబ్బరి అభివృద్ధి బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటైన కొబ్బరి ఉత్పత్తిదారుల సంఘాలు (CPS), సమాఖ్యలు (CPF), కంపెనీలు (CPC), సామూహిక మార్కెటింగ్,వ్యయ సామర్థ్యం, ఉత్పత్తి విలువను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గత అయిదు సంవత్సరాలలో కేవలం సీపీఎస్‌లు మాత్రమే నమోదైనాయని, వాటిలో ఒక్కటి కూడా పనిచేయడం లేదన్నారు.2019 నుండి ఒక్క సీపీఎఫ్, సీపీసీ కూడా ఏర్పాటు చేయలేదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని కొబ్బరిచెట్ల పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న వేల మంది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి అభివృద్ధి బోర్డు సంస్థలను ఏర్పాటు చేసి విధంగా చర్యలు తీసుకుంటే కొబ్బరి రైతుల ఆదాయం పెంచడంతో పాటుగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలుంటుందని సభాపతిని హరీష్ బాలయోగి కోరారు.

కూడా దిగుబడి ఉండడం లేదని రైతుల అనుభవం. ఆలస్యంగా వస్తున్న దిగుబడీ పూర్తి స్థాయిలో లేదు.

పాగ పెట్టిన సహజవాయువు

ఉమ్మడి తూర్పుగోదావరిలో 1980 దశకం నుంచి చమురు, సహజవాయువు అన్వేషణ మొదలయింది. అది కొబ్బరినీ, పచ్చదనాన్నీ ఇంత ఘోరంగా నశింప చేస్తుందని ఆరోజున ప్రజలు ఊహించలేదని అనిపిస్తుంది. అదంతా చూసిన నిన్నటి తరం రైతులు కొబ్బరికి అనువైన ఈ నేలను ఆ చర్యలే ధ్వంసం చేశాయని చెప్పేవారు. ఇదంతా నేల లోపలి పరిస్థితి గురించి. నేల పైన కూడా దాని ప్రభావం ప్రతికూలంగానే ఉంది. సహజ వాయువు పంపిణీ కోసం వేసిన పైపులు తరుచు పగిలి, మంటలు ఎగసిపడి చెట్లకు నష్టం చేస్తున్నాయి. 2014 నాటి వివరాల ప్రకారం ఆ ఒక్క సంవత్సరమే 60 పర్యాయాలు పైప్‌లైన్‌లు పగిలిన సంఘటనలు జరిగాయి. కోనసీమ కొబ్బరికి చేటు చేస్తున్న కారణాలలో ఇదీ ప్రధానమైనదే. తాటిపాక, అడవిపాలెం, పొన్నమండ ప్రాంతాలలో ఓఎన్‌జీసీకి చెందిన 40 చమురు, సహజవాయువు క్షేత్రాలు ఉన్నాయి. ఇక్కడ నుంచి చమురు సంస్థలు (2014 లెక్కల ప్రకారం) 30 లక్షల క్యుబిక్ మీటర్ల సహజవాయువును వెలికితీస్తాయి. ఈ వాయువునే పైప్‌లైన్‌ల ద్వారా సేకరణ కేంద్రాలకు పంపుతారు. ఈ ప్రాంతంలోని 275 గ్రామాలకు గాను 150 గ్రామాల గుండా పైప్‌లైన్‌లు వెళుతూ ఉంటాయి. 2001లో ఇక్కడ ఓఎన్‌జీసీ, కైరన్ వంటి సంస్థలు కోనసీమలో 21,000 చదరపు కిలోమీటర్ల సాగరతీరంలో సహయవాయువు నిక్షేపాలను వెలికి తీయడం ఆరంభించారు. వాయువు కోసం డ్రిల్లింగ్ చేసిన ప్రతి స్థలంలోను 50 గజాల మేర నేల నిస్సారమవుతుందని నిపుణులు చెప్పారు. ఇవన్నీ కలసి కోనసీమ సహజ వాతావరణాన్ని దెబ్బ తీశాయి.

శంకరగుప్తం డ్రెయిన్‌తో పెను ముప్పు

స్వర్గానికి కిందుమెట్టుగా పిలిచే కోనసీమకు ప్రత్యేక ఆకర్షణ, కేశనపల్లి. ఈ గ్రామం, చుట్టుపక్కల గ్రామాల పరిస్థితి ఇప్పుడు తారుమారయింది. మలికిపురం మండలంలోని తీరప్రాంత గ్రామాలు కేశనపల్లి, తూర్పుపాలెం, పడమటిపాలెం, గొల్ల పాలెం, గూడపల్లి, గూడపల్లిపాలెం, గుబ్బలపాలెం, శంకరగుప్తం, కాట్రేనిపాడులలోని కొబ్బరితోటలలోనికి భారీగా ఉప్పునీరు ప్రవేశించడంతో దాదాపు వెయ్యి ఎకరాలలోని సుమారు లక్ష కొబ్బరి చెట్లు పాడై రైతుల ఆదాయానికి గండిపడింది. చింతల మోరిలో ప్రారంభమై కరవాక వద్ద సముద్రంలో కలుస్తున్న శంకరగుప్తం మేజర్ డ్రెయిన్, అందులో కలిసే గోగన్నమఠం మరొక 11 డ్రెయిన్లు ఇందుకు కారణం. ఇవన్నీ అన్యాక్రాంతం కావడంతో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడంతో వాటిలోని ఉప్పునీరు గట్లపై నుంచి ప్రవహించి, ఆ గ్రామాలలోని కొబ్బరితోటలలోకి ప్రవేశించడంతో, అవి ఉప్పునీటి కయ్యలుగా మారి, చెట్లు వెర్రితలలు వేస్తున్నాయి. సముద్రంలోని ఆటుపోట్లతో ఉప్పునీరు గట్లపై నుంచి పెద్ద ఎత్తున కొబ్బరి తోటలలోనికి పారుతుంది. ఆ డ్రెయిన్ చింతలమోరి, మెండిపాలెం వద్ద సున్న కిలోమీటరు వద్ద ప్రారంభమై 22 కిలోమీటర్ల మేర విస్తరించి, కరవాక వద్ద సముద్రంలో కలుస్తుంది. దీని పరిధిలోని 30 వేల ఎకరాల ఆయకట్టులో సార్వా సీజన్‌లో 5వేల ఎకరాలు, దాళ్వాలో 12 వేల ఎకరాలలో మాత్రమే వరి సాగు అవుతోంది. అంటే కొబ్బరి నష్టానికి ఇది అదనం. గతంలో ఈ డ్రెయిన్ డ్రెడ్జింగ్‌కు నిధులు మంజూరు కాగా, 8.5 కిలోమీటర్ల మేర అంటే కేశనపల్లి వరకూ తవ్వకం పని పూర్తయింది. అక్కడి నుంచి కత్తిమండ వరకూ పనులు సాగకపోవడం ఉప్పునీటి రాకకు కారణం. దీనికితోడు గోగన్నమఠం డ్రెయిన్ పూర్తి ఆక్రమణకు గురై 110 అడుగులు వెడల్పు డ్రెయిన్, 10 అడుగులకు కుంచించుకు పోయింది.

శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌గా ఉండగా పొన్న మండ 1,2,3 డ్రెయిన్స్, కాట్రేనిపాడు, కూనవరం, నామనపాలెం, చింతలపల్లి, బి.సావరం, గూడపల్లి మెయిన్ డ్రెయిన్, కత్తిమండ, అంతర్వేది డ్రెయిన్లతో పాటుగా గోగన్నమఠం మధ్యతరహా డ్రెయిన్ కూడా శంకర్‌గుప్తం డ్రెయిన్‌కు అనుసంధాన మవుతాయి. డ్రెయిన్ వ్యవస్థ నిర్వహణ సక్రమంగా లేకపోవడం రైతులకు శాపంగా మారింది. గతంలో డ్రెయిన్‌గట్లు ఎత్తు చేయడానికి రూ. 2.10 కోట్లు మంజూరయినా పనులు కార్యరూపం దాల్చలేదు. 2017లో కేశనపల్లి వరకూ డ్రెడ్జింగ్ పూర్తి అయింది. అయితే 2018-19 సంవత్సరాల మధ్య కాలంలో గోగన్న మఠం డ్రెయిన్ కూడా ఆక్రమణల పాలైన నేపథ్యంలో పైన పేర్కొన్న తొమ్మిది గ్రామాల పరిధిలోని కొబ్బరిచెట్లు చనిపోవడం ప్రారంభించాయని ఆయా ప్రాంతాల రైతులు చెబుతున్నారు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, జలవనరుల శాఖ ఎస్.ఇ. గోపీనాథ్, ఈఈ కిషోర్, డి.ఈ.ఈ.లు జి.శ్రీనివాస్, ఆర్.నాగార్జున, ఏ.ఈ. రమేశ్‌బాబులతో కలసి డ్రెయిన్ స్థితిగతులపై అధ్యయనం చేశారు. డ్రెయిన్ పరీవాహక ప్రాంతంలో రెండు వైపులా గట్లు ఎత్తు చేయడం ద్వారానే సమస్య పరిష్కారమవుతుందని, ఆ దిశలో అధికార యంత్రాంగం కృషి చేయాలని రైతులు

8 కిమీ పూడిక తీయడం, గట్లు బలపరచడం...

– ఆదివారం సాయంత్రం (3.8.2025) కేశనపల్లి పరిసర గ్రామాల కూటమి నాయకులతో కలసి వెళ్లి, ఇరిగేషన్ మంత్రిగారిని పాలకొల్లులో వారి ఇంటివద్ద కలిసాము.శంకరగుప్తం డ్రైన్ పూడిక పనులు 8 కిమీ మేరకు గతంలో ఎప్పుడూ చేపట్టకపోవడం, గట్లు బలంగా లేకపోవడం వలన డ్రెయిన్ పొంగి ఊరి మీద పడుతున్నది, ఉప్పునీటి ప్రభావం వలన లక్ష కొబ్బరి చెట్లు చనిపోయాయని మంత్రిగారికి విన్నవించాం.

– దేవ వరప్రసాద్, రాజోలు ఎమ్మెల్యే

కోరుతున్నారు.

22.9 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌లో మెరకలు తొలగించి గట్లు పటిష్టం చేసేందుకు రూ. 9.5 కోట్ల విలువగల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చెప్పారు. కేశనపల్లి పరిసర గ్రామాలలో కొబ్బరి పంట పాడైనట్టు ఫిర్యాదులు అందాయని, ఈ విషయమై, రాజోలు ఎమ్మెల్యే తగిన కృషి చేస్తున్నారని, రైతులను ఆదుకొనేందుకు తమ వంతు కృషి చేస్తామని శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు హామీ ఇచ్చారు. అలాగే డ్రెయిన్ ఆక్రమణలపై ప్రత్యేక సర్వే నిర్వహించి, ఆక్రమణలను తొలగిస్తామని చెప్పారు. కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు ఇచ్చిన వివరాల ప్రకారం ఒక హెక్టార్‌లో అత్యధికంగా 15,965 కాయల దిగుబడి ఉంటుంది. గోదావరి మధ్య డెల్టాలోని 9 గ్రామాలలో ఉప్పునీటి వల్ల దాదాపు లక్ష కొబ్బరిచెట్లు చనిపోయాయి. 2019 నుంచి ఇది గడచిన ఆరేళ్లలో జరిగినది మాత్రమే. మొత్తంగా చూస్తే 13 గ్రామాలలో కొబ్బరి తోటలు ఉప్పునీటితో నాశనమయ్యాయి. కేశనపల్లి, కరవాక, గొల్లపాలెం, గోగన్నమఠం, శంకరగుప్తం వాటిలో ఉన్నాయి. ఉప్పునీరు చేరిన ఫలితంగా పాత చెట్లు నశిస్తున్నాయి. అక్కడ కొత్తవి అంటే సూదమొక్కలు నాటినా ప్రయోజనం ఉండదు. అవి బతకవు.

ఆక్వా సాగుతో మారిన జీవ వైవిధ్యం

మారుతున్న వాతావరణ పరిస్థితులు, తుపానులు, శంకరగుప్తం డ్రెయిన్ ముప్పులకు తోడు రొయ్యలసాగు కూడా కోనసీమ కొబ్బరి ధ్వంసానికి తన వంతు పాత్ర నిర్వహిస్తున్నది. రొయ్యల సాగు లేదా ఆక్వా కల్చర్‌తో రసాయనాలు, ఫేడ్, యాంటీ బయాటిక్స్ వినియోగంతో నేల, నీరు కలుషితమవుతున్నాయి. పర్యావరణ సమతౌల్యానికి విఘాతం ఏర్పడుతోంది. గ్రామాలకు అతి దగ్గరలోనే సరైన అనుమతులు లేకుండా రొయ్యల సాగు చేపట్టుతుండడంతో ఆయా ప్రాంతాలలోని బావులు పాడై, బావినీరు త్రాగే అదృష్టాన్ని గ్రామస్థులు కోల్పోయి ఫ్యూరిఫైడ్ వాటర్ కొనుగోలు చేసుకొనే పరిస్థితి ఏర్పడింది. వరిచేలు, రొయ్యల చెరువులు పక్కపక్కనే ఉంటున్నాయి. దీనితో వరిపొలానికి, పొలం చుట్టూ ఉండే కొబ్బరితోపులకు కూడా జమిలిగా చేటు జరుగుతున్నది.

ఇసుక భూములతో, కోస్టల్ రెగ్యులేటరీ జోన్ భూములలో, పంట పొలాల మధ్య, ఊరికి ఆనుకుని ఉన్న పొలాలలో సామూహిక స్థలాలలో ఆక్వా సేద్యానికి అనుమతి లేదు. వీటన్నింటినీ తుంగలో తొక్కి, వేలాది ఎకరాలలో రొయ్యలసాగు చేస్తూ పర్యావరణానికి గండి కొడుతున్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి కమిటీల ద్వారా అనుమతులు పొందిన వారు మాత్రమే రొయ్యలసాగు చేయాలి. ఒకవేళ అనుమతులు ఉన్నప్పటికి, అనుమతించిన ఆ స్థలాలకు మరిన్ని భూములు జతచేర్చి 'కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ' చట్టానికి వ్యతిరేకంగా అనుమతులు లేకుండా ఆక్వా సేద్యం సాగుతున్న పరిస్థితి.

ప్రభుత్వ ఆక్వాజోనింగ్ లెక్కల ప్రకారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారుగా 39,000 ఎకరాలలో ఆ సాగు ఉంది. అయితే ఎన్జీటీ కమిటీకి జిల్లా మత్స్యశాఖ అందించిన వివరాల ప్రకారం కేవలం చేపల చెరువుల విస్తీర్ణం 44,000 ఎకరాలు ఉంటే, ఉప్పునీటి రొయ్యల సాగు విస్తీర్ణం 20,000 ఎకరాలు ఉంది. గ్రామం నుండి 300 నుండి 500 మీటర్ల దూరంలో మాత్రమే చెరువులు ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా, పలు ప్రాంతాలలో నివాస ప్రాంతాల ప్రక్కనే ఆక్వా సాగు దురదృష్టకరం. అంతేకాకుండా కొంతమంది రైతులు చేపల చెరువులు పేరుతో అనుమతులు తీసుకొని రొయ్యల సాగు చేస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. వంద ఎకరాలలో రొయ్యల చెరువుల విస్తరిస్తే, నూట పాతిక ఎకరాలలో కొబ్బరి విస్తీర్ణం తగ్గినట్టే.

ఉప్పునీటితో సాగే రొయ్యలసాగు పరిస్థితి ఇలా ఉంటే, చేపల చెరువుల గురించి 2020లో తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టంలో ఉన్న నియమాల ఆధారంగా ఎక్కడ చేపల చెరువులు తవ్వవచ్చో ఉంది. లోతట్టు ప్రాంతాలు, చవుడు భూములు, ఆక్వా చెరువుల మధ్య ఉన్న పొలాలు, వ్యవసాయానికి పనికిరాని భూములలో మాత్రమే చేపల చెరువులు తవ్వుకోవాలి. అయితే ఈ నియమ నిబంధనలకు తూట్లు పొడుస్తూ అక్రమంగా ఆక్వాకల్చర్ చేస్తూండడంవల్ల పర్యావరణ పరిరక్షణ జరగడంలేదు.

చెరువు మొత్తం విస్తీర్ణంలో 60 శాతం భూమిలో మాత్రమే ఆక్వా సాగు చేయాలి. మిగతా భూభాగాన్ని మురుగు నీటి శుద్ధికి, చెట్లకి ఇతరత్రా అవసరాలకు కేటాయించాలి. అయితే రైతులు మొత్తం విస్తీర్ణంలో సాగు జరుపుతూ, నియమావళికి

కేశనపల్లి కొబ్బరి స్థితిగతులపై బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు విజ్ఞాపన పత్రం అందిస్తున్న రాజోలు నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ అడబాల రాంబాబు బీజేపీ కోనసీమ జిల్లా నేత మాలే శ్రీనివాస్ నగేష్

శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌ను పూర్తి స్థాయిలో డ్రెడ్జింగ్ చేయడం ద్వారా లోతు పెంచి గట్లు పటిష్టం చేస్తాం. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ సూచనల మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం.

– ఆర్.నాగార్జున, డీఈఈ, జలవనరుల శాఖ

శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఉప్పునీటి సమస్య పరిష్కారానికి రైతులు అయిదేళ్లుగా ఉద్యమిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ద్వారా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లాం. గట్లను ఎత్తుచేయడం, ఈ డ్రెయిన్స్‌లోనికి అనుసంధానమైన డ్రెయిన్‌కు స్లూయిజ్‌లు నిర్మించి, అటు బంగాళాఖాతంలోనికి, ఇటు వైనతేయ నదిలోనికి వెళ్లే స్ట్రెయిట్‌కట్‌ను ఆధునీకరించడం ద్వారా పరిస్థితిని మెరుగుపరచవచ్చు.

– యెనముల నాగు, సర్పంచ్, కేశనపల్లి

కేశనపల్లి తదితర గ్రామాలలో ప్రధాన జీవనాధారమైన కొబ్బరి పంట ఉప్పునీటితో పాడైపోయి రైతుల ఆదాయానికి గండి కొట్టింది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోతే కొబ్బరి రైతుల భవిష్యత్తు అంధకారమే. రైతును ఆదుకొని, కొబ్బరిపంట పూర్వస్థితికి వచ్చేలా కృషి చేయాలి.

– యర్రంశెట్టి సుబ్బారావు, కొబ్బరి రైతు కేశనపల్లి

కోనసీమలో కేశనపల్లి కొబ్బరికి ప్రత్యేక ప్రాధాన్యం ఉండేది. ఇప్పుడు ఆ పరిసర గ్రామాలలో కొబ్బరి పంట ఉనికికే ప్రమాదం వాటిల్లింది. రైతుల సమస్య పరిష్కారానికి యంత్రాంగం కదలి రావాలి.

– అడబాల రాజప్ప, కొబ్బరి రైతు, కేశనపల్లి

అంతర్జాతీయ భగవద్గీతా ఉత్సవాలు

10,116 మందితో సామూహిక భగవద్గీత పారాయణం

తేది : 16-11-2025 ఆదివారం, ఉ॥ 8.00 గం॥ల - సా॥ 5.00 గం॥ల వరకు
స్థలం : ఎగ్జిబిషన్ గ్రౌండ్, నాంపల్లి, భాగ్యనగర్ (హైదరాబాద్), తెలంగాణ.

వివరాలకు : మంతెన శ్రీనివాస్ - 89190 33736,
వేముల వేణుగోపాల్ - 92465 08682

సనాతన ధర్మ ప్రచార సమితి (రి) - తెలంగాణ

సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో
శ్రీమద్భగవద్గీత అంతర్జాతీయ ఉత్సవాలు
హైదరాబాద్‌లో జరుగనున్నాయి.
ఈ కార్యక్రమంలో పదివేల నూటపదహారు మందితో
శ్రీమద్భగవద్గీత సంపూర్ణ పారాయణం ,
శ్రీమద్భగవద్గీత ప్రవచనాలు,
సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.
ఈ పారాయణంలో మనందరం పాల్గొని
భగవద్గీతను సంపూర్ణంగా చదివి
భగవంతుడి యొక్క అనుగ్రహాన్ని పొందుదాం,
భగవదనుగ్రహ జీవనాన్ని సాగిద్దాం,
జయ భగవద్గీత, జయ జయ భగవద్గీత

ప్రతి ఇంటా గీత ప్రతినోటా గీత,
గీత నేర్చుకో తలరాత మార్చుకో,
గీతను కొలువు జీవితంలో గెలువు,

మీ ఇంట్లో జరిగే ఎలాంటి శుభకార్యాలలోనైన (జన్మదినం,పెళ్లిరోజు, గృహప్రవేశం, విదేశి గమనం ఇత్యాది కార్యాలు)
మేము మీ ఇంటికి వచ్చి భగవద్గీతలోని 18 అధ్యాయాలు (700 శ్లోకాలు) పారాయణం చేస్తాము
వివరాలకు : 9491869417

SUDHAKAR
PROFILE SYSTEMS

50+ years OF LEGACY SUDHAKAR GROUP

సుధాకర్
విండోస్ అండ్ డోర్స్‌తో
మీ ప్రపంచాన్ని
అందంగా మార్చుకోండి

Toll Free : 1800 120 000 066 sudhakarind.com info@sudhakarind.com

ఉప ఉత్పత్తులు ఎన్నో

కోకోనట్ మిల్క్, కోకోనట్ స్కిమ్డ్ మిల్క్, స్ప్రే డ్రైడ్ కోకోనట్ మిల్క్ పౌడర్, కోకోనట్ క్రీమ్ వంటివి భారతదేశంలో కొన్ని చోట్ల తయారు చేస్తున్నారు. ఇటాంటవన్నీ కోనసీమకు తేవడానికి ప్రయత్నం చేయవచ్చు. ఇంకా కోకోనట్ బర్ఫీ, చాకొలెట్, క్యాండీ, బిస్కెట్లు తయారు చేసే అవకాశాలు ఉన్నాయి. తయారవుతున్నాయి కూడా. కొబ్బరిపొడి, మైదా కలిపి బిస్కెట్లు తయారు చేస్తారు. ఇది లోకేలరీలు, మంచి ప్రోటీన్లు ఉన్న ఆహారం. లేదా చిరుతిండి. ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.ఆసియా పసిఫిక్, అమెరికా, ఐరోపా దేశాలు, తూర్పు ప్రాచ్య దేశాలు, ఆఫ్రికా దేశాలు వీటిని ఎక్కువ దిగుమతి చేసుకుంటున్నాయి. క్యాండీని కొబ్బరి పాలతో చేస్తారు. కోకోనట్ చిప్స్ కూడా ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. కోకోనట్ స్క్వాష్, వెనిగార్ కొబ్బరి నీళ్ల నుంచి తయారు చేస్తారు. ఇక కొబ్బరి నూనెలు అనేక రూపాలుగా వస్తాయి. ఒంటికి, తలకి రాసుకునేవి, వంటనూనెగా కూడా దీనికి ప్రసిద్ధి ఉంది. ఇది కొలస్ట్రాల్‌ను పెంచదు.

కొబ్బరికాయలో చిప్పకు కూడా ప్రాధాన్యం ఉంది. ఈ చిప్పలను ప్రత్యేకమైన పద్ధతిలో కాలుస్తారు. ఇటుకలు కాల్చే పద్ధతిలో చిప్పలు కుప్పవేసి వాటి మీద మట్టి కప్పి, గాలి పరిమితంగా అందేటట్టు చేసి, కాలుస్తారు. చిప్పలు బూడిద కాకుండా బొగ్గులా తయారవుతాయి. ఇది స్వర్ణకారులకు అత్యవసరం.

నవిరుద్ధంగా 5 హెక్టార్లకు పైబడి ఉన్న చెరువుల నుంచి మురుగు నీటిని పంటకాలువ లోనికి, ఏరుల్లోకి వదిలి వేస్తూండడంతో పర్యావరణానికి భారీగా నష్టం జరుగుతున్నది. చట్టం మేరకు చెరువుకీ, చెరువుకీ మధ్య ఉండవలసిన దూరాన్ని కూడా పాటించకుండా సాగుచేయడం విచారకరం. 'కాదేది ఆక్రమణకు అనర్హం' అనే రీతిలో ఆక్వాసురులు కొన్నిచోట్ల శ్మశానాలను, మరికొన్ని చోట్ల నదీ గర్భంలోనూ, డ్రెయిన్స్‌ను ఆక్రమించి ఆక్వాసాగు చేస్తున్నారు.

ఈ పైన పేర్కొన్న అన్ని అంశాలపై ప్రభుత్వం, సంబంధిత శాఖాధికారులు పట్టించుకోక పోవడంతో ఒక ప్రైయివేటు వ్యక్తి ఈ అంశాలను క్రోడీకరిస్తూ ఎన్జీటీని ఆశ్రయించడంతో, ఎన్జీటీ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటుచేసి, ఈ ప్రాంతానికి భారీ ఊరట కలిగిస్తూ, అనుమతులు లేని చెరువులను ధ్వంసం చేయడం, భారీ యెత్తున నష్టపరిహారం అందజేశారు కూడా.

ఆక్వాకల్చర్ వల్ల పంటలతో పోలిస్తే ఎక్కువ ఆదాయం పొందుతున్నారు. ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం వస్తుంది. ఐస్‌ప్లాంట్లు వంటి అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. కోనసీమ నుండి పెద్ద ఎత్తున ఎగుమతులు జరుగుతున్నాయి. నిజమే కావచ్చు. కానీ పర్యావరణా నికి తూట్లు పడే విధంగా రసాయనాలు, ఫేడ్, యాంటీ బయటిక్స్ వలన, నేల, నీరు కాలుష్యమవు తున్నాయి. ఇది భవిష్యత్తులో కోనసీమ ఉనికికే భంగం వాటిల్ల చేసే విధంగా ఉందంటే అతిశయోక్తి కాదు. చెరువుల కోసం మడ ప్రాంతాలు, చెరువుల అంచులు నాశన మనవుతున్నాయి. జీవ వైవిధ్యం తగ్గుతోంది. ఇది శాంతిభద్రతల సమస్యగా కూడా మారి పోయింది. భూవివాదాలు, నీటి వినియోగంపై గ్రామస్థుల మధ్య గొడవలు పెరుగుతున్నాయి. కొందరు పెద్ద రైతులు లేదా వ్యాపారులు లాభాలు పొందుతుండగా, చిన్న రైతులు నష్టపోతున్నారు. కాలుష్యంవల్ల తాగునీటి నాణ్యత తగ్గిపోతోంది. దుర్వాసన, దోమల సమస్యలు పెరుగుతున్నాయి. అన్నిటికీ మించి ఇది కొబ్బరికి చేస్తున్న హాని మరీ ప్రమాదకరమైనది.

రుచి కోల్పోయిన నూతి నీరు

2014కు ముందు చాలా బావులలో త్రాగునీరు లభ్యమయ్యేది. కానీ ఇప్పుడు ఆ బావులన్నీ ఉప్పు నీటితో నిండిపోయాయి. కోనసీమలోని ఆయా ప్రాంతాలలోని ఏడు మండలాలలో 15,000 ఎకరాలలో వరి రైతులు కూడా నష్టపోతున్నారు. ఆ నష్టం రూ.60 కోట్లని అప్పటి అంచనా. అక్కడ పంటకు అనువుగా లేకపోవడం వల్ల సముద్రానికి దగ్గరగా ఉన్న పొలాలు రొయ్యల చెరువులుగా మార్చక తప్పడంలేదన్న వాదన ఉంది. 113 గ్రామాలు ఇదే పరిస్థితిని ఎదుర్కొనడం మొదలయింది.

వాల్యూ యాడెడ్ పరిశ్రమలు లేక...

ఇక్కడి పరిశ్రమను కుంగదీస్తున్న మరొక ప్రధాన సమస్య వాల్యూ యాడెడ్ (విలువను జోడించడం– ఒక ఉత్పత్తి లేదా సేవను మెరుగు పరచడం ద్వారా దానికి అదనంగా ఏదైనా జోడించడం, విలువ పెంచడం కూడా) పరిశ్రమలు ఇక్కడి దిగుబడి సామర్థ్యానికి తగినట్టు రాకపోవడం కూడా. కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు చిరకాలం సికింద్రాబాద్‌లో ఉండిపోవడం కూడా ఒక కారణంగా చెప్పుకోవచ్చు. అంటే దాని సేవ కోనసీమకు ఇంకా చెప్పాలంటే అసలు ఆంధ్రప్రదేశ్‌కు అందని ద్రాక్షగానే చిరకాలం మిగిలిపోయింది. ఈ కారణంగా అటు ప్రోత్సాహమూ లేక, ఇటు సమస్యలకు సమాధానాలు లభ్యం కాక కొబ్బరితోటలు రియల్ ఎస్టేట్ కేంద్రాలుగా మారిపోయాయి. ఇంకా ప్రమాదకరంగా వరిచేలు రొయ్యల చెరువులుగా మారి, ఆ చేల చుట్టూ కోటలా ఉండే కొబ్బరిచెట్లు అక్షరాలా పోకచెట్ల రూపునకు వచ్చాయి. ఈ పరిస్థితులను బట్టి వెయ్యి కాయల ధర రూ 10,000 పలకగా, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన కాయ ధర వేయికి రూ 4,500 పలికింది. అయితే కోనసీమ రైతులు కొబ్బరి బొండాలుగా, అంటే నీళ్లు తాగే అవసరాల కోసం తమ ఉత్పత్తుల వినియోగపడాలని అనుకోరు. ఆ అవసరాలకు తక్కువ ఉత్పత్తి మాత్రమే వెళుతుంది. కాయలు పూర్తిగా ముదిరిన తరువాతనే దింపు లేదా దిగుబడిని ఆశిస్తారు.

కామన్ ఫెసిలిటీ కేంద్రం ఆదుకుంటుందా?

కొబ్బరి ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి రాజోలు శాసనసభ నియోజక వర్గంలోని పెదపట్నంలంకలో ఒక కామన్ ఫెసిలిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఈ సెప్టెంబర్‌లోనే అసెంబ్లీలో ప్రకటించారు. రూ. 9.96 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసే కేంద్రం పరిధిలోకి కోనసీమలోని తూర్పుపాలెం, ఉప్పల గుప్తం, పెదపట్నంలంక గ్రామ సముదాయాలు వస్తాయి. ఈ మూడు సముదాయాలలోనే 25,000 ఎకరాలలో కొబ్బరి సాగు చేస్తున్నారు. ఏటా 30 నుంచి 40 కోట్ల కాయల వరకు దిగుబడి ఉంటుంది. దీనితో స్థానికంగానే పీచు ఆధారిత ఉత్పత్తులు (డోర్మేట్లు, తాళ్లు వంటివి), చిప్ప నుంచి బొగ్గు ఉత్పత్తి, కొబ్బరి నూనె, కొబ్బరి నీటితో ఉత్పత్తులు, కొబ్బరి పొడి ఉత్పత్తి చేసుకునే వీలు కలుగుతుందని కూడా మంత్రి చెప్పారు. ఇప్పటికే ఒక్క రాజోలు అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోనే 170 కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఉన్నాయి. కానీ ఇవి తగిన సామర్థ్యంతో లేవు. ఈ పరిస్థితులన్నీ కొబ్బరికి ఆలవాలమైన కోనసీమకు తమిళనాడు, కేరళల నుంచి కొబ్బరి దిగుమతి అవుతున్న వాస్తవాన్ని జీర్ణించుకోవడం కష్టమే.

గోపరాజు జవహర్
సీనియర్ జర్నలిస్ట్

కమ్యూనిస్టు కోటలో కాషాయ మార్చ్ నుంచి మ

సాంఘిక సంస్కరణలకు, ప్రగతిశీల రాజకీయాలకు మారుపేరని చెప్పుకునే కేరళ రాష్ట్రం ఇప్పుడు సరికొత్త అస్తిత్వం కోసం తహతహలాడుతున్నట్టు కనిపిస్తోంది. భారతదేశంలో వామపక్ష భావజాలానికి, లౌకికవాదానికి పెట్టనికోటగా ఉన్న కేరళ ప్రస్తుతం సాంస్కృతిక జాతీయవాదం వైపు పరుగులు పెడుతోంది. సుమారు అయిదు దశాబ్దాలుగా వామపక్ష కూటమికి, కాంగ్రెస్ కూటమికి మాత్రమే అధికారం ఇస్తూ వస్తున్న కేరళ ప్రజానీకం ఇక ఈ రెండు పార్టీల ప్రజాస్వామ్యానికి స్వస్తి చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవనిపిస్తోంది. గత కొద్ది కాలంగా ఈ రెండు పార్టీల ప్రజాస్వామిక వ్యవస్థకు చెదలుపడుతోంది. రాష్ట్రంలో, రాష్ట్ర ప్రజల హృదయాల్లో క్రమంగా మూడో పార్టీకి ప్రాధాన్యం, ప్రాభవం పెరుగుతున్నాయి. భారతీయ జనతా పార్టీ-బీజేపీ అన్నా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్-ఆర్ఎస్ఎస్ అన్నా అంటరాని వ్యవస్థలుగా పరిగణించిన కేరళ ప్రజలు క్రమంగా ఈ రెండింటి వైపు మొగ్గు చూపడం ప్రారంభమైంది. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల కార్యక్రమాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావడం దీనికి నిదర్శనం.

వచ్చే ఏడాది శాసనసభకు జరిగే ఎన్నికలు రాష్ట్రాన్ని సిద్ధాంతాలు, అస్తిత్వాలు, అధికారాల రణభూమిగా మార్చేస్తున్నాయి. తమ కాళ్ల కింద కదిలిపోతున్న రాజకీయ ప్రాధాన్యాన్ని కాపాడుకోవడానికి, అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడానికి ముఖ్యమంత్రి పినరాయి విజయన్ నాయకత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్-ఎల్‌డీఎఫ్, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్ నాయకత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్-యూడీఎఫ్ నానా అవస్థలూ పడుతున్నాయి. అనేక దశాబ్దాలుగా వామపక్ష భావజాలంతో, కుహనా లౌకికవాదంతో తమను మురిపిస్తున్న ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల రాజకీయాలను ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. నిలదీస్తున్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ఇక్కడి రాజకీయాలను సరైన దారిలోకి మళ్లిస్తున్నాయి. రాష్ట్ర ప్రజల్లో జాతీయవాదాన్ని, సాంస్కృతిక ఔన్నత్యాన్ని, భారతీయ నాగరికతను, విలువలను ప్రేరేపిస్తున్నాయి. సర్వత్రా జాతీయవాదానికి ప్రాధాన్యత లభిస్తోంది. వామపక్ష సమావేశాల్లో సైతం ఇదే అంశం పదే పదే ప్రస్తావనకు వస్తోంది. ఇంతవరకూ ఎరుపు రంగుతోనే రాస్తూ వస్తున్న కేరళ చరిత్రను ఇక ముందు కాషాయ రంగుతో కూడా రాయాల్సిన అవకాశం, అవసరం కనిపిస్తోంది.

వివాదాలకు నిలయం

గత కొద్ది కాలంగా రాష్ట్రంలో ఒకదాని తర్వాత ఒకటిగా వెలుగు చూస్తున్న వివాదాలను పరిశీలించిన వారికి వామపక్ష కూటమి ప్రభుత్వంలోని సైద్ధాంతిక దొల్లతనం స్పష్టంగా కళ్లకు కడుతోంది. అది వివాదాలు, అక్రమాలు, అవినీతి స్కామ్‌లలో చిక్కుకుని విలవిలలాడుతోంది. వీటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి కాంగ్రెస్ పార్టీతో కలిసి ఆర్ఎస్ఎస్‌పై దుమ్మెత్తి పోయడానికి అవస్థలు పడుతోంది. వామపక్ష ప్రభుత్వం చాలా ఏళ్ల క్రితం ఆర్ఎస్ఎస్‌పై దాఖలైన ఒక తప్పుడు కేసును ఇప్పుడు వెలికి తీసింది. దానికి కాంగ్రెస్ పార్టీ వత్తాసు పలికింది. ఆర్ఎస్ఎస్ పై కోర్టు కొట్టేసిన కేసును తిరగదోడడాన్ని బట్టి వామపక్ష ప్రభుత్వ నైతిక విలువలను అర్థం చేసుకోవచ్చు.

మరో వివాదం కూడా కేరళ వామపక్ష విధానాలకు అద్దం పడుతోంది. రాష్ట్రంలోని విద్యాలయాల్లో కట్టు బొట్టు విషయంలో నిబంధనలు, నిషేధాలు విధించిన కేరళ విద్యామంత్రి శివన్ కుట్టి విద్యా సంస్థల్లో విద్యార్థులు హిజాబ్ ధరించడాన్ని మాత్రం సమర్థించారు. ఇది ముస్లిం వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయమని తేల్చి చెప్పారు. మార్క్సిస్టు పార్టీకి చెందిన శివన్ కుట్టి ద్వంద్వ వైఖరిని హిందువులు తూర్పారబట్టి, వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ దీన్ని నిస్సిగ్గు బుజ్జగింపు ధోరణిగా అభివర్ణించారు. ఆసక్తికరమైన విషయమేమిటంటే, కాంగ్రెస్ అధికార ప్రతినిధి రమేశ్ చెన్నితాల కూడా బీజేపీ వాదనను నర్మగర్భంగా సమర్థించారు. వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని బీజేపీ మీద దాడి చేయడానికి ఛత్తీస్‌గఢ్‌లో క్యాథలిక్ సన్యాసినులను బీజేపీ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని కూడా ఉపయోగించుకుంటున్నాయి. ఆ కేసు పూర్వాపరాలను వామపక్ష ప్రభుత్వం గానీ, కాంగ్రెస్



సురేష్ గోపి



రాజీవ్ చంద్రశేఖర్

జెండా?

ందిర్ దిశగా..!

గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదు. ఈ పార్టీలకు పాలన, విధానాలు ఎక్కడా పట్టడం లేదు. అవి సిద్ధాంతాలకు, విలువలకు, నైతికతకు పూర్తిగా నీళ్లు వదిలినట్టు కనిపిస్తోంది.

అస్తిత్వానికి అగ్ని పరీక్ష

రాష్ట్ర బీజేపీ నాయకత్వం వామపక్షాలు సైద్ధాంతికంగా బలహీనపడుతున్నాయనడానికి వాటి ప్రచారమే నిదర్శనమని విమర్శలు సాగిస్తోంది. అల్పసంఖ్యాక వర్గాల వారి ఓట్ల కోసం చౌకబారు రాజకీయాలకు పాల్పడుతున్న వామపక్షాలు తాము ఈ క్రమంలో సిద్ధాంతపరంగా దిగజారుతున్న విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఆ పార్టీలు ఘనంగా ప్రచారం చేసుకునే లౌకిక వాదాన్ని కూడా వారే స్వయంగా నీరుకార్చేయడం జరుగుతోంది. ఒకప్పుడు ఇటువంటి బుజ్జగింపు ధోరణులను బహిరంగంగా తిరస్కరించిన వామపక్షాలు ఇప్పుడు ఏ దారీ లేక వాటినే అస్త్రాలుగా ఉపయోగించుకుంటున్నాయని బీజేపీ విమర్శలు సాగిస్తోంది. కాంగ్రెస్ పరిస్థితి రెంటికీ చెడిన రేవడిగా ఉంది. అటు వామపక్షాలను, ఇటు బీజేపీని విమర్శించడం దానికి కత్తి మీద సాములా మారింది. ఒకప్పుడు హేతువాదానికి, సంక్షేమానికి తమ ఎన్నికల ప్రచారంలో ప్రాధాన్యమిచ్చిన వామపక్షాలు ఇప్పుడు బీజేపీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నాయి.

బీజేపీ గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో ఒక సీటుతో బోణీ చేసిన దగ్గర నుంచి వామపక్షాలు కంటగింపు మరీ ఎక్కువైంది. త్రిచూర్ లోక్‌సభ స్థానం నుంచి నటుడు, రాజకీయ నాయకుడు సురేశ్ గోపి విజయం సాధించడం వామపక్షాలను, కాంగ్రెస్ పార్టీని పునరాలోచనలోకి నెట్టింది. బీజేపీని ఆదరించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వారు ఇదివరకటి మాదిరిగా దానిని అంటరాని పార్టీగా చూడడం లేదని ఆ పార్టీలకు అర్థమైంది. రాష్ట్రంలో బీజేపీ ఓటు వాటా 16 శాతానికి పెరిగింది. తిరువనంతపురం, పాలక్కాడ్, త్రిచూర్ నియోజకవర్గాల్లో అది 25 శాతానికి మించి పోయింది. రాష్ట్రంలో హిందువుల జనాభా 54.73 శాతం కాగా, ముస్లిం జనాభా 26.56 శాతం, క్రైస్తవుల జనాభా 18. 45 వరకూ ఉంది. అంటే, ముస్లింలు, క్రైస్తవుల జనాభా కలిసి 45 శాతం వరకూ ఉంది. ఈ రెండు వర్గాలు పటిష్టంగా ఉన్నంతగా హిందువులు సంఘటితంగా లేకపోవడం సమస్యగా కనిపిస్తోంది. బీజేపీ ఓటు వాటా ఎన్నికల్లో క్రమంగా పెరుగుతున్నప్పటికీ, సమీప భవిష్యత్తులో అది అధికారానికి వచ్చే అవకాశం లేదు. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి ఆర్ఎస్ఎస్ ప్రస్తుతం గట్టి ప్రయత్నాలు సాగిస్తోంది. దేవుడి సొంత దేశంగా గుర్తింపు పొందిన కేరళలో భావితరాల వారే చరిత్రను తిరగరాయాలి.

జాతీయవాదానికి ప్రాధాన్యం

ఇక్కడ వెల్లప్పల్లి నటేశన్ నాయకత్వంలోని ఏళవ కులస్థులు, జీ సుకుమారన్ నాయకత్వంలోని నాయర్ కులస్థులు పూర్తిగా సాంస్కృతిక జాతీయవాదం వైపే మొగ్గు చూపిస్తున్నారు. కేరళలోని కొన్ని ప్రాంతాల్లో అత్యంత బలమైన వర్గంగా ఉన్న యువ క్రైస్తవులు కూడా క్రమంగా తమ ఇదివరకటి ప్రాధాన్యాలకు స్వస్తి చెప్పి, కొత్త భావాలను పుణికి పుచ్చుకుంటున్నారు. కేరళ రాజకీయ సమీకరణాలు త్వరితగతిన మారుతున్నాయి. సాధారణ ప్రజానీకం కూడా వామపక్ష పాలన పట్ల మోహం మొత్తిపోయి ఉన్న సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి విజయన్ మీదే కాక, ఆయన మంత్రుల మీద కూడా అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక గల్ఫ్ నుంచి వచ్చే విరాళాలు కూడా ఆగిపోవడంతో వామపక్షాల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారైంది. ఇక్కడి ముస్లిం, క్రైస్తవ వర్గాలు బాగా బలంగా ఉన్న మాట నిజమే కానీ, ఇక్కడ బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల ఉనికి విస్తరించడం మాత్రం ఖాయంగా జరుగుతోంది. ప్రజల్లో బీజేపీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులవుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇది వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీల వెన్నుల్లో వణుకు పుట్టిస్తోంది.

యువ ఓటర్లలో జాతీయవాద భావజాలం క్రమంగా వేళ్లు పాదుకుంటోంది. వర్గ పోరాటాలు, బూజుపట్టిన సిద్ధాంతాల పట్ల వారికి మోహం మొత్తుతోంది. వామపక్షాలు ఒక వైపు, కాంగ్రెస్ పార్టీ మరొకవైపు హిందూ ప్రయోజనాలను పణంగా పెట్టి అల్పసంఖ్యాక వర్గాలను బుజ్జగించడం కూడా యువ ఓటర్లకు ఏవగింపు కలిగిస్తోంది. మొత్తం మీద 2026 శాసనసభ ఎన్నికలు కేరళలో చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ప్రజలు వామపక్షాలు, కాంగ్రెస్ మధ్య మాత్రమే పోటీ ఉండాలని, తాము ఈ రెండు పార్టీల్లో ఏదో ఒకదానికి మాత్రమే ఓటు వేయాలనే అభిప్రాయం నుంచి బయటపడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర సైద్ధాంతిక భవిష్యత్తు, సామాజిక పురోగతి మీద వారి దృష్టి కేంద్రీకృతమవుతోంది. రాష్ట్రంలో నిస్సందేహంగా జాతీయవాద చైతన్యం ప్రబలుతోంది. బుజ్జగింపులు, విధేయతలు, అస్తిత్వాల మీద ఆధారపడి కాకుండా, సిద్ధాంతాలు, విలువల మీద ఆధారపడి పాలన సాగించాలన్న అభిప్రాయం యువతలో స్పష్టంగా కనిపిస్తోంది. యువత ధోరణి క్రమంగా మార్క్స్ నుంచి మందిరం వైపు మళ్లుతోందని అర్థమయ్యే వామపక్షాలు బీజేపీని రానున్న ఎన్నికల్లో లక్ష్యంగా చేసుకోవడానికి ఇప్పటి నుంచే సన్నాహాలు చేసుకుంటున్నాయి.

జి.రాజశేఖ
సీనియర్ జర్నలిస్ట్



‘రామాయణం’, ‘భారతం’, ‘యోగవాసిష్ఠం’, ‘శివరహస్యమ్’– మహేతిహాసాలని పెద్దలు చెప్పారు. మహాభారతం కంటే విస్తృతిలో పెద్దది–‘శివరహస్యమ్’. భారతం లక్ష శ్లోకాల మహత్తర గ్రంథం. శివరహస్యమ్ మరొక ఇరవై ఆరువేల శ్లోకాలు అదనంగా కలిగి ఉంది. గ్రంథాలు నిక్షిప్తమైన గ్రంథమన్న పేరు. ప్రవచనాలన్నీ పక్కన పెట్టి కాశీక్షేత్రంలో కూర్చుని ప్రఖ్యాత ప్రవచనకారులు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ ‘శివరహస్యమ్’ గ్రంథానికి వ్యాఖ్యానం రాశారు. శివునికి సంబంధించినవి శివరహస్యమ్‌లో ఉన్నవే ఎక్కడైనా ఉన్నాయి. అందులో లేనివి ఎక్కడా లేవని చెప్పవచ్చునంటారు

మహేతిహాసం ‘శివరహస్యమ్’

ఈ గ్రంథం వేద–ఉపనిషత్తులను పేర్కొంటూ శివపారమ్యాన్ని (పరమ సిద్ధాంతం) నిరూపిస్తున్నది. ప్రధానంగా అద్వైతమే పరమ సిద్ధాంతమని ప్రబోధిస్తున్నది. ఆరవ అంశ (శంకర) రుభుగీత అద్భుతంగా ఉపనిషత్తత్వాన్ని ప్రతిపాదిస్తుంది. ఆసేతుశీతాచలం ఉన్న శివక్షేత్రాల విశేషాలు శివధర్మాలు మహిమాన్విత స్తోత్రాలు, నామాలు వివరంగా ఉన్నాయి. గంగ కూడా భువికి చేరని కాలం నాటి కాశీని వర్ణించారు. అనేక స్తోత్రాలలో చక్కని వృత్తాలు ఛందోశైఖరి, శబ్దాలంకార శోభ సొష్టవంగా ఉండి రసఝుల్లను అలరిస్తాయి. ఉదాత్త భావనలు, వేదోపనిషన్మంత్రాలకు భాష్యరూపాలు ఈ స్తోత్రాలలో కోకొల్లలు.

తొమ్మిదో అంశ (సదాశివ)లో ఆదిశంకరులు, అప్పయ్యదీక్షితుల చరిత్రలతో పాటు నాయనార్ల వృత్తాంతాలు చెప్పారు. అదీ భవిష్యత్తులో కలియుగంలో జరగనున్న కథలుగా చెప్పినప్పటికీ జరిగిన తరువాత రాసినవిగానే పరిగణించాలని కొందరికి అనిపించవచ్చు. అయినా భక్తుల గాథలకు చోటు కల్పించిన గ్రంథంగా చూడవచ్చు. ప్రసిద్ధి చెందిన పుష్పదంత కృత ‘శివ మహిమ్నఃస్తవం’, దుర్వాస కృత ‘దేవీ మహిమ్నః స్తవం’ వంటివి ఈ గ్రంథంలో ఉన్నాయి.

నాన్నగారే గురువుగా నేర్చిన సూత్ర భాష్యగ్రంథాలు, ఉపనిషద్ భాష్య గ్రంథాలు, పురాణాలు, కావ్యాలు ఒక సంస్కారంతో, స్మృతిలో ఉండటం చేత శివరహస్యమ్ చదువుతుంటే గుర్తుకు వచ్చాయని తన హృదయావిష్కారంలో షణ్ముఖశర్మ చెప్పారు. అంటే ఆ ప్రామాణిక గ్రంథాలలోని అంశాలన్నీ ఇందులో ఉన్నాయనే. వేదం వలె ఆగమాలు, స్మృతులు కూడా మనకు ప్రమాణాలు. ‘శివరహస్యమ్’ కూడా అంతటి ప్రామాణికం. దీని కర్త ఎవరు? అని పరిశీలిస్తే గ్రంథమంతా స్కందుడు జైగీషవ్య మహర్షికి బోధిస్తున్నట్టుగా ఉన్నది. కొన్నిచోట్ల సూతుల వారు చెప్పినట్టుగా ఉన్న కారణంగా వ్యాసప్రోక్తమేమో అనిపించవచ్చు. వ్యాస ప్రోక్తమంటే అవుననే. కానీ ఇది సూత పౌరాణికుడు మహేశ్వర సత్రయాగం జరుగుతూ ఉండగా నైమిశారణ్యంలో చెప్పారు అన్నట్టుగా ఉంది. సూతుడు చెప్పాడు అంటే వ్యాస శిష్యుడైన సూతుడు చెప్పినట్లే భావించాలి. మహాభారతం కూడా సూతప్రోక్తంగానే కనబడుతుంది. ఇక యోగవాసిష్ఠం, ఇది వాల్మీకికృతమని ఉంది. అక్కడ సూతుల ప్రస్తావన లేదు. అది వాల్మీకికృతం అవచ్చు కాకపోవచ్చు. అయినా ఇతిహాసమనదానికి కావలసిన లక్షణాలున్న పూర్తి ప్రామాణిక గ్రంథం. విద్యారణ్యుల వంటి మహాత్ములు అనేకచోట్ల యోగవాసిష్ఠాన్ని ఉటంకించారు.

శివరహస్యానికి పురాణ, ఇతిహాస, కావ్య లక్షణాలు మూడూ ఉన్నాయి. ఇందులోని అధ్యాయాలని ‘అంశ’లన్నారు. వాటి నామాలు కూడా శివునివే– 1మహేశ్వర 2 భగ 3 హర 4 శివ 5 భర్గ 6 శంకర 7ఉగ్ర 8 భీమ 9 సదాశివ 10 ఈశ్వర 11 మహాదేవ 12 ఈశాన. ఏ అంశ తీసుకున్నా అనేక విషయాలు వస్తాయి. రచనలో శార్దూలము, మత్తేభము, దర్ధరి వంటి దీర్ఘవృత్తాలు ఉంటాయి, కొన్నిచోట్ల సంస్కృతంలో అనుష్టుప్‌లోను ఎక్కువ వృత్తాలు, కొన్నిచోట్ల అరుదైన, స్వతంత్ర వృత్తాలు కనబడుతాయి, గేయరూపాలలో. అవి చదువుతుంటే ఒక ఆనందం, అనుభూతి కలుగుతుంటాయి. శివరహస్యమ్‌లో వృత్తాలు అనేదే పెద్ద పరిశోధనాంశం. బ్రహ్మసూత్రంలో కొన్ని ప్రధాన సూత్రాలు తీసుకుంటూ, ఆ సూత్రం శ్లోకంలో ప్రథమవాక్యంగా ఉండేటట్టు చేస్తూ మిగిలిన భాగమంతా వ్యాఖ్యానంలా రాశారు. శార్దూల, మత్తేభాలతో బ్రహ్మసూత్రాలను శ్లోకాలుగా చేసి భాష్యాలనందించిన శ్లోకాలు ఇందులో ఉన్నాయంటే ఎలాంటి గ్రంథమో ఊహించవచ్చు. సుమారు 7,8 శివ సహస్రనామ స్తోత్రాలు, వేదాలలో చెప్పిన అనేక శివనామాలు,రుద్ర సంబంధమైన శివనామాలతో కూర్చిన సహస్రనామాలు ఉన్నాయి. బాగా ప్రసిద్ధమైన శివమహిమ స్తోత్రం, ‘చంద్రశేఖర మాశ్రయే మమ కింకరిష్యతి వైయమః’ స్తోత్రం ఉన్నాయి. స్తోత్ర సాహిత్యం వచ్చిన తరువాత శివసంబంధమైన విషయాలు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటన్నింటినీ తీసుకొచ్చి, గుదిగుచ్చారని ఎవరైనా అనుకున్నా అనుకోవచ్చు కూడా.

తొమ్మిదవ అంశ ప్రధానంగా శివభక్తుల గురించినది. కృత, త్రేతా, ద్వాపర యుగ లక్షణాలు చెబుతారు. ఇక కలియుగం ఎలా ఉంటుంది? ఇలాంటి కలిలో కూడా మనను తరింపచేయడానికి భగవదంశంతో కూడిన మహాత్ములు వస్తారు. అందులోనే ఆదిశంకరుల చరిత్ర, పరతత్వాచార్యులవారి చరిత్ర, అప్పయ్య దీక్షులవారి చరిత్రలు చెప్పారు. మహర్షుల గురించి లేదా మహాత్ముల గురించి చెప్పేటప్పుడు

షణ్ముఖశర్మ. శివోపాసనకీ, శివజ్ఞానానికీ ఇది చిరునామా. ఈ గ్రంథం కూడా 'మహేతిహాసం' అని తనను తాను పరిచయం చేసుకుంది. ఇలాంటి గ్రంథాన్ని చదివి (ప్రవచనంగా) చెప్పే భాగ్యం తెలుగువాడిగా ప్రప్రథమంగా తనకు దక్కడం శివానుగ్రహమేనని సవినయంగా చెప్పారు షణ్ముఖశర్మ.

ఇది చెప్పారు. అటు తరువాత నయనార్ చరిత్ర పెరికి పురాణం ఉన్నాయి. కొందరు నయనార్‌లు –సుందర, అప్పర్, జ్ఞానసంబంధన్ ఇత్యాదుల కథలు ఉన్నాయి. అంటే ఇది భవిష్యత్తరాల కోసం చెప్పారు. అలా చెప్పినపుడు భవిష్యత్ కథలను మనం ఒప్పుకోవచ్చా? అంటే భాగవతాది గ్రంథాలలో కూడా భవిష్యత్ కథలు ఉన్నాయి. రుషుల రచనలలో వర్తమానం, గతం, భవిష్యత్ అని ఉండదు. వారి దృష్టే వేరు. అందుకే వారిది తపోదృష్టి అన్నారు. శివధర్మం అంటే శివభక్తులు పాటించవలసిన నియమాలు ఏ విధంగా ఉండాలి? అందులో బిల్వ మహాత్మ్యం, భస్మ మహాత్మ్యం, రుద్రాక్ష మహాత్మ్యం, వాటి ధారణ, విధానాలు గురించి చెబుతారు. ఒక్క రుద్రం అనే దాని గురించే కొన్ని అధ్యాయాలు ఉన్నాయి. ఆ రుద్రంలో ఏ మంత్రాలకు ఏ శక్తి ఉంది? ఎలా ప్రయోగిస్తే ఎలా లోకోపకారం కలిగించగలం? అని చెబుతూ రుద్రం బ్రహ్మ విద్య ఎలా అవుతుందో చెప్పడమే కాకుండా రుద్ర మంత్రాత్మక శివస్తోత్రమ్ అని ఒకటుంది ఇందులో, సుబ్రహ్మణ్యుడు చెప్పినట్టు. శార్దూల, మత్తేభం వృత్తాల్లో రుద్రం, నమకం; అందులో భాష్యం కూడా కలిపారు. అంటే భక్తులు జీవితాంతం చదువుకొనే గ్రంథంగా నిర్మించారు.

పేరుకు శివరహస్యమైనప్పటికీ, అమ్మవారి గురించి విశేషంగా వివరించారు. శ్రీవిద్యకు సంబంధించిన విషయాలు కొన్ని అద్భుత రీతిలో కనపడుతుంటాయి. కైలాస వర్ణన ఇందులో ఉన్నంత విస్తారంగా ఎక్కడా కనబడదు. శ్లోకాలు, స్తోత్రాలు ఇందులోవి ఎన్నో ఈనాడూ వాడుకుంటున్నాం. ఉదాహరణకు శివ మహిమల స్తుతి. పుష్పదంతుడు రాశాడు. దుర్వాసుడు దేవి మహిమ స్తుతి రాశాడని ఎవరు చెప్పారు? 'చంద్రశేఖరమాత్రయే' మార్కండేయ మహర్షిదని ఎవరు చెప్పారు? స్తోత్రరత్నాకరంలో చూస్తే మార్కండేయ కృతమని ఉంటుంది. మార్కండేయుడే ఆ అష్టకం రచించాడని ఎవరు చెప్పారు? శివరహస్యమ్ చెప్పింది. శివుడి పంచముఖానికి సంబంధించి శ్లోకాలు ఇందులోనే కనబడుతుంటాయి. శివార్చనలు చేసేటప్పుడు 'శివరహస్య విధానేన' అంటారు. శివరహస్యాన్ని ప్రమాణంగా తీసుకొని అనుష్టాలను తీసుకోవడం కనబడుతుంది.

ఈ మహేతిహాసం ఎక్కడ జన్మించింది! ఉత్తరాదినా? దక్షిణాదినా? దక్షిణాది మహాపురుషులైన ఆదిశంకరులు గురించి చెప్పారు కనుక దక్షిణాత్యులు ఎవరో రాసి పెట్టారు! పైగా దక్షిణాది గ్రంథాలయాలలో ఇవి దొరుకుతున్నాయి గనుక దాక్షిణాత్యులు రచించారు! అని వెంటనే నిర్ధారణకు వచ్చేవారుంటారు. కానీ ఔత్తరాహులకూ తెలియని శివక్షేత్ర వర్ణన ఇందులో ఉన్నది. అది హిమాలయాలలో, కేదారనాథ్ మొదలుకొని, కాశీ మహాక్షేత్రం అంతా చెబుతూ ఇందులో కాశీనే పరమక్షేత్రంగా చెబుతారు. అన్ని క్షేత్రాల యాత్రా పుణ్యం కాశీ వెళితే వస్తుందంటారు. అదే సమయంలో కాంచీపుర వర్ణన అత్యద్భుతంగా చేశారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, చిదంబర మహాక్షేత్రాల గురించి అద్భుత రచనలు కనిపిస్తాయి. విశేషంగా సప్త శివక్షేత్ర మహిమ వర్ణన ఉంది.

ఇక రుభుగీత– ఇది రుభు–నిదాఘు అనే ఇద్దరు రుషుల సంవాదం. అది బ్రహ్మ ఉపదేశంగా కాక, బ్రహ్మానుభూతిగా కనబడుతుంది. ఒక అనుభూతి చెప్పినవాడు పలవరిస్తే ఎలా ఉంటుందో, అలా ఉంటుందే తప్ప, గురువు శిష్యునికి ఉపదేశిస్తున్నట్లు ఉండదు. ఆ తాదాత్మ్యం ఇందులో కనబడుతుంది. ప్రవచన రూపంలో రుభుగీతను విన్నవారికి కూడా అనుభూతులు ఉన్నాయి. రమణుల వారు ఈ గ్రంథంతో తాదాత్మ్యం చెందడం వల్ల ఇంకాస్త ప్రాముఖ్యం లభించింది. కుంజుస్వామి అనే ఆయనను పిలిచి రమణులు చదవించుకునే వారని చెబుతారు, భక్తులు.అంత ప్రేమ. రుభుగీత నూటికి నూరుపాళ్లు అద్వైత సిద్ధాంతమే. రుభుగీత అద్వైతాన్ని ఎంత గట్టిగా చెబుతుందంటే,అది చెప్పనలవి కాదు.బ్రహ్మానుభూతి అని అద్భుతమైన మాట ఇందులో చూపిస్తారు. అంటే బ్రహ్మము తప్ప మరేది లేదు అనే విషయాన్ని జీవజగత్ భావనలో కూడా మిథ్యయే. మిథ్యాసక్త ప్రయోగం సహా అద్వైతాన్ని చూపిస్తారు రుభుగీతలో.

వేదంలో కర్మకాండలో వాడే మంత్ర విషయాలు ఇందులో ఉన్నాయి. చాలా ఉపనిషద్‌లు బయటకు వస్తాయి. అంతేకాదు కర్మకాండలో వాడేటటువంటి సోమయాగ మంత్రము మొదలైనవి కూడా ప్రస్తావన చేస్తారు. శివతత్వ ప్రాభవాన్ని రుజువు చేయడంలో వేదప్రామాణంగా చేశారు.కాశీమహాత్మ్యాన్ని ప్రత్యేకించి ఒక అంశగా కేటాయించారు. ఇంకా కథలు, ఇతివృత్తాలైతే ఎన్నో అద్భుతమైనవి అవి చదువుతుంటే భక్తుల మనస్సు ద్రవించిపోతుంది. నమక, చమక స్తోత్ర రూపాలు, 'రత్నసాను శరాసనమ్' మొదలైన శ్లోకాలు కనబడుతుంటాయి.

సికింద్రాబాద్‌లో కాంచి యతి శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి ఒక సందర్భంలో అన్నారు. శివరహస్యమే గొప్ప గ్రంథం. అందులో రుభుగీత ఇంకా గొప్పది– భారతంలో భగవద్గీతలాగా అని. అలాగే, ఇది ఉపనిషద్ సమానమైన గ్రంథం అని మరొక మాట. అదేవిధంగా మనకు యోగశాస్త్రాలు వీటిలో చూస్తే స్కాంద పురాణంలో సూత్రసంహిత ఎలాంటిదో, భారతంలో భగవద్గీత ఎలాంటిదో ఇది అలాంటిది అని చెప్పారు. మరోరకంగా చూస్తే మరొక్కటి కలుపుకోవచ్చునంటారు షణ్ముఖశర్మ– రామాయణంలో సుందరకాండలాగా అని.

శివరహస్యమ్ అచ్చురూపంలో మొట్టమొదటగా 1912 వచ్చింది. సదాశివ చెట్టియార్ అని, మహాశివభక్తుడు అచ్చు వేయించాలని తాళపత్ర గ్రంథాలను పండితులకు

ఇచ్చారు. అప్పటికే శిథిలమైపోయాయి. ఒక తాళపత్ర గ్రంథాన్ని పరిష్కరించే పనిలో కొన్ని శ్లోకాల దగ్గర ఛందోబద్ధత, కొన్ని అక్షరాలు ఏవో అటో ఇటో అయినట్టు, వ్యాకరణ పరంగా కొన్ని వికృతులు సాధారణం. కానీ ఇందులో మహాశ్లోకాల రచనలలో ఇవి ఉండే అవకాశమే లేదు. ఎందుకంటే ఆ రచనలను చూస్తుంటే సామాన్యకవులు రచించలేదనిపిస్తుంది. కాళిదాసాదులను మించిన రచన. వ్యాకరణదోషాలకూ, ఛందోభగ్నానికీ అవకాశం ఉండదు. కానీ అక్కడక్కడ ఎందుకు కనబడతాయంటే, అప్పుడు ఆ ఉపోద్ఘాతం రాసేటప్పుడు వాళ్లే వివరించారు, కొన్ని రచనలు శిథిలమై ఉన్నాయి, పండితులు కూడా పరిష్కరించడానికి వీలులేనట్టి విధంగా ఉన్నాయి. కనుక అవి ఎలా కనపడ్డాయో ఆ మేరకు రాశారు. కాబట్టి తాళపత్రాలు లభించాక దాన్ని పాఠాలలో కొందరు రాసుకుంటూ ఉంటారు. అవీ తాళపత్రాల మీదే. అవీ గ్రంథాలయాలలో దొరుకుతాయి. చాలా పరిష్కృతాలతో వచ్చిన పుస్తకం *1912*లో మొదటి ప్రచురణగా వచ్చింది. దానికంటే ముందే రుభుగీత అచ్చులో వచ్చింది. తమిళ్ వృత్తాలతో ఛందోబద్ధంగా, తమిళ్ ఛందస్సుతో రచించారు మొట్టమొదటిగా, అనువాదంతో. తరువాత దానిని సంస్కృతంలోకి తీసుకువచ్చారు. *1912* తరువాత మూల శివరహస్యమ్ కూడా వచ్చింది. అలా రుభుగీత ప్రత్యేకతను వెలికితెచ్చారు, మైసూర్‌లో.

శివరహస్యం ప్రభావం ఎలా ఉంటుందో చెప్పాలంటే, విన్న తరువాత అనేకమంది ఆలోచనాధోరణులలో మార్పు వచ్చింది. జీవితంలోని అనేకరకాల భయాలను నుంచి బయటపడ్డారు. కొంతమంది నిరంతర శివార్చన మొదలుపెట్టారు. కొంతమంది ఆస్తిపాస్తులను త్యజించి కాశీక్షేత్రంలో స్థిరపడిపోయారు. ఇలా చూస్తూంటే ఇలాంటి శివరహస్యాలు పుస్తకరూపంలో తీసుకురావడం కూడా శివ సంకల్పం, ఈశ్వరాగ్రహం అన్నారు షణ్ముఖశర్మ.

మొత్తం భూగోళం ప్రశాంతత కోసం పరితపిస్తున్న వేళ *2020* డిసెంబర్‌లో ఆరంభించి *42* రోజుల పాటు ప్రవచనంగా ఆన్‌లైన్ ద్వారా శివరహస్యమ్ చెప్పారు షణ్ముఖశర్మ. ఆ ప్రవచనమే ఇప్పుడు పుస్తకరూపంలో వెలువడింది. సనాతన ధర్మాన్ని ఒక్కటిగా చూడగలిగే సంస్కారాన్ని కలిగిస్తుంది గనుక, శివరహస్యమ్ ఎంతో ఉపయుక్త గ్రంథం. ఇందులోని ప్రతి అక్షరం వేదప్రామాణ్యం ఉన్నదే. అక్టోబర్ *19*న హైదరాబాద్‌లోని స్కందగిరి కల్యాణ మంటపంలో కంచి కామకోటి పీఠం శ్రీకార్యం చల్లా విశ్వనాథశాస్త్రి ఆవిష్కరించారు. డాక్టర్ టీవీ నారాయణరావు, ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, ఆచార్య పెన్నా మధుసూదన్ పాల్గొన్నారు. చిట్టిమిల్ల శ్రీనివాస్, జయశ్రీ దంపతుల ఆర్థికసాయంతో ఈ గ్రంథం వెలువడింది.

– జాగృతి డెస్క్

'సస్యానందము (వర్షశాస్త్రము)'– కీ॥శ॥ 1356లో దోనయామాత్యుడు అనే పండితుడు ఈ గ్రంథం రాశాడు. 'దాదాపు 660 సంవత్సరాల నాడు ఆంధ్ర సాహిత్య భూమిపై కురిసిన తొలి తొలకరి తేనెజల్లు ఈ సస్యానంద వర్షశాస్త్రము' అన్నారు ఈ పుస్తకానికి పీఠిక రాసిన ఉన్నం జ్యోతివాసు.

మన పూర్వులు 'డిగ్రీలు లేనట్టి' వారు కావచ్చు, కానీ ప్రకృతితో వారు మమేకమైన తీరు శాస్త్రీయమే. గాలి గట్టిగా వీస్తే మబ్బులు చెదిరి, వానదేవుడు ముఖం చాటేస్తాడని, గాలి వలననే ఆకాశం ఉరుముతుందని, అన్నిటికి గాలే కారణమని తెలుసుకున్నారు. వాతావరణ మార్పులను మనుషులకన్నా ముందు జంతువులే పసిగడతాయని ఆధునిక శాస్త్ర పరిశోధనలు చెబుతాయి. కుక్కలు, నక్కలు వంటి జంతువులు 20 హెర్ట్జులు తరచుదనం కన్నా తక్కువ తరచుదనం (ఫ్రీక్వెన్సీ) గల ధ్వనులను వినగలవు. కుక్కలు సూర్యోదయానికి, సూర్యాస్తమయానికి కొంచెం ముందుగా అరవకుండా ఉంటే పైరులకు అవసరమైనంత వర్షంగా కురుస్తుందని దోనయ్య కవి చెప్పాడు. (సస్యానందము 3-26) దీన్ని శాస్త్రవేత్తలు నిర్ధారించాలి.

తొలి తొలకరి – తేనె

భారతీయుల ప్రధాన వృత్తి వ్యవసాయం, దానికి వర్షమే ఆధారం. వర్షాలు బాగా పడితే పంటలు బాగా పండుతాయి. పంటలు పుష్కలంగా పండితే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారు. వానల రాకపోకలు అందరికీ అవసరం. కాని వాన రాకడ, ప్రాణం పోకడ అన్నారు. అందువలన గార్గ్య సంహిత, మిహిర సంహిత, లల్ల సంహితల సారాన్ని గ్రహించి వానల గురించి ప్రజలు తెలుసుకోవడం కోసం సస్యానంద గ్రంథ రచనకు దోనయ సంకల్పించాడు. దాని వెనుక ఉదాత్తమైన సామాజిక స్పృహ ఉంది.

పూర్వకవులు 'కృషి' (వ్యవసాయం) ప్రపంచాన్ని కొంత ప్రదర్శించారు. ఆనాడు మెరక ప్రాంత వ్యవసాయ బావులపై ఆధారపడి ఉండేది. దిగుడు బావుల నుండి నీటిని ఏతాములతోనూ మోటలతోనూ తోడేవారు. 'సింహాసన ద్వాత్రింశిక'లో కొరవి గోపరాజు ఇలా ప్రస్తా వించాడు. 'కాలమెడ జేసిన నేతములెత్తి కాల్వలుంబాయలు గోళ్లు నూతులును బావుల రాట్నములున్ జలార్థమై చేయగ' (6-70).

చెంచులు, కొండజాతి వారు సంచారజాతులు అడవులను నరికి, చదునుచేసి పోడు వ్యవసాయం చేశారని భోజ రాజీయము (6-242)లో వివరించాడు. వారు పొట్టి కందులు, అనుములు పండించారు. పంటలకు దృష్టి (దిష్టి) దోషం కలుగకుండా దిష్టి పిడతలను పెట్టడం, ఎద్దు తలలు, ఏనుగు తలలు (దంతాలతో పాటు) నిలిపేవారని ధూర్జటి కాళహస్తీశ్వర మహత్మ్యము వలన తెలుస్తుంది.

ఏనుగుల తలలు కొమ్ములతో నారబములకు దృష్టి దోషము వాయం
గా నెత్తుదు రెఱుకలు దమ చేనికి బసరంబు తలల చెలువం బెసగన్
(కాళహస్తీశ్వర మహాత్మ్యము 3-8)

ఆనాడు పొలాలు కొలవడానికి 'కేసరి పాటిగెడ' అనే కర్రను కొలబద్దగా వాడినట్లు ప్రత్తిపాడు శాసనంలో ఉంది. మడికి సింగన తన సకల నీతి సమ్మతము (1-99)లో కృషి ప్రపంచము (రైతులు చెల్లించే పన్ను)ను గురించి వివరించాడు. గనులపైన, పశువులపైన, బండ్లు మొదలైన వాహనాలపై పన్ను, ఉద్యాన వనాలపై వసూలు చేసే పన్ను, వ్యాపారంపై పన్ను. దీన్ని బట్టి 14వ శతాబ్దంలో పన్నుల విధానం తెలుస్తున్నది.

మనిషి ప్రకృతికి ఒదిగి ఉండాలి. దానిపై ఆధిపత్యం చెలాయించే ప్రయత్నం చేస్తే అది మనిషి వినాశనానికి దారి తీస్తుందని చెబుతుంది పర్యావరణవాదం. ప్రకృతిని రక్షించే బాధ్యత మనిషిదేనన్న నిర్ధారణకు రావడం పర్యావరణ స్పృహలోనికే వస్తుంది.



జల్లు – 'సస్యానందము'

(వర్ష శాస్త్రము)

పాండువులు ద్వైతవనంలో ఉండగా ధర్మరాజుకు ఓ రోజు కల వస్తుంది. "ద్వైత వనంబున ధర్మ రాజుండొకనాడు నిద్రింపగా తద్వనే చరంబు" సీస పద్యంతో అడవిలోని జంతువులన్నీ వచ్చి ఇలా మొరపెట్టుకుంటాయి. అయ్యా మీరు నిత్యం మమ్మల్ని వేటాడి చంపడం వలన మా జాతుల ఉనికి పూర్తిగా నాశనమై పోతున్నది. కాబట్టి మీరు వేరే చోటికి వెళితే మేము బ్రతకగలం అంటాయి, మరుసటి రోజే ధర్మరాజు వేరే చోటికి బయలు దేరతాడు. ఇది వన్యప్రాణ రక్షణను గుర్తు చేస్తుంది.

భాగవత గ్రంథంలో శ్రీకృష్ణుడు బృందావనం అవతల గోవుల్ని మేపుతుంటారు. తనతో ఉన్న గోపబాలురు ఆ ఎండను తాళలేక నీరసించి పోతున్నారు. వెంటనే దగ్గర్లోగల విశాలమైన చెట్టు నీడకు చేరుకున్నారు. ఆ సందర్భంలో చెప్పిన పద్యం.

''అవకారంబులు సేయు నెవ్వరికి నేకాంతంబులందుండునా

నుపకారంబులు సేయు సర్దులకు నీయుర్వీజముల్ గంటిరే (10-1-850)

ఈ చెట్లు ఎవరికి అపకారం చేయవు. ఏకాంతంగా ఉంటాయి, ఎండ, చలి, వానల నుండి ప్రజలను కాపాడుతాయి. వారికవసరమైన బెరడు, గంధం, జిగురు, బూడిద, చిగుళ్లు, తేనె, పూలు, పండ్లు, నీడను ఇచ్చి ఆదుకుంటాయని వృక్షతత్వ బోధనను ఒక మిత్రునిగా చేశాడు. ఇది పురాణ ఇతిహాసాలలో కనిపించే పర్యావరణ సందేశం.

కొరవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికలో చింతచెట్టు వస్తువుగా ఆరు కంద పద్యాలు రాశాడు.

"చింతమది లేక మనుజులు చింతించిన కొలది చెవులు చేకూర్చుచుని / శ్చింతులుగా నొనరించెడు చింతకు సరిగలదే లోక చింతామణి / చింతచెట్టు స్వభావం, వైశిష్ట్యం చెప్పడమే ఇక్కడ కవి లక్ష్యం.

ఈ మహాగ్రంథాలన్నీ సంస్కృతంలో ఉండడం వల్ల సామాన్యులకు ఈ శాస్త్రాలు అందని మానిపండ్ల య్యాయి. నన్నయ్యభట్టు తన భారతానువాదానికి ఆమోదం పొందిన తరువాత సామాన్యుల కోసం తెలుగుకవులు శాస్త్ర గ్రంథాలను కూడా అను వదించడం ప్రారంభించారు. కమ్మనాడులో పావు లూరి మల్లన తొలిసారి మహావీరాచార్యుని సార సంగ్రహ గణితాన్ని తెలుగులోనికి అను వదించాడు.

వ్యవసాయ శాస్త్రం మీద సంస్కృతంలో మంచి గ్రంథలు వచ్చాయి. పరాశరుడి 'కృషి సంగ్రహ' ప్రసిద్ధ వ్యవసాయ గ్రంథం. ఇందులో ఎద్దు వాటి లక్షణాలు, గోమయాన్ని ఎరువుగా మార్చడం, నాగలి సామాగ్రి, ఏరుకట్ట సామాను, దుక్కి దున్నే పద్ధతి, విత్తనాలు చల్లడం, ఎరువులు వేయడం, పైరు కోయడం, ధాన్యం నూర్చి తూర్పారబట్టి కైలు చేయడం, పాతర్లలలో, గాదెలలో పురుగు పట్టకుండా ధాన్యం నిల్వ చేయడం, తెగుళ్ల నివారణ, మొదలైన విషయాలు ఉన్నాయి.

అటు తర్వాత కాలంలో తిరుమల భట్టారకుడు (1470-1530) కాలం, (ఇతడు అప్పకవికి పెద్ద తాత) కాలామృతము, అయ్యల భాస్కర జంట కవులు (1550-1610) రెట్టమత శాస్త్రము, కాకునూరి అప్పకవి (1610-1670) కాలా బాలార్ణవము, చరిగొండ హొన్నయ్య (1660-1720) జ్యోతిష్య రత్నాకరము గ్రంధాలను రచించారు. మిగిలిన ఎన్నోగ్రంథాలు మద్రాసు ప్రాచ్య లిఖిత భాండా గారంలో వ్రాతప్రతుల రూపంలో ఊపిరి పీలుస్తు న్నాయి. వీటన్నింటిలో దోనయామాత్యుడి 'సస్యానందము' గ్రంథానికి పూర్వం చాలా ప్రసిద్ధి ఉంది. తాత్పర్యం లేనిదే ఈ గ్రంథం అర్థం కాదు, కాబట్టే సంగ శేషాచల శాస్త్రి ఎంతో శ్రమించి తాత్పర్యాలు రాశారు. ఈ నేపథ్యంతో సస్యానందము పరిశీలిద్దాం.

'సస్యానందము'లో నాలుగు అధికరణాలున్నాయి, 232 గద్య పద్యాలు ఉన్నాయి. ఇది మూడుసార్లు అచ్చయింది. 1891, 1915, 1921 లలో

నిడదవోలు వెంకట్రావు వ్యాసం 'సస్యానందము-దోనయామాత్యుడు' 'భారతి' పత్రికలో (1946 జూన్) వెలువడినాక చాగంటి శేషయ్య ఆంధ్ర కవితరంగిణిలో కాస్త చోటు కల్పించారు. ఆపై సమగ్రాంధ్ర సాహిత్యంలో ఆరుద్ర పీట వేశారు. కానీ వీటిని సాహిత్య చరిత్రకారులు చిన్న చూపు చూశారు. ఇప్పటికి సాముద్రికం రాసిన అన్నయ్య, పశువైద్యం కర్త నారయ్య, ఆయుర్వేదార్ధ సంగ్రహం రచయిత వేదయ్య సాహిత్య చరిత్రలో చోటు దొరకని దురదృష్టవంతులు.

దోనయ్య నియోగి, పరమశివభక్తుడు. రుద్రమ్మ-మాచిరాజు తల్లిదండ్రులు. కావ్య సాహిత్యం కన్నా శాస్త్ర పాండిత్యాన్నే ఆయన అమితంగా ప్రేమించాడు. ముఖ్యంగా జ్యోతిష్యశాస్త్ర పారంగతుడయ్యాడు. నడిచే విజ్ఞాన సర్వస్వమయ్యాడు. తన వద్దకు వచ్చే పండిత పామరులకు శాస్త్ర సందేహాలను తీర్చేవాడు.

ఈ సంవత్సరం వర్షాలు పడతాయా? ఈ సంవత్సరం ఏ పంటలు వేస్తే లాభిస్తుంది? అంటూ తన వద్దకు వచ్చే రైతులకు గ్రహగతులను లెక్కించి మరీ సలహాలిచ్చేవాడు. ఆయన సస్యానందము రాసిన నాటికి శ్రీనాథుడు పుట్టలేదు. నాచన సోముడు, ఎర్రన సాహిత్యాకాశంలో సూర్యచంద్రులుగా ప్రకాశిస్తున్న కాలం.

సస్యానంద కావ్య రాత ప్రతులలో గ్రంథ రచనా కాలాన్ని చెప్పిన పద్యం ప్రకారం శాలివాహన శకం 1278 (క్రీ॥శ 1278+78=1356). తన కావ్యాన్ని శ్రీశైల మల్లికార్జునుడిని సంబోధిస్తూ చెప్పాడు. అయితే అవతారికలోని రెండవ పద్యంలో సింహాచల ప్రస్తావన ఉంది, 'నాదరమున సింహశైలమున తద్దయ వేడ్కచరింపుచున్న సుందర జలదంబు ధాత్రికి' అని. దాని అర్థం పాపాలు అనే పెద్ద పెద్ద కొరవులను అణచి, దుఃఖమనే కార్చిచ్చును చల్లార్చి, చక్రకాంతులనే మెరుపులు మెరుస్తూ ఉంటే నిత్యం ప్రేమతో సింహాచలంలో పూజలందుకొంటున్న సుందరేశ్వరు డనే మేఘము ఈ భూమికి తన కృపామృతాన్ని వర్షించుగాక-అని ఆ పద్య తాత్పర్యం. తాను రాస్తున్నది వానల శాస్త్రం గనుక స్వామిని మబ్బుతో

పోల్చడం ఔచితీ శోభితంగా ఉంది. దీన్నిబట్టి (1-34, 46; 4-24, 26) ఈ నాలుగు పద్యాలలో "వాన గురియు సిద్ధవయి పురారీ; చిత్సరోజ భృంగ; సిద్దలింగ" అని సంభోదించడాన్ని బట్టి, సిద్ధవటం శ్రీశైలానికి దక్షిణ ముఖద్వారము, కడప జిల్లాలో ఉంది. కాబట్టి అక్కడి వాడైన కావచ్చునంటున్నారు. సాహితీవేత్తలు.

'సస్యానందము'లో మేఘ నిర్ణయము, ధాతు ప్రకారము, గర్భకాలము, ద్రోణ ప్రకారము, ద్రోణ ప్రమాణము, చంద్ర యోగము, ఫల పక్షియోగము అన్న అధ్యాయాలు ఉన్నాయి. ఆషాడ లక్షణము, వాయు ప్రకారము, శ్రావణమాన గర్భము, గ్రహణోత్పాతము, మేఘ లక్షణము, శుక్రోదయాస్త లక్షణము, గ్రహచార లక్షణము, బుధోదయ లక్షణము, గ్రహయుద్ధము, గ్రహాధికార దేశములు, వర్ష ప్రశ్నోత్తరము గురు సంచారము కూడా వివరించారు. గురు సంచారం ఈ గ్రంథానికే తలమానికమైంది. గురుడు (బృహస్పతి) శుభకరుడు. సూర్య కుటుంబం లోని గ్రహాలన్నిటి కన్నా గురువు ఘన పరిణామమే హెచ్చని మన రుషులు చెప్పిన సత్యాన్ని ఖగోళ పరిశోధనలు రుజువు చేశాయి.

గురువు ఒక్కొక్క రాశిలో ప్రవేశిస్తే ఒక్కొక్క ఫలితం ఉంటుంది. గురువు మేషరాశిలో ప్రవేశిస్తే ఆ సంవత్సరం వర్షాలు బాగా కురుస్తాయి. నవధాన్యాలు పండుతాయి. వర్షం కారణంగా వ్యాధి కారక సూక్ష్మజీవులు ప్రబలి మేకలు గొర్రెలు చనిపోతాయి. గురువు వృషభరాశిలో ప్రవేశిస్తే ఆ సంవత్సరం వర్షాలు పడవు. కరవు వస్తుంది. శిశువులు పశువులు నశిస్తాయని దోనకవి వివరించాడు (సస్యానందం 4-43, 44). గురువు మిథునంలో ఉంటే ఆ సంవత్సరం పశువులకు భీతి కలుగుతుంది. వర్షాలు బాగా పడతాయి. స్త్రీలకు సంతానం కలుగుతుందని దోనయ్య చెప్పాడు. (4-45) గురువు కర్కాటకంలో ఉన్నప్పుడు, ఆ సంవత్సరం ప్రజలు తిండి లేక ఊళ్లు పట్టిపోతారని దోనయ్య వివరణ (4-46). నాలుగు లేక ఐదు గ్రహాలు గాని ఒకే రాశిలో చేరితే ఘోర యుద్ధాలు జరుగుతాయి. అందుచేత గ్రహశాంతి చేయడం మంచిదని విశదీకరించాడు (4-29, 30).

వర్షపాతాన్ని ఆధునిక శాస్త్రవేత్తలు మిల్లీమీటర్లు, సెంటీ మీటర్ల ప్రమాణంతో కొలుస్తున్నారు. కాని ప్రాచీన శాస్త్రవేత్తలు ద్రోణ ప్రమాణంతో కొలిచారు. 63 అంగుళాల ముఖ వృత్తంగల ఒక కలశాన్ని తీసుకొని ఆరు బయట వర్షంలో ఉంచాలి, వర్షం వెలిశాక అందులో నీరు 4 తూములుంటే ఒక ద్రోణం వర్షం కురిసిందని అర్థం. రెండు తూములుంటే అరద్రోణం వర్షం కురిసిందని అర్థం. (2-31).

రాబోవు సంవత్సరం ఎంత వాన కురుస్తుందో తెలుసుకోవాలంటే పుష్యమాసం పున్నమినాడు ప్రదోష సమయంలో పలిమెడు దూది నాగలికి తగిలించి ఆరు బయట పెడతారు. మరునాడు పొద్దున్నే పిండాలి. ఆ దూది నుండి ధారగా నీళ్లు కారితే వచ్చే సంవత్సరం వానలు పుష్కలంగా కురుస్తాయి. కొన్ని చుక్కలు కారితే మధ్యరకం వానలు కురుస్తాయి. మంచుకు దూది సగం కూడా తడవకపోతే వానలు కురవవు, అనావృష్టి ఏర్పడుతుందని దోనయ్య వివరణ (1-42). దీనిని తూల పరీక్ష అంటారు. చాగంటి శేషయ్య ప్రయోగాత్మకంగా చేసి దీనిలో వాస్తవ మున్నదని కనుగొన్నారు (ఆంధ్రకవి తరంగిణి 4వ సంపుటి 1-45).

'మేఘ సందేశం'లో మహాకవి కాళిదాసు 'ఆషాఢస్య ప్రథమ దివసే' అన్న శ్లోకంతో మేఘుడు కావ్యంలోకి ప్రవేశిస్తాడు. 365 రోజులలో ఆషాఢ శుద్ధ పాడ్యమి మృగశిరా నక్షత్రంతో కూడి ఉన్నప్పుడు దట్టంగా మబ్బులు పడతాయో, ఆ యేడు తొలికారు పంటలు బాగా పండుతాయని దోనయ్యకవి చెప్పాడు (సస్యా 2-45). అలాగే ఆషాడ శుద్ధ పాడ్యమి నాడు సూర్యుడు అస్తమించే కాలంలో పడమట వైపు దట్టంగా మబ్బు పడితే ఆ సంవత్సరం కరవు ఉండదని బృహస్పతి ఆచార్యుని మతమని చెప్పాడు (2-46). యక్షుడు తన కరవు దీరా సందేశం చెప్పి పంపించే మబ్బు కాబట్టి క్షేమదాయకమైన ఆషాడశుద్ధ పాధ్యమి మేఘాన్ని కాళిదాసు ప్రవేశపెట్టాడు. ఈ కవితా శిల్ప రహస్యాన్ని అర్థం చేసుకోవడానికి తోడ్పడిన దోనయకు కృతజ్ఞతలు చెప్పాలన్నారు ఆరుద్ర.

దోనయ్య గోనయ్య అయ్యాడు. పూర్తిగా కవియే మారిపోయాడు. తడక మల్ల వేంకటకృష్ణారావు గ్రంథాన్ని పరిష్కరించి (జూలై 10, 1891) మొదటి సారి ముద్రించారు (పువ్వాడ సూర్యనారాయణ బ్రదర్స్, చెన్నపురి, వర్తమాన తరంగిణి ముద్రక్షర శాలలో ముద్రణ). పరిష్కర్తకు దొరికిన ప్రాత(ప్రతిలో నాల్గవ పాదం ఇలా ఉంది.

"గోనయ్య నామధేయుడ వికుంత చరిత్ర రసైకలోలుడన్" (1-12)

నిడదవోలు వేంకటరావు 1946 జూన్‌లో భారతి పత్రికలో సస్యానందము- దోనయామాత్యుడు" అని పరిశోధనా వ్యాసం రాశారు. దాని ఆధారంగా దీనిని గోనయ్యను దోనయ్యగా మార్చారు. చాగంటి శేషయ్య కూడా నిడదవోలు వారినే సమర్థించారు.

శాలివాహన సంవత్సరాన్ని ఎనిమిది చేత గుణించి దానిని తొమ్మిది చేత భాగించినప్పుడు వచ్చే శేషాన్ని బట్టి మేఘాలను (వర్షపాతమును) నిర్ణయించాడు దోనయ్య. శేషము 1 వస్తే ఆవర్తమేఘ మనియు, 2 వస్తే సంవర్త మేఘము, 3 వస్తే పుష్కర మేఘము, 4 వస్తే ద్రోణ మేఘము, 5 వస్తే కాల మేఘము, 6 వస్తే నీలి మేఘము, 7 వస్తే కారుమేఘము, 8 వస్తే గౌనీ మేఘము, శేషము రాకుండిన తమము, మేఘమనియు మేఘమును కనిపెట్టాలని అన్నారు.

శునం వాహా శునం నర: శునం కృషతులాంగలం / శునం వరత్రా బధ్యంతాం శున మష్ట్ర ముదిఙ్గయ (ఋగ్వేదం)

(ఎద్లు సుఖముగా లాగుగాక, మనుషులు సుఖముగా పనిచేయుదురు గాక,

నాగలి సుఖముగా దున్నుగాక, ములుకోలు సుఖముగా తోలుగాక)



డా. కాశింశెట్టి సీత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

Dr. G. Suryanarayana Raju
M.S. Mch, FRCS, FUICC
Chief of Surgical Oncology
40+ Years of Experience

Dr. D. Raghunadharao
MD, DM, FRCP (London), FACP
Chief of Medical Oncology
40+ Years of Experience

Asvins Specialty Hospitals

6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.
www.asvinshospitals.com Ph: +91 94404 45775

40+ Years of Oncology Expertise
Over 7,00,000 Patients Treated
75,000 Successful Surgeries
99% Success Rate

ASVINS
Specialty Hospitals
Care•Cure•Comfort

SERVICES

SURGICAL SPECIALTIES:	MEDICAL SPECIALTIES:
Anaesthesiology	Bone Marrow Transplant
Breast Surgery	Cardiology
Bone & Soft Tissue Tumors	Chest Medicine
Gynaecology & Gynaec Oncology	Endocrinology
Head & Neck Oncology	Gastroenterology
Minimal Access Surgery	Hematology & Hemato Oncology
Neurosurgery	Internal Medicine
Plastic & Reconstructive Surgery	Intensive Care
Surgical Oncology	Medical Genetics
Thoracic Oncology	Medical Oncology
Transplant Surgery	Nephrology & Dialysis
Urology, Andrology & Endo Urology	Neurology
Vascular Surgery	Orthopaedic & Rheumatology

Book Your Consultation Now +91 9440445775

We do all types of Radical, Organ Sparing and Laparoscopic Surgeries

We Expertise in Treating All Cancers **Expert Treatment At Affordable Prices**

SCAN ME

అశ్విన్ క్యాన్సర్ కేర్, భీమవరంలో

అశ్విన్స్
స్పెషలిటీ హాస్పిటల్స్

ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్
డా॥ జి. సూర్యనారాయణ రాజు
M.S. MCh, FRCS, FUICC సర్జికల్ ఆంకాలజీ అధినేత
వ్యవస్థాపక డైరెక్టర్, అశ్విన్స్ స్పెషలిటీ హాస్పిటల్స్
మాజీ సభ్యుడు, MARB, NMC, న్యూఢిల్లీ
మాజీ సహచరుడు. రీసెర్చ్ & ప్రాజెక్ట్స్ డీన్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్
మరియు సర్జికల్ ఆంకాలజీ వ్యవస్థాపక అధిపతి, నిమ్స్

ప్రముఖ గైనో ఆంకాలజిస్ట్
డా॥ రమణి GSV
MS, OBG
కన్సల్టెంట్ గైనకాలజీ, గైనక్ ఆంకాలజీ & ప్రివెంటివ్ ఆంకాలజీ

ప్రతి నెల మొదటి ఆదివారం

ప్రముఖ హేమాటో ఆంకాలజిస్ట్
డా॥ గెంటే. విక్రమ్ కుమార్
MBBS, MD ఇమ్యునో- హెమటాలజీ మరియు రక్త మార్పిడి (JIPMER),
పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ఇన్ క్లినికల్ హెమటాలజీ (CMC వెల్లూర్)
కన్సల్టెంట్ హెమటాలజీ మరియు
హెమటో- ఆంకాలజీ

ప్రతి నెల రెండవ ఆదివారం

ఈ దిగువ లక్షణాలు కలవారు డాక్టర్ గారిని సంప్రదించగలరు.

తెల్ల బట్ట, అధిక నెలసరి, PCOS లక్షణాలు, గర్భసంచి కాన్సర్, అండాశయ కాన్సర్, అండాశయపు గడ్డలు & వీటి గడ్డలు, గర్భ సంచి కణితులు, గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ (HPV), రుతువిరతి తర్వాత సమస్యలు, దీర్ఘకాలిక దగ్గు, దగ్గేటప్పుడు రక్తం పడటం, మూత్రంలో రక్తం, ఆహారం మింగలేకపోవడం, నోటి పూతలు, మెడలో గడ్డలు, రొమ్ము లో గడ్డలు, వాంతులు, రక్తపు వాంతులు, కామెర్లు, దీర్ఘకాలిక అతిసారం, మలబద్ధకం, రక్తస్రావం, తెల్లబట్ట

బ్లడ్ కాన్సర్, అధిక రక్తస్రావం (Bleeding Problem), రక్తహీనత (Anaemia), ప్లేటిలెట్స్ కణాలు తగ్గడం, రక్త కణాలు సమస్య, రక్తం ఆధికంగా గడ్డకట్టడం, పసకలు (Jaundice), ప్లీహం పెద్దగా అవడం (Splenomegaly), బోన్ మ్యారో మార్పిడి

అభినవ్ డయగ్నోస్టిక్స్, జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు దగ్గర, భీమవరం
08816 224338

ఉదయం
గం॥ 10:30ల నుండి
గం॥ 2:00ల వరకు

లోటస్ డయగ్నోస్టిక్స్, జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు దగ్గర, భీమవరం
08816 230555

గమనిక పేషెంట్స్ తమ పాత రిపోర్టులతో సంప్రదించండి | అన్ని రకాల క్యాన్సర్ల కు చికిత్స మరియు సలహాలు ఇవ్వబడును.

అపాయింట్మెంట్ కొరకు హాస్పిటల్: 9440445775, సీత: 9618161032 అచ్చయ్య: 9398573243

గణపతిదేవుడు

9

కొద్ది సమయంలోనే కాకతీయ మెరుపువీరుల పైకి దేవగిరి సైన్యం అంచెలంచెలుగా వచ్చి పడుతోంది.

వచ్చినవారిని వచ్చినట్లుగా ఎదుర్కొని మట్టుబెడుతున్నారు మెరుపువీరులు.

సంకుల సమరం జరుగుతోంది.

మరో ప్రక్క బందీలను నిశ్శబ్దంగా వాయువేగంతో కోట అంచులకు చేర్చి అంతే వేగంతో బయటకు దింపేస్తున్నారు.

మందడి కాటయ కొందరు వీరులతో గణపతి దేవుని కోసం ప్రతి భవనాన్ని వెదుకుతున్నాడు. గణపతిని సాధారణ కారాగారం నుండి రాజ ప్రాసాదంలోకి మార్చారని.. అతని కోసమే ప్రత్యేక కారాగారం ఏర్పాటు చేశారని ముందే తెలుసు కాని, ఆ ప్రత్యేక కారాగారం ఏ భవనంలో ఉందో తెలియదు. దాని కోసమే కాటయ ప్రతి భవనం గాలిస్తున్నాడు. అతని ప్రయత్నం ఫలించడంలేదు. గణపతి రక్షణ కోసమే నియమించిన గూఢచారి నాగతిస్య ఎక్కడున్నాడో తెలియడం లేదు. అతనికి మెరుపుదాడి వార్త ముందే పంపినా ఇంతవరకు తన వద్దకు రాకపోవడంతో పళ్లు పటపట కొరుకుతూ ప్రతి భవనంలో ప్రతి గదిని పరిశీలిస్తున్న కాటయకు రానురానూ ఓపిక నశిస్తోంది.

అప్పుడే అతనికి ఓ వార్త వచ్చి చేరింది. పెళ్లి మండపం తగలబడుతోందని..

అది మన ఎత్తుగడలో భాగం కాదు కదా! ఎలా తగలబడుతోంది.. ఎవరు ఎందుకు చేసినట్లు??

* * *

కాబోయే కాకతీయ రారాజు గణపతిదేవుడు పుట్టుకతో గొప్ప మేధావి. భారత గడ్డ మీది రాజ్యాలకు కాబోయే చక్రవర్తిగా అందరూ అంచనా వేసిన రాజనీతి కోవిదుడు, కాకలుతీరిన ఖడ్గ యుద్ధవీరుడుగా పేరెన్నికగన్న కాకతీయ రుద్రదేవుని వారసునిగా.. ఆయన దత్తత తీసుకుని మరీ శిక్షణనిచ్చిన గణపతి దేవుని తాత్కాలికంగా ఆవరించిన నివురు ఏదైతే ఉందో అది పూర్తిగా తొలగిపోయింది. ముడుచుకు పడుకున్న మహానాయకుడు నిద్రలేచినట్లు.. జరుగుతున్న పరిణామాలను గమనిస్తూ కవ్వల చేయి విడువకుండా పరుగులు పెడుతూ ఆ అర్ధరాత్రి దేవగిరి కోటలో ఓ చతుష్పథం వద్ద నిలబడిపోయాడు.

చేతిలో తనను నమ్మిన ఆడది.. తను వలచిన ఓ అమాయకురాలు.. తనవంక బేలగా చూస్తూ దేవుని ప్రార్థించినట్లు తనను ప్రార్థిస్తోంది. తన చేతిలో ఆమె చెయ్యి. తన మనసులో ఆమె మనసు. అతి తక్కువ కాలంలోనే తన గుండెల్లో మహావనాలను సృష్టించి అక్కడకు లక్ష వసంత రుతువులను రప్పించి పువ్వులు పూయించి తనను ఊగించి శాసించిన ఈ అతివను వదలి.. తనను రక్షించడానికి తన వారు వచ్చారని.. గుర్తించినా ఈమెను వదలి వెళ్లిపోవడం.. 'ఓ దేవుడా అది నా వల్ల కాదు, అంటే కాదు.'

"కవ్వలా.. అటు అటు పోదాం.." పరిగెత్త బోయాడు.

కవ్వల అంది. "నన్ను.. నన్ను. నా చేయి వదలవు కదా యువరాజా..?!"

అప్పటికి ఆమె ఆ మాట అనడం వెయ్యవసారి!

చటుక్కున ఆగిపోయాడు. "నేను కాకతీయవంశ సంజాతుడను. ఇచ్చిన మాట తప్పను. ఆ పరిస్థితే వస్తే ఇదిగో ఆ మంటల్లోకి నడచుకుంటూ వెళ్లిపోతాను. నీ నామస్మరణతో మంటల బాధను తట్టుకుని మౌనంగా ఈ లోకం నుండి నిష్క్రమిస్తాను. సరేనా.."

ఆమె నివ్వెరపోయి చూస్తోంది. వడలిపోయిన లేతమొక్కకు నీటి ఊటలాంటి అతని మాటలతో వెర్రిగా మిణుకు మిణుకుమనే ఆశతో చూస్తోంది. "పద పద.. పరిగెత్తు.. పరిగెత్తు.."

ఇద్దరూ లేత కౌమారులు. అతనికి పదిహేడేళ్లు, ఆమెకు పదిహేను ఉండవచ్చు. లేత యవ్వన ఉద్వేగ వయసులో.. అది స్నేహమో.. మోహమో.. ఆవేశమో.. పెనవేసిన అనురాగమో.. జీవితాంతం కలిసి బ్రతకాలన్న ఆశయమో.. ఇద్దరిని పరుగులు పెట్టిస్తోంది.

దగ్గరగా ఎవరో సైనికుల బృందం వస్తున్నట్లు శబ్దాలు.

ఆగాడు. అతని చెయ్యి ఆమె విడువడం లేదు. పరిగెడుతూ ఆగినప్పుడల్లా కవ్వల అతని మీద తూలి పడిపోతోంది. మరుక్షణం అతని ముఖంలోకి కళ్లప్పగించి చూస్తోంది.

అంత తీవ్ర ఆపద సమయంలోనూ గణపతికి నవ్వొచ్చింది. ఈ అమ్మాయేనా ఆ రాజప్రసాదపు గదిలో తనపై లేడిలా దూకి దూకి.. రంకెలు వేసి వేసి.. బెదిరించి నువ్వూ గివ్వూ అంటూ పెత్తనం చెలాయించిన ఆమె!

ఈమేనా.. ఈ తామరతూడులా ఊగిపోతూ చెయ్యి వదలకుండా నాలుగడుగులువేసి రొప్పుతూ ప్రాణభయంతో వణికిపోతున్న ఈమె.. ఆమేనా.. వాళ్ల రాజ్యంలో వాళ్ల కోటలో వాళ్లకు శత్రువునై చేతికి చిక్కి కారాగారంలో ఉన్న బందీని తనను రక్షించమని అడగడం.. వాడు ఆ సింఘణ పెళ్లి చేసుకుంటాను అంటే ఈమె అంత కంటే మృత్యువే నయం అన్నట్లు తనను రక్షించమని.. ప్రాధేయ పడటం..

ఆ సైన్యం దగ్గరవుతోందనగా చటుక్కున ప్రక్కనున్న ఓ శిథిల భవనంలోకి దూకాడు. అంతే వేగంగా వచ్చి మీద డబ్బున పడిపోయింది. చేయి వదలలేదు.

వీళ్ల బరువుకు ఆ శిథిల భవనపు గోడలనుండి రెండు మూడు రాళ్లు రాలి క్రిందపడ్డాయి.

ఆ శబ్దానికి గుడ్లగూబల వంటి రాత్రిపిట్టలు రెక్కలు టపటపకొడుతూ పైకి లేచాయి. ఆ సవ్వడికి ఆ సైనికులు భవనాన్ని చుట్టుముట్టారు. కవ్వల గణపతిని కరుచుకుపోయింది. ఆమె వణకడంవల్ల అతని శరీరం కూడా వణుకుతోంది.

"ఎవరు లోపల?" ఓ కరుకు గొంతు అడిగింది.

మౌనం.. ఊపిరి ఆపి కళ్లు పెద్దవి చేసి చెవులు రిక్కించారు.

వెంటనే కేవ్వున కేక.. అప్పుడే మరో యాదవ సైనిక బృందం కాబోలు వచ్చి పడింది.. గుర్రాల సకిలింపులు.. గోల గోల.. కత్తుల కణకణలు,

మత్తి భానుమూర్తి

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

అరుపులు, పెడబొబ్బలు, ఆర్తనాదాలు.. పాదరక్షాల గరగరలు.. పరుగులు..

కాసేపటికి నిశ్శబ్దం.. మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ బయటకు వచ్చారిద్దరు.

ఎవ్వరూ లేరు కానీ మంటలు.. పెళ్లి మండపం దాటి మంటలు ఇతర భవనాలకు వ్యాపించాయి. ఎటు చూసినా మంటలు. భవనాల ఎత్తున మండుతున్న దేవగిరికోట. పరుగులు పెడుతున్న జనం. బాకులు, కత్తులు, బరిసెలు చేతపట్టి శత్రువులను వెదుకుతూ పరుగులు పెడుతున్న సైనికులు..

పొగ.. కళ్లను మండిస్తూ గొంతులోకి వెళ్లి దగ్గు తెప్పిస్తోంది.

దగ్గరగా ఓ వీరుల బృందం తమనే చూడటం గుర్తించాడు గణపతి. ఇంతటి ప్రాణాపాయస్థితిలో ఓ అమ్మాయి, అబ్బాయి చేతులు పుచ్చుకుని పరుగులు పెట్టడం.. వాళ్లలో ఆనక్తి కలిగించినట్లు.. అనిపించింది.

వాళ్లు శత్రువులైనా ప్రాణాపాయమే.. తనవారైనా ప్రాణాపాయమే.. తనవారైతే కవ్వలను ఇక్కడికిక్కడే నరికేస్తారు. తనను ఎత్తి కోట అవతలకు విసిరేస్తారు.

తిరిగి ఓవైపు వేగంగా పరుగు లంఘించుకున్నారు. కాస్త దూరం వెళ్లాక మరో సైనికబృందం. మంటల వెలుగులో ఇద్దరిని పరిశీలనగా చూస్తున్నారు. మళ్లీ దారి మార్చి పెరుగుపెట్టారు. మళ్లీ అదే పరిస్థితి. ఎవరో పరిశీలనగా చూస్తున్నారు తామిద్దరినీ. అప్పుడు బయట పరుగులు క్షేమం కాదని ఇద్దరికి తోచింది. దగ్గరగా వున్న భవనంలోకి పరుగు పెట్టారు.

భవనం నిండా ఏవేవో వస్తువులు.. లోపల కాపలా ఏమీలేదు.

అంతా కోటలోకి జొరబడిన శత్రు సైనికుల పైకి వెళ్లినట్లున్నారు. అనేకానేక వస్తు సముదాయంతో నిండుగా ఉన్న ఆ భవనం ఇద్దరికి బాగా నచ్చింది. పైగా మనుషులెవరూ లేరు.కాస్తో కూస్తో బయటి మంటల వెలుతురు పడుతోంది. ఇద్దరూ కూర్చోవడానికి పల్యంకాలు, పడుకోవడాని శయన తల్పాలు ఉన్నాయి. వాటిపైకి అనేకానేక పట్టు బాలీసులు, దుప్పట్లు, శాలువలు.. ఓహ్.. ఒకటేమిటి అనేకానేక దుస్తులు, ఉష్ణీషనాలు, ఉత్తరీయాలు.. ఇద్దరూ ఆ భవనంలోని విశాల మందిరాలలో అన్ని గదుల్లోకి పరుగులు పెడుతూ ఆక్కడున్న వస్తు, పరికరాలను చూసి పరవశించారు.

అప్పుడు కవ్వలకు చటుక్కున స్ఫురించింది. అది కోష్టాగారం.

"యువరాజా! ఇది కోష్టాగారం.." అంది విపులంగా చెబుతున్నట్లు.

అంతా వరికించి చూసి, ''అవును.. అవునవును.." అన్నాడు చెమట తుడుచుకుంటూ.

రాజకుటుంబీకులకు కావలసిన అన్నిరకాల వస్తువులను తెప్పించి సిద్ధపరచి వారి వారి మందిరాలకు చేరేవేసే నియోగాన్ని కొట్టారం అని.. దాని అధికారిని కొట్టారువు అంటారు. ప్రతి కోటలో ఆయన అధీనంలో ఇలాంటి కోష్టాగారాలు నాలుగైదు ఉంటాయి. అక్కడ ఇదొకటి.

"ఇది దుస్తుల కోష్టాగారం కావచ్చు" అంది పరిశీలనగా.

ఇద్దరూ ఇక్కడ కాస్త సేదతీరారు. బయటనుండి అరుపులు, పరుగులు, గుర్రాల గిట్టల శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి. మంటలు మరింత విస్తరిస్తున్నట్లు వెలుతురు చిక్కబడుతోంది కూడా.

కాని ఇద్దరికి సౌకర్యవంతమైన ఏకాంతం దొరికింది.

ఇద్దరూ ఓ విశాలమైన పల్యంకంపై దగ్గర దగ్గరగా కూర్చున్నారు.

అప్పుడే పెద్ద అరుపు. ఎవరో దగ్గర నుంచే అరిచారు.

* * *

ఎక్కే భవనం దిగే భవనంలా ఉంది మందడి కాటయ పరిస్థితి.

భవనాలన్నీ దాదాపు నిర్మానుష్యంగా ఉన్నాయి. అందరూ పెళ్లిమండపం వద్ద ఉండటంతో అడగడానికి, అడిగినా చెప్పేవాళ్లు ఒక్కరూ కనిపించడం లేదు.

బయట కారాగారాల నుండి బందీలను కోట గోడ దగ్గరున్న మంచెల వరకు తరలించే పనిని మెరుపుదళం ఆపకుండా కొనసాగిస్తోంది. అడ్డొస్తున్న దేవగిరి సైనికులపై మెరుపువీరులు నిర్దాక్షణ్యంగా విరుచుకుపడుతున్నా దేవగిరి సైనికులు కూడా దీటుగానే స్పందిస్తున్నారు. ఇరువర్గాలు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. మరోవైపు మంటలు చండ ప్రచండంగా కోట అంతా వ్యాపిస్తున్నాయి. అనుకోకుండా చాలామంది కోటలోని రాజ వంశీకులు వివాహానికి హాజరు కావడంవల్ల భవనాలు తగలబడుతున్నా ప్రాణాపాయం బహుశా లేదు. పొగ వల్ల ఉక్కిరిబిక్కిరై దగ్గుతూ జనం అటూ ఇటూ పరుగులు పెడుతున్నారు.

ఓ భవతిలోకి ప్రవేశించాడు మందడి కాటయ.. వెంట నలుగురు వీరులు.

నిర్మానుష్యం.. పెద్ద పెద్ద వరండాలు.. పొడవైన చావడులు.. నడుస్తూ ప్రక్కనున్న మందిరాలలోకి, గదులలోకి సహాయకులు వెళుతూ.. చేతులు తలలు అడ్డంగా ఊపుతూ పెదవి విరుస్తూ.. ముందు ముందుకు పోతుండగా.. ఓ నడవాలో దూరంగా మునగ దీసుకుని మోకాళ్లపై తలపెట్టి కూర్చుని ఉన్నాడో.. నిద్రపోతున్నాడో తెలియని సమాధిస్థితిలో ఓ వ్యక్తి..

చటుక్కున అప్రమత్తమై మెల్లమెల్లగా అడుగులో అడుగువేసుకుంటూ దగ్గరగా వెళుతుండగా అలికిడివిని చటుక్కున తలెత్తాడా ముడుచుకున్న మనిషి.

నాగతిస్య!!

కాటయను చూడగానే ముడుచుకున్న మనిషి చువ్వలా లేచి నిలబడి అనంతరం వంగి వినయ వందనం చేశాడు. అప్పటికే భయంతో కొంచం కంపిస్తున్నాడు నాగతిస్య.

అతనిని చూడగానే కాటయ ఆగ్రహోదగ్రుడ య్యాడు. కోపాన్ని అణచుకుని, "ఏడి.. యువరాజుల వారు??"

ఏదో చెప్పబోయాడు నాగతిస్య. మరో అడుగు వేసి గద్దించాడు కాటయ.

"వారిని నిర్బంధించిన కారాగారం ఎక్కడో.. సమాచారం పంపలేదు ఎందుచేత?" మండపంలోని మంటంతా ఆయన మాటలోకి చొరబడినట్టే ఉంది.

మాటలు తడుముకుంటున్నాడు నాగతిస్య.

"సరే. సమయం లేదు. ఏడి.. ఎక్కడ? ఆయన ఉన్నగది ఏది?"

అడుగుతూనే తలతిప్పి అన్ని వైవులా చూస్తున్నాడు.

"లే.. లేదు.. ఆయన.."

ఆదిమ మానవుని రాతి గొడ్డలి లాంటి చేయి బలంగా నాగతిస్య ముఖానికి తాకింది. మూడు ప్రదక్షిణాలు తిరిగి క్రింద పడబోయాడు. వెనుకనున్న వీరుడు చటుక్కున ముందుకొచ్చి పడకుండా పట్టుకున్నాడు. మరోదెబ్బ. ఊపిరి ఆగిపోయినట్లు బిర్రబిగదీసుకుపోయాడు నాగతిస్య.

"వెదకండి అన్ని మందిరాలు.. గదులు.. ఊ.. వేగంగా.." వెనుకనున్న వీరులు తలో గదిలోకీ వెళ్లి అంతే వేగంగా వచ్చి, "లేరు మందడి.." అన్నారు.

బాధతో విలవిలలాడుతున్న నాగతిస్యను అసహ్యంగా చూస్తూ.. అతన్ని పూచికపుల్లలా లేపి మెడ వెనుగ్గా ఓ చెయ్యి వేసి మరోచేయ్యి బిగించి పొట్ట వైపు చూస్తూ అన్నాడు.

"చెప్పు. సమయంలేదు. ఎక్కడ యువరాజు?"

చెప్పేది నచ్చకపోతే అతడు చేయబోయే పని

మళ్లీ ఫెళఫెళ ధ్వని. ఏదో పెద్ద చెట్టు దగ్గరగా.. లేదా ఇదే భవనంపై పడినట్లు.. ఆమెను అలాగే ఎత్తుకుని లోపలి గదుల్లోకి పరుగుపెట్టాడు. ఓ చోట మూలగా ఓ గవాక్షం. అందులో కూర్చుని ఆమెను అలాగే హత్తుకుని మరి కొంత తన వైపు అదుముకున్నాడు. అతని ప్రతి చర్యా ఆమెను మరింత మురిపిస్తోంది. భయపడుతున్న మనసుకు స్వాంతన కలిగిస్తోంది. కొత్త బ్రతుక్కు ఆశలు కలిగిస్తోంది. ఇప్పుడామెకు మరుక్షణం ఏమౌతుంది అనే భయం లేదు. ఈ బలిష్ట కౌగిలింత శాశ్వతమైతే చాలు. లిప్తలలోనే ఆ కౌగిలి మరింత బిగిసింది.

నాగతిస్యకు తెలుసు.

'కుక్షి భేదనం..' పొట్ట చీల్చి పేగులు బయటకు తీస్తాడు.

దబ్బున క్రిందికి జారిపోయి కాటయ కాళ్లపై పడ్డాడు. "క్షమించండి దేవరా.. తప్పు.. తప్పు నాదే. యువరాజు గణపతిదేవులవారు పెళ్లిమండపానికి వెళతానని ఆనక్తి చూపి నన్ను తీవ్రంగా ఇబ్బందిపెడితే.. నేనే పంపాను. రెండు లిప్తలలో వచ్చేస్తానని వెళ్లినవాడు.."

మాట పూర్తి కాకుండానే కాటయ కాళ్లతో తన్నిన తన్నుకు దాదాపు అంత దూరం జర్రున వెళ్లి పడి స్పృహ తప్పాడు.

కాటయ బృందం మంటల్లో తగలబడుతున్న పెళ్లిమండపంలోకి ప్రవేశించింది.

* * *

కోష్టాగారంలో లేత జంట..

ఆయాచితంగా వచ్చి పడ్డ సౌకర్యవంతమైన మరుగు.

బయట యుద్ధం.. పరుగులు అరుపులు.. కత్తులు.. గుర్రాలు.. వీటిని మించి అగ్నిదేవుని వీరాలాపాలు.. మొత్తం కోటనే చుట్టేస్తున్నాడు. ఆయన చాస్తున్న మంటల నాలికలు దగ్గరగా వచ్చి పోతున్నాయి. అయినా ఆ జంట కొంతలో కొంత ఊపిరి పీల్చుకోవడానికి.. దగ్గరగా కూర్చోవడానికి.. సమయం, ప్రదేశం దొరికినట్లు చిరుమందహాసపు కోసగాలులు ఏవో ఇద్దరి ముఖాలలో..

"ఎలా ఉన్నావో ఇదిగో ఈ దర్పణంలో దర్శించుకో.." పాత కవ్వలలా అల్లరిగా అంది కవ్వల. అప్పటికే ఆమె అద్దంలో తన ముఖాన్ని చూసుకుంటూ చమట తుడుచుకుంటూ కంచుకాన్ని సరిచేసు కుంటోంది.

గణపతి కూడా ఖాళీగా లేడు. అక్కడున్న వేలాది దుస్తులలో కవ్వలను తన అభిరుచి మేరకు ఆ చిన్న వెలుతురులోనే బట్టలు వెదకుతున్నాడు.

ఓ పచ్చని ఓణి ఆమెకు అందించాడు.

"చూడు చూడు.. ఇది నీకు బాగా నప్పుతుంది." అంటూ వెళ్లి అద్దంలో చూసుకున్నాడు. తానిప్పుడు ఉన్నది నాగతిస్య ఆహార్యంలో. మీసం, బుగ్గనున్న నల్లని పులిపిరి తొలగించుకున్నాడు. మళ్లా ఆ బట్టల్లో వెదికి ఓ పట్టు పంచెను తీసి కట్టుకున్న పంచెను తొలగించుకుని ఆ కొత్త పంచె కట్టుకోబోయాడు. ఆమెకో చిలిపి ఊహ. చిరునవ్వుతో కదిలింది.

అప్పుడు జరిగిందిది.

దగ్గరలో ఏదో భవనం పెద్ద శబ్దంతో కుప్పకూలిన శబ్దం.

భయపడి అతన్ని కరుచుకుపోయింది. బలిష్టమైన వృక్షాన్ని ఓ లేలేత తీగె అల్లుకున్నట్లు.. ఆమెను తనవైపు అదుముకున్నాడు ఆర్తిగా. ఏదో అనబోయాడు.

మళ్లీ ఫెళఫెళ ధ్వని. ఏదో పెద్ద చెట్టు దగ్గరగా.. లేదా ఇదే భవనంపై పడినట్లు.. ఆమెను అలాగే ఎత్తుకుని లోపలి గదుల్లోకి పరుగుపెట్టాడు. ఓ చోట మూలగా ఓ గవాక్షం. అందులో కూర్చుని ఆమెను అలాగే హత్తుకుని మరి కొంత తన వైవు అదుముకున్నాడు. అతని ప్రతి చర్యా ఆమెను మరింత మురిపిస్తోంది. భయపడుతున్న మనసుకు స్వాంతన కలిగిస్తోంది. కొత్త బ్రతుక్కు ఆశలు కలిగిస్తోంది. ఇప్పుడామెకు మరుక్షణం ఏమౌతుంది అనే భయం లేదు. ఈ బలిష్ట కౌగిలింత శాశ్వతమైతే చాలు.

లిప్తలలోనే ఆ కౌగిలి మరింత బిగిసింది.

అలాగే మరి కాసేపు.. ఆ గాఢ పరిష్వంగంలో.. అది కేవల స్నేహమో, ప్రేమో, కామమో, వాంచో.. కుర్రతనమో, అప్పుడే వికసిస్తున్న అనుబంధమో.. మరేదో ఆ బంధం శాశ్వతమని.. ఇద్దరూ ప్రగాఢంగా నమ్ముతున్నవేళ..

దగ్గరగా మంటలు.. భవనం వెనుక వైపుగా అంటుకుని భవనమంతా వ్యాపించినట్లు.. మొత్తంగా విపరీతమైన పొగ, దగ్గు ఆ గాఢ పరిష్వంగాన్ని



విడదీశాయి. దట్టంగా వ్యాపించిన పొగలో ఏమీ కనిపించక.. విపరీతమైన దగ్గుతో.. ఇద్దరూ విడివడి దబ్బున క్రిందికి పడిపోయారు. దగ్గు ఊపిరి సలపనివ్వడం లేదు.

దగ్గరగా ఎవరో లోపలికి వస్తూన్న చప్పుడు తెలుస్తోంది కానీ కంటికి ఏమీ కనిపించడంలేదు. మంటల వేడి తీవ్రత మరీ దగ్గర దగ్గరకు వచ్చేస్తున్నట్లు అర్ధమౌతోంది.

ఎవరో చివ్వున లాగినట్లు కవ్వల పెనుకేక వేసింది. గణపతిదేవుడు కదిలి వేగంగా చేతులు ఊపాడు. ఎవ్వరూ ఏమీ తగలలేదు.

"అమ్మో.." మళ్లీ చావుకేక వేసింది కవ్వల.

గణపతి లేచి ఏదో కాలికి తగిలి పడిపోయాడు. కవ్వల భీకరమైన అరుపులు.. ఎవరో ఆమెను నేలపై ఈడ్చుకుంటూ లాక్కుపోతున్నట్లు.. చావుకేకలు.. అయ్యా.. దేవుడో.. ఏడ్పులు.. ఆర్తనాదాలు.. మధ్య మధ్య "మమ్మల్ని వేరు చెయ్యొద్దు.."

బరబరా ఈడ్చుకుపోతున్నట్లు.. చావుకేకలు.. అరుపులు.. ఏడ్పులు.. పెడబొబ్బలు..

అలా ఆ ఆర్తనాదాలు.. లాక్కోనిపోతున్నట్లు.. కొమ్మలని గొడ్డలితో నరుకుతున్నట్లు.. వినిపిస్తోంది. దుస్తులు చింపేసినట్లు..

"దేవుడా నన్ను చంపేయ్.." కవ్వలదే ఎప్పటికీ చెవులలో మార్మోగే దయనీయ వేడుకోలు.

"ఎవడ్రా నువ్వు.. నన్ను చంపేయ్.." ఆ గొంతులోని ఆర్తి భయపెడుతోంది. అవతల చీకట్లో, కమ్మేసిన పొగలో ఎంత దారుణం జరుగుతున్నదో చెబుతోంది.

భవనమంతా మంటలు వ్యాపిస్తున్నాయి. లేచి నడవబోయి పడటం.. అక్కడక్కడే లేవడం.. పడటం.. గణపతి అశక్తునిలా.. కవ్వలపై జరుగుతున్న దారుణ హింస అర్ధమవుతోంది. కానీ అశక్తుడు. అడుగు ముందుకు వేయలేని అశక్తుడు. భవనమంతా వ్యాపించిన మంటల నుంచి తప్పుకోవడమే పెను ప్రయాసకు గురి చేస్తోంది.

మరి వినలేనట్లు చెవులు మూసుకున్నా.. మరి కాసేపు.. అలా అలా మరో కొన్ని నిమిషాలు ఆమె ఆర్తనాదాలు వినవస్తూనే ఉన్నాయి. మంటల చిటపటలు.. పెద్దపెద్ద ప్రేలుళ్ల మధ్య ఆమె ఆర్తనాదాలు మూలుగులా మారి, క్రమేపి నిలిచిపోయాయి. గుండె నిండా ఘాటు పొగ. గణపతి కొన్ని లిప్తలాగితే ప్రాణం పోతుందనిపిస్తోంది. అప్పుడే ప్రక్కనున్న గవాక్షం పెద్దశబ్దంతో పేలి పడిపోగా అక్కడ పెద్ద కంత ఏర్పడింది. చటుక్కున అటు దూకి మందిరం నుండి బయట పడ్డాడు. పెళ్లిమంటపం వెలుగులో అంతా కనిపిస్తున్నది.

వినిపించకుండా రోదిస్తూ అంతా వెదుకుతున్నాడు. కవ్వల... ఇక్కడే ఎక్కడో.. కళ్లు చిట్టించి చూస్తున్నాడు. అప్పుడే ఆమె కట్టుకున్న ఓణిముక్క గాలికి ఎగిరొచ్చి కాలికి చుట్టుకుంది. పిచ్చికేక పెట్టాడు. జీవితంలో తొలిసారి భయంతో వణికిపోతూ విహల్వంగా.. గుండె పగిలేలా ఏడుస్తున్నాడు కాకతీయ యువరాజు గణపతిదేవుడు. ఏడుస్తూనే దగ్గరగా దూరంగా నేలంతా చేతులతో తడుముతున్నాడు.

తెగిన ఓ చెయ్యి.. ఇంకా రక్తం స్రవిస్తోంది. అది సన్నగా కోమలంగా.. సందేహం లేదు. ఓ ఆడదాని చెయ్యి.. కుప్పకూలిపోయాడు అక్కడే. తనను గాఢంగా పట్టుకున్న.. తన శరీరాన్ని పెనవేసుకున్న.. రకరకాలుగా వెక్కిరింతతో తనను వేళాకోళం చేసిన ఆ చెయ్యి.. ఎవరికి అన్యాయం చేసిందీ పిచ్చిది.. అంతఃపురం తప్ప అన్యం తెలియని అసూర్యంపశ్య..

ఎవరు? ఎందుకు?.. ఖండ ఖండాలుగా నరికి చంపాల్సిన అవసరం ఏమొచ్చింది??

వణికిపోతున్నాడు. ముందుకు, ప్రక్కలకు చూస్తూ వెదకుతున్నాడు. నిప్పుల వెలుగులో. అదిగో అక్కడ కాలు. గబగబా పాక్కుంటూ వెళ్లి చూశాడు. అతని అనుమానం నిజమయ్యింది.. అది కవ్వల కాలు. వెచ్చని రక్తం కారుతున్న కాలు. మరింత దూరం చూపు సారించి చూశాడు. అదిగో అది మరో కాలు. అది మరో చెయ్యి. అదిగో సగం తెగిన శరీరం. ఖండఖండాలైన అందమైన శరీరం. ఆవలగా సగం నరికిన తల.. జుత్తున్న తల భాగం..నరికినట్లు.. అవతలగా సగం నరికిన ముఖం. ఓ కన్ను తెరచి ఉంది. తనకోసమే వేచి చూస్తున్నట్లు. ఒళ్లోకి తీసుకున్నాడు. తనివితీరా చూశాక మూసుకుంది.

స్పృహ తప్పాడు గణపతి.. పదిహేడేళ్ల లేత ప్రేమికుడు!!

(సశేషం)

జాగృతి యాప్ వినియోగంపై విన్నపం

ఏడున్నర దశాబ్దాలకు పైబడిన సుదీర్ఘ ప్రస్థానంలో సాంస్కృతిక ఔన్నత్యం, రాజకీయాలు, సామాజిక అంశాలు, వర్తమాన సమస్యలు, కళలు, సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, పర్యావరణం వంటి పలు అంశాలను చర్చించే విలువైన ఎన్నో వ్యాసాలను జాగృతి అందిస్తూ వస్తోంది. ఈ సంవత్సరం సంఘ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నాము.

ఈ సందర్భంగా పాఠకులకు మరింత చేరువయ్యేందుకు జాగృతి యాప్‌ని సిద్ధం చేశాం.

యాప్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవడానికి ప్లేస్టోర్‌లో **Jagriti Weekly** అని సర్చ్ చేయండి లేదా పక్కనున్న QR Code స్కాన్ చేయగలరు.

APP Login -ఎడమవైపు Menu మీద క్లిక్ చేసి, Login ఎంపికపై క్లిక్‌చేస్తే Login Screen కనిపిస్తుంది.

1. తెరపై కనిపించే యూజర్ నెమ్, పాస్ వర్డ్‌తో లాగిన్ కావచ్చు.
2. Login Screen కింద **Click here to** login with Phone Number పైన క్లిక్ చేసి ఫోన్ నెం. నమోదు చేస్తే, మీ మొబైల్‌కి OTP వస్తుంది. OTPతో లాగిన్ అవ్వండి.
3. మొదటిసారి Login కాగానే, Password మార్పు చేసుకోమని సందేశంతో Screen వస్తుంది. మార్చుకొని, మరలా Login అవ్వాలి.
4. Dashboard: Profile information – User Id, Name, Profile status, Start, End Date, and Receipt Amount వివరాలు కనిపిస్తాయి.
5. Profile Management : View Profile–మీ వ్యక్తిగత చిరునామా, అమౌంట్ వివరాలు చెక్ చేసుకోండి. చిరునామా మార్పు కోసం పైన ఉన్న **JAGRITI** లోగోకి పక్కనే ఉన్న Edit Profileని క్లిక్ చేయండి. పోస్టల్ అడ్రసు ఇచ్చి, పిన్‌కోడ్ టైప్ చేస్తే రాష్ట్రం, జిల్లా వివరాలు వాటంతట అవే వస్తాయి. మండలం, సబ్ పోస్ట్ ఆఫీసు, సంఘ విభాగ్, జిల్లా, ఖండ/నగరాలను మీరు ఎంపిక చేస్తే సరిపోతుంది.
6. Support ticket: మీకు ఏదైనా సమస్య ఉంటే ఇందులో నమోదు చేయండి. 24 గంటలలో మీకు కాల్ చేస్తాము.
7. మిగితా వివరాలు Subscriber Login Videoలో చూడండి.

– మేనేజర్

ఇంధన ఆసియన్

ఆగ్నేయాసియా దేశాల గ్రూపు- భారత్ (ఆసియన్-ఇండియా)ల సంయుక్త సదస్సు అక్టోబర్ 26న మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో జరిగింది. ఈ సదస్సులో ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా పాల్గొనగా, విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరయ్యారు. ఈ ఆసియన్-ఇండియా సదస్సులో పాల్గొన్న 12 ప్రధానిగా నరేంద్రమోదీ నిలిచారు. సదస్సుకు సహ అధ్యక్షత వహించిన మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం మాట్లాడుతూ భారత్- ఆసియన్ దేశాల మధ్య సంబంధాలు పరస్పర విశ్వాసం, ఉమ్మడి ప్రయోజనాలు, విలువలతో కూడిన స్నేహం ఆధారంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నరేంద్రమోదీ మాట్లాడుతూ భద్రత, ఆర్థిక సహకారం, అనుసంధానత, అభివృద్ధి అనే అంశాలు ఇరుపక్షాల ద్వైపాక్షిక సంబంధాలను ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఆసియన్ గ్రూపులో తూర్పు తైమూర్ లేదా తైమూర్ లెస్టే 11వ సభ్యదేశంగా చేరడం విశేషం. ఈ కొత్త సభ్యురాలిని సదస్సు అభినందించింది.

2026-30 మధ్య పరస్పర సహకారానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను నాయకులు ఆమోదించారు. లావోస్ రాజధాని వియంటెనేలో 2024లో జరిగిన 21వ ఆసియన్ సదస్సులో ప్రకటించిన పది సూత్రాల అజెండా ఈ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఉంది. ముఖ్యంగా పర్యాటకం, విద్య, డిజిటలైజేషన్, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలు ఈ సూత్రాల్లో భాగంగా ఉన్నాయి. 2025 సదస్సు ఆసియన్-ఇండియాల మధ్య వస్తు వాణిజ్య ఒప్పందాన్ని (ఏఐటీఐజీఏ) మరింత ఆధునికీకరించడం ద్వారా ఆర్థిక విలీనీకరణ గతివృద్ధిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. ఎందుకంటే ఈ ఒప్పందం ఈ ఏడాది డిసెంబర్‌తో ముగియనుంది.

ముఖ్యంగా ఆసియన్ దేశాలతో మనదేశ ఆర్థిక లోటు క్రమంగా పెరుగుతుండటం గమనార్హం. 2016-17లో 9.66 బిలియన్ డాలర్లున్న ఈ లోటు 2022-23 నాటికి ఏకంగా 43.57 బిలియన్ డాలర్లకు చేరుకున్న నేపథ్యంలో, భారత్ దీన్ని సరిదిద్దే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే వాణిజ్యాన్ని మరింత విస్తరించడం, అమల్లో ఉన్న సుంకాల విధానాలను మరింత సరళతరం చేయడం, నాన్-టారిఫ్ అడ్డంకులను తొలగించడం, సేవలు, పెట్టుబడి రంగాల్లో అవకాశాల సృష్టి మొదలైన అంశాలను ఏఐటీఐజీఏ సమీక్షించింది. విశేషమేంటంటే మనదేశం నిర్వహించే మొత్తం అంతర్జాతీయ వాణిజ్యంలో 11%తో ఆసియన్ దేశాలు నాలుగో స్థానంలో ఉండటం విశేషం. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ), సీమాంతర చెల్లింపుల వ్యవస్థ, ఫింటెక్ సొల్యూషన్స్ (ఆర్థిక సాంకేతిక పరిష్కారాలు) రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించాలన్న అంశానికి సదస్సులో జరిగిన చర్చలు గట్టి ప్రాధాన్యతనిచ్చాయి. ఆసియన్ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను మరింత ఆధునికీకరించే క్రమంలో మనదేశంలో అమల్లో ఉన్న యుపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేజ్) చెల్లింపుల వ్యవస్థపై మరింత ఆసక్తి కనబరచాయి. భవిష్యత్తులో డిజిటలీకరణను మరింత విస్తరించేందుకు వీలుగా 2024 సదస్సులో ఆసియన్-ఇండియా ఫండ్‌ను ఏర్పాటు చేయడం గమనార్హం. కృత్రిమమేధ, సరఫరా శృంఖలాల నిర్వహణకు బ్లాక్‌చైన్ టెక్నాలజీ, డిజిటల్ హెల్త్ ప్లాట్‌ఫామ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచుకునేందుకు వీలుగా ఇరుపక్షాల మధ్య చర్చలు జరిగాయి. ఇండియా-మయన్మార్-థాయ్‌లాండ్ త్రైపాక్షిక హైవే, కలాదాన్ మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థలకు సంబంధించిన ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయాలని కూడా నేతలు నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు మన ఈశాన్య రాష్ట్రాలకు ఆగ్నేయాసియాదేశాలతో సీమాంతర వాణిజ్య నిర్వహణ మరింత విస్తరించ గలదు. ఆవిధంగా సరిహద్దు ప్రాంతాలు ఆర్థిక నడవాలుగా రూపొం దుతాయి. ఈ త్రైపాక్షిక హైవేను ఆగ్నేయాసియా దేశాలకు విస్తరించే అవకాశాలను కూడా ఆసియన్-ఇండియా సదస్సు పరిశీలించింది. "కనెక్టింగ్ ది కనెక్టివిటీస్" (సంధాయకతలను అనుసంధానించడం) అనే వ్యూహం కింద, "ఆసియన్ మాస్టర్ ప్లాన్ ఆన్ ఆసియన్ కనెక్టివిటీ-2025"తో ఈ త్రైపాక్షిక హైవేను అనుసంధానించే అవకాశాలపై చర్చలు జరిగాయి. భౌతిక అనుసంధానతతో పాటు, డిజిటల్ కనెక్టివిటీపై కూడా ఈ సదస్సులో చర్చలు జరిగాయి.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

బ్రాండ్‌బ్యాండ్ నెట్‌వర్క్‌లు, జలాంతర్గాముల కేబుల్ వ్యవస్థలు, ఉపగ్రహ కమ్యూనికేషన్ వంటి అనుసంధానతలపై కూడా సదస్సు చర్చించింది. అంతేకాదు మొట్టమొదటి ఆసియన్-ఇండియా ట్రాక్-1 సైబర్ విధాన చర్చలు, మౌలిక సదుపాయాలకు పొంచి ఉన్న సైబర్ ప్రమాదాలను ఎదుర్కొనేందుకు అవసరమైన ఛానల్స్ ఏర్పాటుపై కూడా ఇరు పక్షాలు చర్చించాయి.

తీవ్ర ఒత్తిడిలో ఆసియన్ దేశాలు

ప్రస్తుతం ఆగ్నేయసియా దేశాలు ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న పోటీ నేపథ్యంలో తీవ్ర వత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఒకవైపు అమెరికా నుంచి, మరోవైపు చైనాల నుంచి వత్తిళ్లు పెరిగిపోవడంతో, తమ ఆర్థిక స్వాతంత్ర్యం పెను ప్రమాదంలో పడిందన్న భావన ఆసియన్ దేశాల్లో గట్టిగా నాటుకుపోయింది. సరిగ్గా ఈ పరిస్థితుల్లో భారత్ రంగ ప్రవేశం వీటికి ఊరట కలిగించే అంశం. ఎందుకంటే ఒకరి వ్యవహారాల్లో మరొకరు కల్పించుకోకుండా, పరస్పర గౌరవం తో కొనసాగే భారత్‌తో సహకారం ఆసియన్ దేశాలకు పెద్ద ఊరట కలిగిస్తోంది. ఆసియన్ ప్రాంతీయ వేదిక (ఏఆర్ఎఫ్), ఆసియన్ రక్షణ మంత్రుల సమావేశం ప్లస్ (ఏడీఎంఎం-ప్లస్), తూర్పు ఆసియా సదస్సు (ఈఏఎస్) వంటి ఆసియన్ దేశాల నిర్వహణలో కొనసాగే విభాగాల్లో కూడా భారత్ పాల్గొనడం ప్రాంతీయ ఫ్రేమ్‌వర్క్‌లో సంస్థాగత నిబద్ధతను వెల్లడిస్తోంది.

స్వేచ్ఛా వాణిజ్యం, సరిహద్దు వివాదాలు, దక్షిణ చైనా సముద్రంలో చైనా అనుసరిస్తున్న దుందుడుకు

భద్రతకు దేశాల స్నేహం కీలకం

వైఖరి ఆసియన్ దేశాలతో పాటు భారత్‌ను ఆందోళనకు గురిచేస్తున్న మాట వాస్తవం. ఈ నేపథ్యంలో వ్యూహాత్మక సముద్ర సహకారంపై ఇరు పక్షాలు దృష్టి పెట్టాయి. 2026ను ఆసియన్-ఇండియా సముద్ర సహకార సంవత్సరంగా ప్రకటించడం ఇందులో భాగమే! ఈ దేశాల నేవీల మధ్య పరస్పర అంతర నిర్వహణ, పైరసీ నిరోధక కార్యకలాపాలు, తనిఖీలు, సహాయ కార్యక్రమాలు, సముద్ర సైబర్ దాడులు, చట్ట విరుద్ధంగా చేపలు పట్టడాన్ని నిరోధించడం వంటి అంశాల్లో ఈ దేశాలు పరస్పరం సహకరించుకుంటాయి. ఈ నేపథ్యంలో ఆసియా-ఇండియా రక్షణ మంత్రుల రెండో సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.

ఇండో-పసిఫిక్‌కు ముఖద్వారం

ఆసియన్-ఇండియా భాగస్వామ్యం ప్రధానంగా ద్వైపాక్షికమైంది. ఇది భవిష్యత్తులో ఇండో-పసిఫిక్ సంబంధాలను మరింత బలీయంగా నిర్మించేందుకు దోహదం చేయగలదు. భారత్ పరంగా చూస్తే తాను అనుసరిస్తున్న యాక్ట్ ఈస్ట్ పాలసీ కింద, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో కీలక పాత్ర పోషించడానికి, ఈ ఆసియన్ దేశాలను ఒక ముఖద్వారంగా పరిగణిస్తోంది. ఎందుకంటే మలక్కా జలసంధి వంటి కీలకమైన వాణిజ్య రవాణా మార్గాలు ఆసియన్ దేశాల నియంత్రణలోనే కొనసాగుతున్నాయి. ఈ మలక్కా జలసంధి ద్వారానే మనదేశానికి చెందిన 80 శాతం ఇంధన రవాణా జరుగుతోంది. అందువల్ల మన ఇంధన భద్రత రీత్యా ఆసియన్ దేశాలతో స్నేహ సహకారాలు చాలా కీలకం! ఆసియన్ దేశాల పరంగా చూస్తే ప్రస్తుతం అవి చైనా-అమెరికా వాణిజ్య విభేదాల ఉచ్చులో చిక్కుకొని విలవిలలాడుతున్నాయి. ఇప్పుడు భారత్ ప్రజాస్వామ్య బద్ధమైన సంతులనంతో వాటికి స్వాంతన కలిగిస్తోంది. ముఖ్యంగా చైనా, అమెరికాలు వాణిజ్యం పేరుతో ఆసియన్ దేశాలను తమ గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నాయి. కానీ భారత్ మాత్రం ఆసియన్ దేశాలకు ప్రాధాన్యం కల్పించే రీతిలో వాణిజ్యం కొనసాగాలన్న విధానాన్ని అనుసరిస్తుండటం వీటికి ఆనందం కలిగించే అంశం. అంటే ప్రాంతీయ కార్యకలాపాలన్నీ ఆసియన్ దేశాల నియంత్రణలోనే జరగాలన్నది భారత్ విధానం. ఆ విధంగా ఆసియన్ దేశాల వ్యూహాత్మక స్వాతంత్ర్య పరిరక్షకురాలిగా భారత్ ఒక వెలకట్టలేని భాగస్వామిగా రూపొందింది. భారత్ మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, సమృద్ధ యువశక్తితో

పెట్టుబడులకు గొప్ప అవకాశంగా ఆసియన్ దేశాలకు కనిపిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న ఇండియాలో ఇప్పటివరకు అనుసరిస్తున్న చైనా కేంద్రిత వాణిజ్య విధానాలపై ఆధారపడే తమ సరఫరా శృంఖలాలను భారత్ వైపునకు మరల్చేందుకు ఆసియా దేశాలకు భారత్ ఒక అవకాశంగా రూపొందిందనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. యాక్ట్ ఈస్ట్ పాలసీ కింద భారత్ అందిస్తున్న సహకారానికి ఆసియన్ దేశాల అధినేతలు భారత్‌కు కృతజ్ఞతలు తెలపడం విశేషం.

ఆసియన్ దేశాలకు భారత్ సహకారం

ఆసియన్ పవర్ గ్రిడ్ ఇనిషియేటివ్‌లో భాగంగా 400 మంది ఆసియన్ దేశాల వృత్తి నిపుణులకు భారత్ శిక్షణ ఇస్తుంది. కొత్తగా సభ్యురాలైన తైమూర్ లెస్టే (ఈస్ట్ తైమూర్) దేశానికి తక్షణం ఉపయోగపడే ప్రాజెక్టు(క్యుఐపీ)లను మనదేశం అందుబాటులోకి తెస్తుంది. నలందా విశ్వవిద్యాలయంలో ఆగ్నేయాసియా దేశాల అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. ముఖ్యంగా ప్రాంతీయ నిపుణులను తయారు చేయడం దీని లక్ష్యం. గుజరాత్ లోని లోథాల్‌లో "ఈస్ట్ ఆసియా సమ్మిట్ మారిటైమ్ హెరిటేజ్ ఫెస్టివల్" ను మనదేశం నిర్వహిస్తుంది. దీంతో పాటు సముద్ర భద్రతపై పరస్పర సహకారానికి సంబంధించిన సదస్సును కూడా మనదేశం నిర్వహిస్తుంది.

11 సభ్యదేశాలు

ఆసియన్ దేశాల్లో ప్రస్తుతం 11 దేశాలు సభ్యులుగా వున్నాయి. బ్రూనై, కంబోడియా, ఇండొనేసియా, లావోస్, మలేసియా, మయన్మార్, ఫిలిప్పైన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాంలతో పాటు తాజాగా ఈస్ట్ తైమూర్ లేదా తైమూర్ లెస్టే ఇందులో సభ్యురాలిగా చేరింది. నిజానికి విస్తరిస్తున్న కమ్యూనిజాన్ని అడ్డుకునేందుకు వీలుగా ఐదు ఆసియన్ దేశాలు ఒక గ్రూపుగా 1967లో ఏర్పడ్డాయి. ప్రపంచ దేశాలతో ఆసియన్ దేశాల వాణిజ్యం 25 నుంచి 30శాతం వరకు వుంటోంది. అంటే యూరోపియన్ యూనియన్ దేశాల నిర్వహించే వాణిజ్యం తర్వాతి స్థానం వీటిదే! భారత్‌కు ఎంతో కీలకంగా ఉన్న ఈ దేశాలకు చైనా పెద్ద తలనొప్పిగా మారింది. ముఖ్యంగా ఈ దేశాల సముద్ర జలాలు కూడా తమవేనంటూ దుందుడుకుగా వాదిస్తున్న చైనా ఈ దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. ప్రస్తుతం అంతర్జాతీయ వాణిజ్య కేంద్రంగా ఇండో-పసిఫిక్ ప్రాంతం రూపొందడంతో, ఇదే ప్రాంతానికి చెందిన ఆసియన్ దేశాలకు ఒక్కసారిగా ప్రాధాన్యత పెరిగిపోయింది. మనదేశం విషయానికి వస్తే 40 నుంచి 50శాతం వాణిజ్యం ఈ ప్రాంతం గుండానే జరుగుతుంది. ఆసియన్ దేశాలు బలీయమైన ఆర్థిక వ్యవస్థలుగా రూపొందుతుండటంతో, ఇక్కడి మార్కెట్ ప్రపంచ దేశాలను ఆకర్షిస్తోంది. ఆసియన్ దేశాలన్నీ అంతర్జాతీయ వేదికలపై ఒకే వాణిని వినిపిస్తుండటంతో వీటి ప్రాధాన్యత మరింతగా పెరిగింది.

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

మనదేశం 2009లో ఆసియన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చేసుకుంది. కానీ దీనివల్ల మనకు పెద్దగా లాభించడంలేదు. అదీకాకుండా చైనా వస్తువులు మనదేశంలోకి ప్రవేశించడానికి ఈ ఒప్పందం దోహదం చేస్తోంది. మనదేశం ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం (ఆర్‌సీఈపీ)లో చేరడానికి ఇదే ప్రధాన కారణం. ఆర్‌సీఈపీలో ఆస్ట్రేలియా, జపాన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా, ఆసియన్ దేశాలు భాగస్వాములు. పాకిస్తాన్ చైనా సహాయంతో ఈ గ్రూపు దేశాలతో సహకారం పెంపొందించుకోకుండా చూడటం ప్రస్తుతం భారత్ ముందున్న ప్రధాన సమస్య! అందువల్ల మనదేశం ఈ దేశాలతో వాణిజ్యం, తయారీ, సేవ, ఆర్థిక సాంకేతిక సహకారం వంటి రంగాల్లో నిరంతరం సంబంధాలు కొనసాగించాల్సిందే. భారత్‌కు తనకున్న సానుకూలతలను వినియోగించుకుంటూ క్రమంగా బలమైన నాయకత్వ స్థాయికి ఎదగడమే లక్ష్యం కావాలి. ★

ప్రత్యేక వ్యాసం

ప్రపంచంలోని అనేక ప్రాచీన మతాలు, సంస్కృతులు విదేశీ దండయాత్రల్లో తుడిచిపెట్టుకుపోయాయి. భారతదేశం మీద కూడా ఎన్నో దండయాత్రలు జరిగాయి. విదేశీ మతస్తులు మన ధర్మాన్ని నిర్మూలించేందుకు కుట్రలు, కుతంత్రాలు సాగించారు. హత్యలు, బెదిరింపులు, ఆలయాల ధ్వంసం, అత్యాచారాలు, ప్రలోభాలకు గురి చేసినా హైందవ ధర్మాన్ని ఏమీ చేయలేకపోయారు. ఎందరో యోధులు మన ధర్మ రక్షణ కోసం అమరులయ్యారు. ఈ కోవలోనిదే సిక్కుల గురుపరంపర. వీరిలో గురు తేగ్ బహదూర్ ఆత్మ బలిదానం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. నవంబర్ 11, 1675న ఆ మహనీయుని బలిదాన దినం.

హిందూ ధర్మరక్షణ

మొఘలాయిల కాలంలో హిందువుల మీద దౌర్జన్యాలు పెరిగిపోయాయి. అదే సమయంలో హిందూత్వం అనైక్యతతో కొట్టుమిట్టాడుతోంది. ఈ క్రమంలో సమాజాన్ని సంఘటితం చేసి మన ధర్మాన్ని, దేశాన్ని రక్షించేందుకు ముందుకొచ్చారు గురు గోవింద్ సింగ్. 1699లో బైసాఖీ రోజున 'ఖల్సా పంథ్'ను ప్రారంభించారు. సిక్కు ధర్మంగా రూపుదిద్దుకున్న ఈ గురు పరంపరలో 6వ గురువు హరగోవింద్ సింగ్. ఆయన చిన్న కుమారుడే తేగ్ బహదూర్. అమృత్‌సర్‌లో ఏప్రిల్ 18, 1621న (వైశాఖ కృష్ణ పంచమి) జన్మించారు. తేగ్ బహదూర్ అంటే 'కత్తిని పట్టుకునే అత్యుత్తమ వ్యక్తి' అని అర్థం. చిన్న వయసులోనే ఎక్కువగా ఏకాంతంలో ధ్యానంలో గడిపేవారు. విలువిద్య, కత్తిసాము, గుర్రపుస్వారీలతో పాటు గురుముఖి, హిందీ, సంస్కృతం భాషలపై పట్టుసాధించారు. తేగ్ బహదూర్‌లో మొదటి నుంచి నిస్వార్థ సేవ, సత్యనిష్ఠ, త్యాగభావన, నిర్భయత్వం ఉండేవి. తన కుమారుడు గొప్ప ఆధ్యాత్మిక వేత్త అవుతారని తండ్రి హరగోవింద్ సింగ్ చెబుతుండేవారు.

తేగ్ బహదూర్ సింగ్‌కు గురుపీఠం అంత తేలికగా దక్కలేదు. 8వ గురువు హరికిషన్ సింగ్ అవసాన దశలో ఉన్నప్పుడు తదుపరి గురువు అమృత్‌సర్‌లోనే ఉన్నారని చెప్పారు. అయితే ఈ పీఠంపై 22 మంది ఆశలు పెట్టుకున్నారు. సరిగ్గా అదే సమయంలో మాఖన్ షా అనే వ్యాపారి నౌక తుపానులో చిక్కుకుంది. ఈ గండం నుంచి గట్టెక్కితే 500 బంగారు నాణేలను గురువుకు సమర్పిస్తానని మొక్కుకున్నారు. ఈయితే 22 మందిలో అసలు గురువును గుర్తించడం ఎలా అని ఆలోచిస్తే ఒక ఉపాయం తట్టింది. వీరందరికి తలా రెండు నాణేలు సమర్పించగా సంతోషంగా తీసుకున్నారు. ఆ తర్వాత తేగ్ బహదూర్ దగ్గరకు వెళ్లి 2 నాణేలు ఇచ్చాడు. ఆయన నవ్వుతూ నువ్వు మొక్కుకున్నది 500 బంగారు నాణేలు కదా అన్నాడు. మాఖన్‌షా ఎంతో సంతోషించి 500 నాణేలు సమర్పించడంతో పాటు ఈ విషయాన్ని అందరికీ చెప్పాడు. అందరి ఆమోదంతో 9వ గురువుగా పీఠాన్ని అధిష్టించారు

మాయలు, అద్భుతాలకు వ్యతిరేకం

గురు తేగ్ బహదూర్ మొదటి గురువు చూపిన ధర్మ మార్గాన్ని ప్రచారం చేసేందుకు ఉత్తర భారతదేశమంతటా తిరిగారు. తేగ్ బహదూర్ మిగతా ఆధ్యాత్మికవేత్తల్లా అద్భుతాలు, మాయలు ప్రదర్శించేందుకు వ్యతిరేకం. ఆధ్యాత్మిక శక్తిని ఇందు కోసం దుర్వినియోగం చేయొద్దని చెబుతూ ఉండేవారు. ఆయన వ్యక్తిత్వం, సాధన, తపస్సు, త్యాగాలకు ప్రతీకగా నిలిస్తే.. కర్తృత్వం శారీరక, మానసిక శౌర్యానికి గుర్తుగా నిలచింది. నకారాత్మక ఆలోచనలు అదుపుచేయగలిగితేనే ధర్మ మార్గంలో పయనించగలుగుతారు. ఎలాంటి చింత, భయం లేకుండా ధర్మ మార్గంలో పయనించే సమాజాన్ని నిర్మించాలని గురు తేగ్‌బహదూర్ భావించారు. ఆయన అటు తన కుటుంబం, ఇటు సమాజంలో సంస్కారాలను, విలువలను పెంపొందించారు. ధర్మం కోసం ప్రాణాలు సైతం త్యాగం చేశారు. విపత్కర పరిస్థితిలో కూడా నమ్మకాన్ని కోల్పోలేదు. ఆయన చేసిన కార్యం వల్ల దేశ ప్రజానీకంలో ధైర్యం పెరిగింది. ఆయన ఇచ్చిన సందేశం భారతీయ సంస్కృతి, తత్వచింతన, ఆధ్యాత్మికతల మేలు కలయిక. సృజన, సమరసతల తోడుగా మానసిక వికారాలపై విజయం సాధించడం కోసం సాధన చేయాలని గురు తేగ్ బహదూర్ ఉపదేశించారు.

గురు తేగ్ బహదూర్ దగ్గరకు వచ్చిన ఓ స్త్రీ అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమారుడిని స్పర్శతో నయం చేయాలని కోరింది. పిల్లవాడిని నాలుగు రోజుల తర్వాత తీసుకురమ్మని ఆయన చెప్పారు. నాలుగు రోజుల ఆ స్త్రీ తన కుమారుడిని తీసుకొచ్చినప్పుడు బెల్లం తిననివ్వొద్దని సూచించారు. తేగ్ బహదూర్ చెప్పిన ప్రకారమే ఆచరించగా ఆ బాలుడు పూర్తిగా కోలుకున్నాడు. ఆ తర్వాత ఆ మహిళ గురు దర్శనానికి వచ్చింది. బెల్లం తినవద్దని చెప్పడానికి నాలుగు రోజులు సమయం ఎందుకు తీసుకున్నారని అడిగింది. ఈ నాలుగు రోజులు తాను బెల్లం తినడం మానేసేందుకు సాధన చేశానని తెలిపారు. ఒకరికి చెప్పే ముందు నేను ఆచరించాలి కదా అని సమాధానం ఇచ్చారు. ఈ సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు తేగ్ బహదూర్.

హిందువులపై చిత్ర హింసలు

అవి మొఘలాయి చక్రవర్తి ఔరంగజేబు పాలిస్తున్న రోజులు. భారతదేశం మీద దండయాత్రకు వచ్చిన



కోసం ఆత్మబలిదానం

మహ్మద్ గజనీ కాలం నుంచి ప్రతీ ఇస్లాం పాలకుడూ హిందువుల శ్రద్ధా కేంద్రాలను ధ్వంసం చేసి సంపదను దోచుకుంటూ వచ్చారు. బాబర్ అయోధ్య రామజన్మభూమి మందిరాన్ని పడగొడితే, ఔరంగజేబు కాశీలో విశ్వనాథ మందిరాన్ని, మథురలో శ్రీకృష్ణ జన్మభూమి మందిరాన్ని ధ్వంసం చేయించాడు. అక్కడ మసీదులు కట్టించాడు. హిందువుల పండుగల మీద నియంత్రణలు విధించి, తీర్థయాత్రల మీద జిజియా పన్ను విధించాడు. హిందువులు మతం మారి ఇస్లాం స్వీకరించాలంటూ చిత్ర హింసలు పెట్టేవారు.

మొఘలాయిలను ఎదిరించే సామర్థ్యం కోల్పోయిన రాజపుత్రులు విధిలేని పరిస్థితుల్లో చక్రవర్తితో సంధి కుదుర్చుకున్నారు. తమ కుమార్తెలను సమర్పించుకొని సామంతులుగా మారిపోయారు. తమ స్వార్థం కోసం ప్రజల మొర అలకించి ధర్మరక్షణ చేసేందుకు ముందుకు రాలేకపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో హిందువులంతా గురు తేగ్ బహదూర్ తమను కాపాడతారని ఎంతో ఆశతో ఎదురు చూశారు.

భారత్‌ను పూర్తి ఇస్లామీకరణ చేయాలని ఔరంగజేబు భావించాడు. హిందూ సమాజంలో పౌరోహిత్యం చేసే బ్రాహ్మణులు ఎంతో కీలకం. వీరిని మతం మారిస్తే మిగతా వారిని లాగేయడం సులభం అని ఔరంగజేబు భావించారు. ఆయన దృష్టి కశ్మీర్ పండితుల మీద పడింది. మొగలాయిల అకృత్యాలు, అత్యాచారాలు భరించలేక వారు గురు తేగ్ బహదూర్ దగ్గరకు వచ్చారు. తమ గోడు చెప్పుకున్నారు. వారు చెప్పినది విన్న తరువాత ఆయన ఆలోచనలో పడ్డారు. కశ్మీరే కాకుండా దేశమంతా ఇదే పరిస్థితి ఉంది. దీన్ని అడ్డుకోవాలంటే ఒక్కటే మార్గం. ఎవరో ఒక మహాపురుషుడు దేశం, ధర్మం కోసం ఆత్మబలిదానం చేయాలి. అలాంటి బలిదానం వల్ల కలిగే ప్రజా చైతన్యం వల్ల మొగలాయిలు భయపడతారు. కానీ అలా బలిదానం ఎవరు చేస్తారు? ఈ ప్రశ్నకు సమాధానం తేగ్ బహదూర్ పుత్రుడు గోవింద్ రాయ్ (తరువాత కాలంలో 10వ గురువుగా గురుగోవింద్ సింగ్ పేరుతో ప్రసిద్ధి) చెప్పారు. మీకంటే మహాపురుషుడు ఎవరున్నారు? అని తండ్రితో అన్నారు. కొడుకు ధైర్యాన్ని మెచ్చుకొని దీన్ని ఒక కర్తవ్యంగా తీసుకున్నారు.

ఆత్మబలిదానానికి సిద్ధం

గురు తేగ్ బహదూర్ కశ్మీరీ పండితులను పిలిచారు. 'తేగ్ బహదూర్ మతం మారితే మేమూ మారేందుకు సిద్ధమని ఔరంగజేబుతో చెప్పండి' అని వారికి సూచించారు. తేగ్ బహదూర్ ఔరంగజేబుకు లొంగరని వారికి తెలుసు. అందుకే వారు సంతోషంగా ఈ విషయాన్ని ఔరంగజేబుకు చేరవేశారు. సందేశం అందుకున్న మొఘలాయి చక్రవర్తి తేగ్ బహదూర్‌ను తీసుకురమ్మని ఇద్దరు సర్దారులను పంపాడు. తేగ్ బహదూర్ వారితో ఢిల్లీకి బయలు దేరారు. ఆయన వెంట ఐదుగురు శిష్యులు భాయి మతిదాస్, భాయి గురుదిత్త, భాయి ఊదా. భాయి చీమా, భాయి దియాలా కూడా బయలు దేరారు. మార్గమధ్యలో తనను కలిసిన ప్రజలకు ధైర్యం చెబుతూ ముందుకు సాగారు. ఆగ్రా సమీపానికి రాగానే మొఘలాయి సైనికులు గురు తేగ్ బహదూర్‌ను బోనులో బంధించారు. ఢిల్లీ తీసుకెళ్లి ఔరంగజేబు ముందు ప్రవేశపెట్టారు.

ఔరంగజేబు తన ముందు అద్భుతాలను ప్రదర్శించాలని గురు తేగ్ బహదూర్‌ను ఆదేశించారు. అద్భుతాల కారణంగా అహంకారం పెరుగుతుందని, భగవంతుడు ఇచ్చిన శక్తిని వృథా చేయొద్దని ఆయన సమాధానం ఇచ్చారు. ఇస్లాంకన్నా గొప్పమతం మరొకటి లేదని, దాన్ని స్వీకరించాలని ఔరంగజేబు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇస్లాంలోకి వస్తే మతగురువును చేస్తామని, భోగభాగ్యాలకు లోటు ఉండదని ఆశపెట్టారు. ఆయన మాటలను తేగ్ బహదూర్ ఏ మాత్రం పట్టించుకోలేదు. మతం మారకుంటే చిత్రహింసలు పెట్టి వధిస్తానని బెదిరించారు. ఎంత బలవంతం చేసినా తాను మారే ప్రసక్తి లేదని తేగ్ బహదూర్ ఔరంగజేబుకు తేల్చి చెప్పారు. ఆగ్రహించిన మొఘలాయి చక్రవర్తి తన క్రూరత్వాన్ని చూపించాడు. సైనికులు ఒక శిష్యుడైన భాయి మతిదాస్‌ను రంపంతో నిలువునా చీల్చారు.

శిష్యుడు భాయి దియాలాను సలసల కాగే నూనెలో వేశారు. మరో శిష్యుడ్ని పత్తిలో మూటకట్టి దానికి నిప్పు పెట్టారు. ఈ క్రూర, అమానుష చర్యలు చూసి గురు తేగ్ బహదూర్ భయపడతారని వాళ్లు అనుకున్నారు. అన్యాయం, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడటమే ధర్మమని గురు తేగ్ బహదూర్ భావించారు. అందుకే ఆయన చలించలేదు. బోనులో ఉన్నా ఆయన బుద్ధి, మనస్సు, ఆత్మ బందీ కాకుండా నిశ్చయంతో ఉన్నారు.

తన ఒత్తిడి ఏమాత్రం ఫలించకపోవడంతో ఔరంగజేబులో క్రూరత్వం మరింత విజృంభించింది. తేగ్ బహదూర్ శిరస్సు ఖండించాలని సైనికులను ఆదేశించారు. అశాశ్వతమైన దేహాన్ని వదిలేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. తన జపం పూర్తికాగానే చేయాల్సిన పని చేసుకోమని ధీమాగా తలారీకి చెప్పారు. జపం పూర్తి కాగానే తేగ్ బహదూర్ తల తెగిపోయింది. నవంబర్ 11, 1675న ఢిల్లీలోని చాందినీ చౌక్‌లో గురు తేగ్ బహదూర్ బలిదాన మయ్యారు. గురువు అమరుడైపోయినా తేగ్ బహదూర్ శిష్యులు ధైర్యం కోల్పోలేదు. ఆయన తలను ఆనందపూర్ తీసుకెళ్లారు. మిగతా శరీరాన్ని ఓ శిష్యుడు మొఘలాయిల కంట పడకుండా తన ఇంటికి తీసుకెళ్లాడు. ఇంటికే నిప్పు పెట్టి అంతిమ సంస్కారం నిర్వహించారు. ఆ ప్రదేశంలో ఇప్పుడు రకాబ్ గంజ్ గురుద్వారా నిర్మించారు. తేగ్ బహదూర్ ఆత్మబలిదానం తర్వాత దేశమంతటా ఒక చైతన్యం వచ్చింది. ప్రతీకారం కోసం జాట్ వీరులు సిద్ధమయ్యారు. పదవ గురువుగా తేగ్ బహదూర్ పుత్రుడు గురు గోవింద్ సింగ్ పీఠాన్ని అధిష్టించారు.

ధర్మ రక్షణ కోసం గురు తేగ్ బహదూర్ ఆత్మ బలిదానం అపురూపమైనది. ఆయన మనకు శౌర్యం, త్యాగం, సంయమనాలను బోధించారు. అధర్మాన్ని ఎదిరించడం, నైతిక విలువల పట్ల నిష్ఠ, మానవతను మనకు చూపించారు. ఈ మార్గాన్ని అనుసరించడమే గురు తేగ్ బహదూర్‌కు మనం అర్పించే నిజమైన శ్రద్ధాంజలి.

క్రాంతిదేవ్ మిత్ర
సీనియర్ జర్నలిస్ట్

ప్రైవేట్ విద్యా సంస్థలు 'బకాయిల' పోరుబాట

తెలంగాణలో ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలు పోరుబాట పట్టాయి. ప్రభుత్వం వైఖరిని చూసీ చూసీ, హామీల ఉల్లంఘనలతో విసిగి వేసారి విద్యాసంస్థల చివరకు నిరవధిక బంద్‌కు పూనుకున్నాయి. ఈనెల 3వ తేదీ నుంచి కళాశాలల్లో బోధనా కార్యకలాపాలు నిలిపివేశాయి. డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ సహా రాష్ట్రంలోని అన్ని వృత్తి విద్య కాలేజీలు సమ్మెలో పాల్గొంటున్నాయి. స్వయంగా ఆయా కాలేజీల యాజమాన్యాలే సమ్మెకు సై అనడంతో రాష్ట్రంలోని 1840 కాలేజీలు బంద్ అయ్యాయి. ఫలితంగా సుమారు 35లక్షలకు పైగా విద్యార్థులపై ఈ సమ్మె ప్రభావం పడుతోంది.

గడిచిన నాలుగు సంవత్సరాల నుంచి పేరుకుపోయిన విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సంఘాల సమాఖ్య గత రెండు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. ఆ సమాఖ్య తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వం వద్ద ఉన్నత విద్యకు సంబంధించి మొత్తం రూ.9 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఈ నేపథ్యంలో విడతల వారీగా పలుమార్లు కాలేజీల యాజమాన్యాలు, ప్రభుత్వం మధ్య చర్చలు కూడా జరిగాయి. ఈ ఏడాది దీపావళిలోగా రూ.1,200 కోట్లు విడుదల చేస్తామని చివరి సారి చర్చల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. అయితే, మొత్తం బకాయిల్లో కేవలం రూ. 300 కోట్లే విడుదలయ్యాయి. మిగతా 900 కోట్ల రూపాయలు కూడా వీలైనంత తొందరగా విడుదల చేయాలని పలుమార్లు కోరినా ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడం లేదంటూ ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సంఘాల సమాఖ్య ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చింది. ఇన్నాళ్లుగా చర్చలతోనే సరిపెట్టిన కాలేజీల సంఘాల సమాఖ్య ఏకంగా సమ్మె నోటీసు ఇవ్వడంతో.. ఈనెల 2వ తేదీన ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు కాలేజీల సమాఖ్య ప్రతినిధులతో మాట్లాడారు. మొత్తం బకాయిల్లో ఇప్పటికిప్పుడు రూ.150 కోట్లు విడుదల చేస్తామని, సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేశారు. యాజమాన్యాలు అందుకు అంగీకరించలేదు. బకాయిల మొత్తం కాకున్నా.. ప్రభుత్వం స్వయంగా ఇచ్చిన హామీ మేరకు బకాయిలు విడుదల చేయాల్సిందేనని సమాఖ్య ప్రతినిధులు తేల్చి చెప్పారు.

ప్రభుత్వ వైఖరి కారణంగా తప్పనిసరి పరిస్థితుల్లోనే సమ్మె చేస్తున్నామని కాలేజీల యాజమాన్యాల సంఘాల సమాఖ్య వెల్లడించింది. 'అన్ని ఉన్నత విద్యాసంస్థలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయి. ప్రభుత్వంతో చర్చలు కొనసాగిన ప్పటికీ.. బకాయిలు విడుదల చేసే దాకా ఈ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. తమ సమ్మె కారణంగా విద్యార్థులకు నష్టంకలగకుండా పలు పరీక్షలు వాయిదా వేయాలి' అని అన్ని యూనివర్సిటీలను కోరినట్టు సమాఖ్య ప్రతినిధులు తెలిపారు. సమ్మె కారణంగా ఆయా యూనివర్సిటీల పరీక్షలు వాయిదా పడ్డాయి. జేఎన్‌టీయూ పరిధిలో మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్ వార్షిక పరీక్షలను వాయిదా వేశారు. అలాగే, బీఈడీ, డీఈడీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు సంబంధిత అధికారులు ప్రకటించారు. ఆయా కాలేజీల్లో జరుగుతున్న ఇంజనీరింగ్ ఇంటర్నల్ పరీక్షలను కూడా వాయిదా వేశారు.

ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సంఘాల సమాఖ్య దశలవారీ ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. ఈ నెల (నవంబర్) 10న లేదా 11 తేదీల్లో 10 లక్షల మంది విద్యార్థులతో 'చలో హైదరాబాద్' కార్యక్రమంతో భారీ నిరసన సభను నిర్వహిస్తామని వెల్లడించింది. అంతకు ముందే రెండు లక్షల మంది అధ్యాపకులతో హైదరాబాద్‌లో భారీ సభను నిర్వహిస్తామని సమాఖ్య ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 10వ తేదీ తర్వాత కూడా ప్రభుత్వం స్పందించకపోతే ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల ఇళ్ల ముట్టడితో నిరసనలు వ్యక్తం చేస్తామని, ఆ తర్వాత కలెక్టరేట్ల ముట్టడి చేపడుతామని చెప్పారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కోసం గత 6 నెలలుగా పోరాడుతున్నా ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని, రాష్ట్రంలో వెయ్యికి పైగా ఉన్నత విద్యాసంస్థలు ఉంటే ఒకటి, రెండు కాలేజీలకే బకాయిలు ఎందుకు చెల్లించారని సమాఖ్య ప్రతినిధులు ప్రశ్నించారు. కొన్ని కాలేజీలకే బకాయిల విడుదల వెనుక మతలబు ఏమిటి?అని నిలదీశారు. ఆయా కాలేజీలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించాలని తాము డిమాండ్ చేస్తే.. విజిలెన్స్ దాడుల పేరిట ప్రభుత్వం భయ బ్రాంతులను చేస్తున్నదని సమాఖ్య ప్రతినిధులు ఆరోపించారు.

తమను బెదిరించేందుకే విజిలెన్స్ విచారణల పేరిట ప్రత్యేకంగా జీవోను విడుదల చేసిందని మండిపడ్డారు. విజిలెన్స్ విచారణ అంటే కాలేజీలను బ్లాక్ మెయిల్ చేయడమేనని విజిలెన్స్ తనిఖీలు చేసినా, భయబ్రాంతులకు గురిచేసినా తాము వెనక్కి తగ్గబోమని హెచ్చరించారు అత్యంత అవినీతి జరిగే సంస్థల్లో విచారణ చేయాలని, విద్యా సంస్థలపై దాడులు ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి మంచి బుద్ధిని ప్రసాదించాలని తాము దేవుడిని వేడు కుంటున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఇప్పటికైనా బకాయిలను విడుదల చేయాలని కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా 800 ప్రైవేటు డిగ్రీ కాలేజీలు ఉండగా.. 300 ఎంబీఏ-ఎంసీఏ, 215 బీఈడీ, 175 ఇంజనీరింగ్, 123 ఫార్మసీ, 100 పాలిటెక్నిక్, 70 డైట్, 27 ఆర్కిటెక్చర్, 30 న్యాయ కళాశాలలున్నాయి. ఇవన్నీ తాజా సమ్మెలో పాల్గొంటున్నాయి.

సుజాత గోపగోని
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

వనవాసీల ఇలవేలుపు భగవాన్ బిర్సాముండా



బిర్సా ముండా భారతీయ వనవాసీల స్వాతంత్ర్య సమరయోధుడు, జానవద నాయకుడు. ఆంగ్లేయుల దుష్ట పాలన నుండి భారతదేశాన్ని విముక్తపోరాటాలు చేసిన యోధులలో పేరెన్నిక కన్నవాడు. జీవించినది అతి కొద్ది కాలమైన అనంతమైన చరిత్రను సృష్టించుకున్నాడు. పాతిక సంవత్సరాల వయసులోనే కీర్తిశేషుడైనప్పటికీ, జనజాతి ప్రజల హృదయాల్లో 'భగవాన్ బిర్సా' ముండాగా ఈనాటికి జీవిస్తున్న చిరంజీవి ఆయన.

బిర్సా ముండా, జార్ఖండ్ లోని ఖుంతీ జిల్లా, ఉలిహతు గ్రామంలో నవంబర్ 15, 1875, గురువారం రోజున జన్మించాడు. తండ్రి సుగుణా ముండా, తల్లి కర్మి హాటు.అహుబటు గ్రామంలో తన మామయ్య ఇంట్లో ఉండేవాడు. సమీపంలోని సాల్గా గ్రామంలో ప్రాథమిక విద్యను పూర్తి చేశాడు. అనంతరం బూర్జు మిషన్ స్కూలులో చేరాడు. అతడి ప్రతిభను గమనించి స్కూలు యాజమాన్యం చైబాసాలో మరో మిషనరీ పాఠశాలకు పంపించారు. ఇందుకోసం ఆయన క్రైస్తవంలోకి మారాల్సి వచ్చింది. అక్కడ ఆయన పాశ్చాత్య దేశాల చరిత్ర, ఆధునిక శాస్త్రవిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకున్నాడు. ఫలితంగా బ్రిటిష్ పాలకుల అణిచివేత, దోపిడిని అర్థం చేసుకున్నాడు. ఆయన స్కూల్లో జరిగే వక్తృత్వం, చర్చా కార్యక్రమాల్లో ఎప్పుడూ వనవాసీల నీరు, అడవి, భూమిహక్కుల గురించి ఎంతో గట్టిగా వాదించేవారు.

ఆంగ్లేయులు చేసి అరాచకాల వల్ల ఎదుర్కొంటున్న దుస్థితిని గురించి బాగా ఆలోచించేవాడు. అత్యంత పిన్న వయసులోనే చరిత్రను, దాని పూర్వాపరాలను ఆకళింపు చేసుకున్నాడు. బ్రిటిష్ వారు చేసే కుట్రలను, కుతంత్రాలను వనవాసీలకు తెలియజేసేవాడు. వారిలో స్వాతంత్ర్య పిపాసను రగిలించేవాడు. అప్పట్లో బ్రిటిష్ పాలకులు వనవాసీల భూములపై అధిక పన్నులు వసూలు చేసేవారు. పన్ను చెల్లించలేని వారి భూములను లాక్కునేవారు. అదేమని ఎదురు తిరిగిన వారిని నానా బాధలు పెట్టేవారు. బ్రిటిష్ వాళ్లు పెట్టే బాధలు పడలేక వనవాసీల్లోని చాలా మంది అస్సాంలోని తేయాకు తోటలకు కూలీలుగా పనిచేయడానికి వెళ్లేవారు.

బిర్సా ఒకరోజు ముండాతెగ పెద్దలతో కలిసి తమ భూములను తిరిగి ఇచ్చేయాలని తెల్లదొరలపై ఒత్తిడి చేశాడు. దాంతో మిషనరీ పాఠశాల ఆయనను బయటకు పంపించి వేసింది. బిర్సా దీన్ని సవాలుగా తీసుకున్నాడు. పాఠశాల యాజమాన్యం ఎదుటే నుదుటన తిలకం ధరించాడు. యజ్ఞోపవీతాన్ని కూడా ధరించారు. ఇకపై క్రైస్తవంలోకి ఒక్క వన వాసిని కూడా మారకుండా చూస్తానని ప్రతిన బూనాడు. ఆయన వ్యక్తిత్వంపై అంతకు ముందు జరిగిన సంతాల్ ఉద్యమం, చులార్ ఉద్యమం ప్రభావం చూపాయి. బ్రిటీషర్ల వల్ల ముండా, సందాల్, ఓరియన్, కోల్ వనవాసీ తెగలు ఎప్పటికైనా ప్రమాదంలో పడే అవకాశం ఉందని భావించాడు. 'బిర్సాయిత్' మతాన్ని స్థాపించాడు. ఆయా తెగలకు ఆధ్యాత్మిక విషయాలని బోధించసాగాడు, ఐక్యమత్యంగా ఉండవలసిన అవసరాన్ని స్పష్టం చేశాడు. ప్రకృతి వైద్యంతో అనారోగ్యం పాలైన ఎంతోమంది వనవాసీలకు స్వస్థత చేకూర్చాడు. దీంతో వనవాసీలు బిర్సా ముండాను దేవుడిగా కొలవడం ప్రారంభించారు. ఆయన్ను ధర్తిలాభ అని పిలిచేవారు.

డిసెంబర్, 1899లో బిర్సా ముండా తెల్ల దొరలకు వ్యతిరేకంగా ఉల్ గులాన్ పేరిట నిర్వహించిన కార్యక్రమంలో 7,000 మంది పాల్గొన్నారు. తెల్ల దొరలు బిర్సా ఆచూకీ చెప్పాలంటూ వనవాసీలపై అకృత్యాలను ఆరంభించారు. వీటిని సహించలేకపోయిన ఆయన అనుచరులు జనవరి 5, 1900న ఎక్కేడి ప్రాంతంలో ఇద్దరు పోలీసుల్ని హతమార్చారు. దీంతో రగిలిపోయిన పోలీసులు ఆయన కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఫిబ్రవరి 3,1900న జంకో పాయి అటవీ ప్రాంతంలో అరెస్టు చేశారు. రాంచీ జైలుకి తరలించారు.

ఎప్పటికైనా తమకు ప్రమాదకారిగా మారతాడని భావించిన బ్రిటిష్ ప్రభుత్వం బిర్సా ముండాను జూన్ 9, 1900న విష ప్రయోగంతో చంపేసింది. మలేరియాతో మరణించాడు అంటూ ప్రచారం చేసింది. బిర్సా చేసిన పోరాటం వల్ల 1908లో చోటా నాగపూర్ కౌలు చట్టం అమల్లోకి వచ్చింది. నీరు, అడవి, భూమి పైన వారసత్వ హక్కుల పరిరక్షణ కోసం ప్రారంభమైన పోరాటాలు ఒక దాని తర్వాత ఒకటి కొనసాగుతూనే ఉన్నాయి.ఇప్పటికి జార్ఖండ్, బీహార్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా రాష్ట్రాలలో వనవాసీలు ఆయన్ను ఇప్పటికీ భగవాన్ బిర్సా ముండాగా పూజిస్తున్నాయి. బిర్సా ముండా స్మృత్యర్థం రాంచీలోని విమానాశ్రయానికి బిర్సా ముండా విమానాశ్రయంగా పేరు పెట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆయన జయంతిని జనజాతీయ గౌరవ దివస్‌గా నిర్వహిస్తోంది.

– జాగృతి డెస్క్

కోస్తాపై

మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాలు... ముఖ్యంగా కోస్తా జిల్లాలు తీవ్రంగా నష్టపోయాయి. శ్రీకాకుళం మొదలు తిరుపతి దాకా జనజీవనం అస్తవ్యస్తం అయ్యింది. రాష్ట్రప్రభుత్వం తీసుకున్న ముందస్తు జాగ్రత్త వల్ల ప్రాణ నష్టం తగ్గినప్పటికీ మింటిని-మంటిని ఏకం చేస్తూ కురిసిన భారీ వర్షాల కారణంగా కొద్ది రోజులలో చేతికి అందవలసిన పంట నీటిపాలైంది. మొంథా రైతన్నను గట్టి దెబ్బతీసింది. మాగాణి, మెట్ట, ఉద్యానవన... ఇలా అన్ని రకాల పంటలు తుపాను దెబ్బకు సర్వనాశనమయ్యాయి. కంకి, పొట్ట దశలో ఉన్న వేలాది ఎకరాల వరి నీట మునిగింది. తుపాను తీరం దాటే సమయంలో 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో వీచిన భీకర గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. తీర ప్రాంతంలో రాకాసి అలలకు రహదారులు ధ్వంసమయ్యాయి..భారీ వర్షాలతో నదులు, చెరువులు ఉప్పొంగి గ్రామాలను ముంచెత్తాయి. రహదారులకు గండ్లు పడి అనేక గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి.

మొంథా తుపాను వల్ల నీటిపాలైన వరి, బొప్పాయి పంటలు

రాష్ట్రంలో, ముఖ్యంగా మరో తుపాను (మొంథా) పీడ కల మిగిల్చింది. ప్రాణ నష్టం తప్పినా, రహదారులు, విద్యుత్ స్తంభాలు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలకు, పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది.విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, నంద్యాల జిల్లాలు కకావికలమయ్యాయి.

తుపాన్ తీరం దాటిన తర్వాత కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసాయి. దీంతో వాగులు, వంకలు, నదులు పొంగి ప్రవహించాయి. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఒడిశాలోని భగలటి నుంచి వరద పోటెత్తడంతో బాహుదా నది ఉగ్రరూపం దాల్చింది. డొంకూరు వద్ద కాజ్వేపై నీరు చేరడంతో సమీపంలోని నాలుగు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రెల్లిగెడ్డకు భారీగా వరదనీరు చేరడంతో సమీపంలోని గ్రామాల్లోని పొలాలను వరద ముంచెత్తింది. ఎన్టీఆర్ జిల్లాలోని మున్నేరు, బుడమేరు, పాలేరు, వైరాయేరు, కట్టలేరు పొంగిపొర్లాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని ఏలేరు, తాండవ, ఎర్రకాలువ, బురద కాలువలు పొంగాయి. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ, నల్లమాడ, కందేరు, వల్లేరు వాగు, పెద్ద మద్దూరువాగు, చిన్న చెరువు, ఇసుకవాగు, రాజుగారి పాలెం వాగులలో వరదల వెల్లువెత్తాయి. అనకాపల్లి జిల్లాలోని శారదా నది, అవకాలువ, పెద్దేరునది, జాగారంగెడ్డ, సర్పా, వరాహ, ఉప్పుటేరు, మెలిపాక కాలువ, రావణాపల్లి రిజర్వాయర్ పొంగాయి. చోడవరం నియోజకవర్గం భోగాపురం ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా శారదా నది ఉగ్రరూపం దాల్చింది. తాచేరు, పెద్దేరు, బొట్టేరు కలయికతో నీటి ప్రవాహం పెరగడంతో గట్టు పెద్దఎత్తున కోతకు గురైంది.

ఉమ్మడి కర్నూలు జిల్లాల్లోని భవనాసి, కందూనది, నల్లవాగు, వక్కిలేరు, చామకాల్వ, మదలిలేరువాగు, సిద్ధారం, మంచినీళ్ల వాగు, రాళ్లవాగు, గాలేరు పొంగాయి.కడప జిల్లాలో కుందూ నది ఉగ్రరూపం దాల్చింది. చాపాడు మండలం సీతారామపురం వద్ద వంతెనపై నుంచి నీరు ప్రవహించి వాహన రాకపోకలు నిలిచిపోయాయి. నెల్లూరు జిల్లాలోని పెన్న, మన్నేరు. నక్కల వాగు, లింగసముద్రం, అలుగువాగు, కల్లూరు చెరువు, పైడేరువాగు, కండలేరు, పందలవాగు, పొట్టేళ్లకాలువ పొంగాయి.

మొంథా తుపాను ప్రభావంతో పంటలు భారీగా పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా వరితోపాటు మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, పెసర పంటలకు అపారనష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ఈ ఖరీఫ్‌లో 72.87 లక్షల ఎకరాల్లో సాగవగా... అందులో 38.96 లక్షల ఎకరాల్లో వరి ఉంది. అందులోనూ, దాదాపు 31.14 లక్షల ఎకరాలు తుపాను ప్రభావిత జిల్లాల పరిధిలోనే ఉన్నాయి. 243 మండలాల వరిధిలోని 1.38 లక్షల హెక్టార్లలోని 2.96 లక్షల మెట్రిక్ టన్నుల పంటలు దెబ్బతిన్నాయి.

అరటి, బత్తాయి వంటి తోటలు ఈదురుగాలులకు

ప్రణాళికాబద్ధ కార్యాచరణతో....

సాంకేతిక అనుసంధానత, ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణతో 'మొంథా' తుపాను నుంచి నష్టాలను, ముఖ్యంగా ప్రాణ నష్టం తగ్గించగలిగామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఇరవై తొమ్మిదేళ్ల క్రితం (1996) తుపానుతో కోనసీమ అల్లల్లాడిన ప్రాంతంలోనే ప్రస్తుత తుపాను తీరం దాటినప్పటికీ, ముందస్తు చర్యలతో నష్టాన్ని నివారించగలిగామని చెప్పారు.

'మొంథా' ప్రకోపం

పూర్తిగా ధ్వంసమయ్యాయి. మిరప, పత్తి, కంది, అరటి, బొప్పాయి, వేరుశనగ వంటి పంటలు భారీగా దెబ్బతిన్నాయి. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ అన్ని జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, నంద్యాల, జిల్లాల వరకూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఎకరాకు ప్రాథమికంగా అంచనా వేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 249 మండలాలు, 1,434 గ్రామాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుపాను ప్రభావం చూపింది. వ్యవసాయ రంగానికి సంబంధించి 1.38 లక్షల హెక్టార్లలోని 2.96 లక్షల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తులు దెబ్బతిన్నాయి. రూ.829 కోట్ల మేర రైతులు నష్టపోయారు. మొత్తం 1.74 లక్షల మంది రైతులపై తుఫాన్ ప్రభావం పడింది. 12,215 హెక్టార్లలో రూ.40 కోట్ల విలువైన

ముందస్తు జాగ్రత్తలతో ప్రాణనష్ట నివారణ

అధికారుల ముందు జాగ్రత్త చర్యల ఫలితంగా ప్రాణ నష్టాన్ని నివారించారు. చలిగాలుల తీవ్రతకు అద్దంకి నియోజకవర్గంలో ఇద్దరు మరణించారు. 3,175 మంది గర్భిణీలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు 2,130 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి... ప్రజలకు అత్యవసర వైద్య సేవలందించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 1,209 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి... 1.16 లక్షల మందిని తరలించి, వారికి భోజన ఏర్పాట్లు చేశారు. 297 రహదారులపై వరద నీరు పొంగి ప్రవహిస్తుండగా, ఆయా ప్రాంతాల్లో దారి మళ్లింపు చర్యలు చేపట్టారు.

మొంథా ధాటికి ధ్వంసమైన విశాఖ ఆర్.కె బీచ్ రోడ్... ఉప్పాడ బీచ్ రోడ్

30 నుంచి 40 వేల రూపాయలు నష్టం వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

వరి సాగుదారులు పూర్తిగా నష్టపోయారు. డెల్టా ప్రాంతంలో వరి పైరు నేల కొరిగింది. వరి ప్రస్తుతం కంకుల దశలో ఉంది. మరో పదిహేను రోజుల్లో పంట చేతికి వస్తుందనుకుంటున్న దశలో నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన చెందుతున్నారు. ముంపునీరు దిగిపోయిన తర్వాత సత్వర యాజమాన్య పద్ధతులు పాటించినప్పటికీ తుపాను ప్రభావం దిగుబడులపై ఎక్కువగా ఉంటుందని, ఎకరాకు కనీసం 5 నుంచి 8 బస్తాలు దిగుబడి తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ధాన్యం రంగుమారడం, తేమశాతం ఎక్కువగా ఉండే అవకాశాలున్నాయి. ధాన్యానికి మొలకలొచ్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు. పంట నష్టాన్ని అంచనా వేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు.

రూ.5,265 కోట్లు నష్టం

మొంథా తుఫాన్ వల్ల రాష్ట్రంలో రూ.5,265 కోట్ల మేర నష్టం సంభవించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. 23,979 మంది రైతులకు నష్టం వాటిల్లింది. ఆక్వా రంగంలో 32 వేల ఎకరాల్లోని రూ.514 కోట్ల విలువైన పంటను నష్టపోయారు. పట్టు పరిశ్రమ-65 కోట్లు నష్టం వాటిల్లింది. పశుసంవర్ధక శాఖకు రూ.71 లక్షలు నష్టం వాటిల్లగా.. రాష్ట్రవ్యాప్తంగా 120 పశువులు చనిపోయాయి.

రహదారులు, భవనాల శాఖ పరిధిలోని 4,794 కిలోమీటర్ల రహదారులు, 311 కల్వర్టులు, వంతెనలు దెబ్బతిన్నాయి. ఈ నష్టం రూ.2,3774 కోట్ల వరకు ఉంటుందని అంచనా. 18 జిల్లాల్లోని 862 కిలో మీటర్ల పంచాయతీరాజ్ రోడ్లు, కల్వర్టులు, వంతెనలు దెబ్బతిన్నాయి. ఈ శాఖకు రూ.454 కోట్ల నష్టం జరిగింది. 48 పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, భవనాలు, ఇతర మౌలిక వసతులు ధ్వంసమయ్యాయి. వీటి పునరుద్ధరణకు రూ.109 కోట్లు ఖర్చవు తుంది. రాష్ట్ర వ్యాప్తంగా 2,817 విద్యుత్ స్తంభాలు నేలకొరగ్గా..26,575 ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసమయ్యాయి. 429 కిలోమీటర్ల మేర విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. విద్యుత్ శాఖకు రూ.19 కోట్ల నష్టం జరిగింది. రహదారులపై విరిగివడిన 380 చెట్లను యుద్ధప్రాతిపదికన తొలగించారు.

తుపాను బాధిత కుటుంబానికి 25 కిలోల వంతున బియ్యం, మత్స్య, చేనేత కార్మికులకు 50 కిలోల చొప్పున ప్రభుత్వం అందచేసింది. కిలో కందిపప్పు, లీటర్ పామాయిల్, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళాదుంపలు, కిలో పంచదార అందిం చారు. ఈ మేరకు తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని 14,415 రేషన్ షాపుల్లో లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3424 మెట్రిక్ టన్నుల పంచదారతో పాటు ఇతర నిత్యావసరాలను పంపిణీ చేశారు.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

వృత్తాంత పత్రిక. వృత్తాంతం అంటే సమాచారం.
సమాచారాన్ని విస్తరించి అందించేదే పత్రిక.
'వృత్తాలు' పేరుతో తెలుగులో ఒక పత్రిక ఉండేది. అదీ 1838లో.
అది నడిచింది మటుకు మూడేళ్లే! ప్రచురణ స్థలం మద్రాసు.
తెలుగులో వెలువడిన తొలి పత్రికల్లో అదొకటి.
వృత్తాంతిని అనే మరో పత్రికా తెలుగులో వస్తుండేది!
అనంతర క్రమంలో వనితల పత్రికలూ వెల్లివిరిశాయి.
వాటి పేర్లు : హిందూ సుందరి, సువర్ణలేఖ, సావిత్రి, వివేకవతి,
అనసూయ, గృహలక్ష్మి, వాసవి, భారతి; శారద, కళావతి.
ఇవన్నీ మహిళల పేర్లే కదా. కొన్ని పత్రికలకు సంపాదకత్వం
వహించిందీ పడతులే!
పత్రికలు అనగానే – జాతీయ స్థాయిన పత్రికా దినోత్సవ
సందర్భం తలపులోకి వస్తుంది. ఇదే నవంబరు 16న.
స్త్రీల కోసం స్త్రీలు నిర్వహించిన పత్రికలెన్నో.
వాటి విశేషాలు ఎప్పుడు తలచుకున్నా కొత్తగా ఉంటుంటాయి.

వెంకటరత్నమ్మ

అచ్చమాంబ

పత్రికా రత్నాలు

మాటలు, రాతలు. వీటితోనే భావాల వ్యక్తీకరణ.

నూట అరవై సంవత్సరాలకు పైగా చరిత్ర తెలుగు పత్రికలకు ఉంది. అక్షర సంపదలే అవన్నీ.

మరి స్త్రీల కోసం రూపుదిద్దుకున్న మొదటి పత్రిక ఏదంటే, పలు అభిప్రాయాలు వినవస్తుంటాయి.

హిందూ సుందరి పత్రికలో మొదటగా వచ్చిన కథ అచ్చమాంబ రాసిందే. ఆ కథ పేరు 'ధన త్రయోదశి', మనందరికీ తెలిసిన ధన్వంతరి త్రయోదశి. దీపావళి ఆరంభానికి సూచిక.

ఆమె రాసిన మరో కథ 'దంపతుల ప్రథమ కలహము.' ప్రచురణ పై భాగంలో పద్య / శ్లోక సంబంధ సందేశం ఆ పత్రికలో కనిపించేది. శ్రీ సంభావిత అని ప్రారంభం.

ఇక – కథా రచనలో ఒక భాగం మచ్చుకు.

'నీవు నీ భర్త చెప్పిన పనిని జేయ తత్పురులవై యుండినచో – నాతడును నీ మాటను విని నిన్ను గౌరవించును, మనమితరులను మన్నింపనిచో వారు మాత్రము మననేల మన్నింపనెంతురు?'

లలిత భీతిల్లి 'అమ్మమ్మా!'

పార్వతమ్మ : 'నీవింత భయపడనక్కరలేదు, నీ పెనిమిటి తప్పక వచ్చును. ప్రథమ కలహమునందే సంసారమును విడుచు ముంగోపులగువారు బహుకొద్ది మంది. కాని – ఇదే ప్రకారము కలహములింకను జరుగుచుండినచో నొకదిన మంతపని కాక మానదు. ఇట్లు కాకుండుటకై కదా నేను నీకింతగా బోధించినది.'

లలిత : నీవన్న మాట నిజమే.

...ఇలా తేలిక పదాలతో, అంతా తెలిసే రీతిలో రచనలు సాగుతుండేవి.

రచనాశక్తి ఎంత ఉన్నతంగా ఉండేదో ఇప్పటికీ మనకు ఇట్టే అవగతమవుతుంది, ఎటువంటి శ్రమా లేకుండానే.

మరల నెన్నడును వారికిట్టి కలహము జరుగక, వారు సుఖముగనుండిరి. ఇందువలన వారి ప్రథమ కలహమే యంత్యకలహమయ్యెను – అని ముగుస్తుంది కథ. భావస్పష్టతకు ఇదొక నిదర్శనం.

హిందూ సుందరి పత్రికకు అప్పటి తొలి రోజుల్లో సంపాదకులుగా ఉన్న మహిళామణులు రమాబాయమ్మ, శాంతాబాయమ్మ. ఈ ఇద్దరి నిర్వహణలోనే పడతులెందరో రచనలు సాగించారు.

ముద్రణ పనులను సైతం వనితలే చేపట్టిన సందర్భాలున్నాయి.

సావిత్రి అనే వత్రికకు నిర్వాహకురాలు లక్ష్మీనరసమాంబ. తెలుగుతోపాటు మరికొన్ని భారతీయ భాషల్లోనూ నిపుణ.

స్త్రీల విద్యాభివృద్ధి కోసమే వత్రికను వెలువరిస్తున్నట్లు ఆ రోజుల్లోనే ప్రకటించారామె. విద్యాభిమానులంతా ముందుకు రావాలని పిలుపునివ్వడమూ ఆమె నేతృత్వానికి తార్కాణం.

లోకబాంధవి అనేది లక్ష్మీనరసమాంబ రచన.

అబలా సచ్చరిత్ర రత్నమాల (అచ్చమాంబ)ను తన పత్రికలో ప్రచురించింది నరసమాంబగారే. నిరంతర ప్రోత్సాహకురాలు.

'మహిళాకళాబోధిని' పుస్తకాన్ని నరసమాంబ రాసినపుడు,

ఆమె వయసు 15. మరి కొన్నేళ్లకే విద్యార్థినీ సమాజాన్ని స్థాపించారు.

నీతి కథావల్లరి అంటూ ప్రబోధక రచన, నాటికకు సైతం ప్రచురణ అవకాశం కలిగించారామె. కథ, గద్యగ్రంథం, పద్యకావ్యం, మరెన్నో ప్రక్రియల్లో నిష్ణాతురాలు.

స్త్రీలతోపాటు బాలికల వికాసానికి ఉపకరించిన పత్రిక 'అనసూయ'. సంపాదకురాలు వెంకటరత్నమ్మ. పత్రికను స్థాపించిన కాలం – ఇప్పటికే శతాబ్దికి పైమాట. వ్యాసాల రూపంలో ఎంతో భావ విస్తరణ చేయగలిగారామె. వ్యాసాలతోపాటే పాటల రచనల్లోనూ దిట్ట.

పెద చెరువు గట్టునా భేరి మోగింది
పెళ్లివారొచ్చారు పెదవీధిలోకి!
అంటూ మొదలుపెట్టి –
పానకపు కావిళ్లు భుజాన పెట్టి
అని కొనసాగించి –
పెళ్లమ్మ మా ఇంట్లో, పెళ్లి మా ఇంట్లో!
పేరైన సీతమ్మ పెళ్లి మా ఇంట్లో
పెళ్లి పెళ్లనగానే పెరిగె బుగ్గల్లు!

అంటూనే ముక్తాయించిన రీతి ఎంతో ఆకట్టుకుంటుంది. ఆసక్తికరమైన ఈ గీతిక ప్రచురణ రీత్యా ఏడున్నర దశాబ్దాలను ఏనాడో పూర్తి చేసుకుంది. ప్రచురించింది 'చందమామ' పత్రికలో. 'ఆడపిల్లల పాటలు' అనేది శీర్షిక.

ఆనాడు అనసూయ పత్రికలో ఎన్నో రచనలు వెలువడ్డాయి. పురుషులూ అనేక సారస్వత ప్రయోగాలు చేసి, పత్రికను మరింత ప్రాచుర్యానికి తెచ్చారు. వారిలో దేవులపల్లివారూ ఉన్నారు.

ఎవరు ఏది రాసినా స్త్రీ విద్యను ప్రోత్సహించడమే నాటి ఏకైక లక్ష్యం.

ఇంటి నిర్వహణ, చారిత్రక అంశాల అవగాహన.

ఈ లక్ష్యాల సాధనకూ అనసూయ పత్రిక అంకితమైంది. కొన్ని సామాజిక దురాచారాల మీదా కదనభేరి మోగించింది.

వెంకటరత్నమ్మ మరింత ప్రత్యేకత – అప్పటి 'నవ్యసాహితీ సమితి'లో వనితగా ఏకైక సభ్యత్వం!

1. స్త్రీలు ఎక్కడ ఉన్నత స్థితిలో ఉంటారో అక్కడే అభ్యున్నతి.

2. తెలియనితనాన్ని నివారించడమే సాహిత్యం పని.

3. అవకాశం ఇచ్చి చూడండి, ఏ రంగంలోనైనా వనితలే ముందుంటారు.

4. బాలికల పాఠశాలల్లో చదువు చెప్పాల్సింది ఉపాధ్యాయినులే తప్ప, ఉపాధ్యాయులు కాదు. బోధన అర్హతను స్త్రీలకు మాత్రమే ఆయా విద్యాలయాల్లో కలిగించాలి ప్రభుత్వం.

5. మహిళా ఉపాధ్యాయులే బోధనలో మిన్నగా ఉంటారు. వారి సేవలను వినియోగించెకోవడం పాఠశాలల మీద ఆధారపడి ఉంటుంది.

శత సంవత్సరాల చరిత్ర నిండిన పత్రిక 'గృహలక్ష్మి'. స్త్రీల రచనా వ్యాసంగానికి తోడు, సారస్వత సాంస్కృతిక రంగాల మేటిదనాన్ని స్వర్ణకంకణంతో సత్కరిస్తూ వచ్చిన సంస్థ. వరలక్ష్మమ్మ మొదలు ఏటా ఈ ప్రదానాలు. తొలి సంచికలో ప్రధానంగా ఉన్నవి; మాలతీలత, దయార్ద్ర హృదయ; శారద లేఖలు గురించి; ఆలోచనకు సంబంధించి. అదేవిధంగా ఒక సంచికలో 'ఆంధ్ర వనిత' శీర్షికన పద్య సమర్పణకు మచ్చుతునక ఇది. మెచ్చుకోవాల్సిందే.

కలము చేబూని సాహితీ గరిమ జూపు
వీణజేబట్టి గానంబు వినికి సేయు
సమరరంగాన కత్తితోసాము జేయు
అతుల చాతుర్య కలిత ఈ ఆంధ్ర వనిత!

'గృహలక్ష్మి ఇంకను నభివృద్ధినందుట యెట్టిదన, స్త్రీల పత్రికయైన గృహలక్ష్మి పూర్తిగా స్త్రీల నిర్వాహకత్వములోనికి వచ్చి, స్త్రీల పోషణచే జీవించుచు దాదాపు స్త్రీల రచనలే నలంకృత యై నిరంతరము స్త్రీల యభివృద్ధికై కృషి చేయునదిగానై పోవలెను. భగవదనుగ్రహము వలన గృహలక్ష్మి కట్టి కళ్యాణ దినములనతి కాలములో చేకూరుగాకయని వాంఛించెదను'. ఈ ఆకాంక్ష అలనాటు కనుపర్తి వరలక్ష్మమ్మది.

తదుపరి కాలంలో – ఆంధ్రలక్ష్మి (వెంకటరమణమ్మ), ఆంధ్ర మహిళ (దుర్గాబాయమ్మ), తెలుగుతల్లి (సత్యవతీదేవి), తెలుగుదేశం (రాజ్యలక్ష్మి), వనిత (అబ్బూరి ఛాయాదేవి), నూతన (రత్నమాల), వసుధ (రంగనాయకమ్మ), స్త్రీ స్వేచ్ఛ (మల్లాది సుబ్బమ్మ); అదే వరసన లోహిత, మాతృక; ఆహ్వానం (సామ్రాజ్యలక్ష్మి) చూపు (కాత్యాయని), తర్జని (వనజ), మహిళా విజయం (కాశీరత్నం), మహిళా స్వయంప్రభ (ఉదయలక్ష్మి), భూమిక (సత్యవతి) సంపాదకత్వ పత్రికలు వనితా చేతనను అక్షరీకృతం చేశాయి.

మహిళామార్గం, చైతన్యమానవి, నవోదయం, మానుషి పత్రికలూ తమవంతు పాత్రను ఎంతగానో నిర్వర్తించాయి. రచయిత్రులు / కవయిత్రులు సంపాదకులుగా ఉన్న, ఉంటున్న పత్రికలు స్త్రీ రచనా శక్తిని ఎంతైనా ప్రస్ఫుటించేవే. ఇంతకుముందూ మరెన్నో పత్రికలు వనితల రచనలను సమధికంగా ప్రచురించి అక్షరశారదను అర్చించాయి. కళాత్మకతను ప్రాచుర్యానికి తెచ్చి స్త్రీ కలం బలాన్ని ఆవిష్కరించాయి.

అటూ ఇటుగా వంద వసంతాల క్రితం 'భారతి' పత్రికలో వెలువడిన కథ 'శాంతి'. రచయిత్రి – లక్ష్మి. ఇందులోని కొన్ని వాక్యాలు అప్పుడే కాదు – ఇప్పుడూ అక్షర శాసనాలు. 'భగవంతుడు మీకు ఆయురారోగ్య ఐశ్వర్యములనిచ్చి ఆచంద్రార్కము వర్ధిల్లజేయుగాత! కలం అంటే అక్షరజనని. ఆ లేఖినికి నమస్సులు అర్పిస్తుంది నిఖిల అవని.

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

వ్యక్తినిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్రసేవా ప్రముఖ్ చంద్రశేఖర్

భైంసా: వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఎక్కా చంద్రశేఖర్ అన్నారు. ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా అక్టోబర్ 25న భైంసా వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో జరిగిన సార్వజనికోత్సవంలో ప్రధానవక్తగా పాల్గొని ప్రసంగించారు.

1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృతమై, విభిన్న రంగాలలో దేశభక్తి పూరితమైన హిందుత్వ సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో సంఘం పనిచేస్తున్నదని చెప్పారు. శాఖ ఆధారంగా హిందువులను సంఘం ఐక్యం చేస్తుందని, హిందుత్వ జీవన విధానం విశ్వశాంతికి ఆధారమని, ప్రపంచంలోని

వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని చంద్రశేఖర్ తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పారిశ్రామికవేత్త నాగ్‌నాథ్ పటేల్ మాట్లాడుతూ ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ చేస్తున్న పనిని అందరూ స్వాగతించాలని, దేశవ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసిందన్నారు. భైంసా పురవీధులలో ఘనమైన స్వాగతం, వర్షం మధ్య 12వందలమంది గణవేషధారి స్వయంసేవకులతో జరిగిన పథసంచలన్ చూపరులను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్ఘచాలక్ నూకల విజయ్‌కుమార్, సహసంఘచాలక్ సాదుల కృష్ణదాస్, మహిళలు, పురప్రముఖులు మొత్తం 2585 వందల మంది పాల్గొన్నారు.

బ్రెయిలీ లిపిలో 'భగవద్గీత', 'హనుమాన్ చాలీసా' ఆవిష్కరణ

యాదాద్రి: వేద సంరక్షణకు నడుం బిగించిన శ్రీవేదభారతి సంస్థ బ్రెయిలీ లిపిలో రచించి, వెలువరించిన భగవద్గీత, హనుమాన్ చాలీసా పుస్తకాల ఆవిష్కరణ అక్టోబర్ 30న జరిగింది. యాదాద్రి జిల్లా పిలాయి పల్లిలోని సప్తపర్ణి ఫౌండేషన్ సంస్థ గోశాలలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరై పుస్తకాలను ఆవిష్కరించారు. శ్రీవేదభారతి సంస్థ వ్యవస్థాపకులు, వేద గణితవేత్త డాక్టర్ ఆర్వీఎస్ఎస్ అవధానులు ఆధ్వర్యంలో జరిగిన ఈ మహత్కార్యాన్ని గవర్నర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ లిపిలో రచించిన వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్మయ్ మిషన్ సెంటర్ స్వామి సర్వేశానంద, శంకర గురుకుల వేదాంత పాఠశాల మేనేజింగ్ ట్రస్టీ పద్మశ్రీ డాక్టర్ సాయిబాబాగౌడ్, వేద పాఠశాల మేనేజింగ్ ట్రస్టీ బ్రహ్మశ్రీ శ్రీరామ ఘనాపాఠి, కంచి కామకోటిపీఠం శ్రీకార్యం చల్లా విశ్వనాథశాస్త్రి, మాజీ సీఎస్ ఐవైఆర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



మీరు కొంతమంది వ్యక్తులపై వారికి తెలియకుండానే ద్వేషాన్ని పెంచుకుంటారు. గురు గోల్వాల్కర్ చాలా కాలంగా నేను ద్వేషించే వ్యక్తుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు! మత కల్లోలాల వెనుక ఆర్ఎస్ఎస్ పాత్ర, మహాత్ముడి హత్య, భారతదేశాన్ని లౌకికరాజ్యం నుండి హిందూరాష్ట్రంగా మార్చాలనే చర్చను నేను మరచిపోలేను కాబట్టి. అయితే, ఒక జర్నలిస్టుగా నేను ఆయనను కలిసే అవకాశాన్ని తిరస్కరించలేకపోయాను.

నేను యూనిఫామ్‌లో ఉన్న స్వయంసేవకుల సమూహాన్ని ఎదుర్కొంటానని అనుకున్నాను. నా కారు నంబర్‌ను తీసుకోవడానికి కూడా ఎవరూ లేరు. నరికదా కనీసం మష్టీలో ఉన్న సీఐడీ అధికారులు కూడా నాకు తారసపడలేదు. అది ఒక

గురూజీని కుశ్వంత్

గురుస్థానంలో ఉన్న ఆయన నా నుంచి ఒక శిష్య సంప్రదాయాన్ని ఆశిస్తారని నేను భావించాను.

కానీ ఆయన నాకు అలా చేసే అవకాశం ఇవ్వలేదు. నేను ఆయన పాదాలను తాకడానికి వంగుతుండగా, తన ఎముకలకు చర్మం అంటించినట్టు ఉన్న సన్నని వేళ్లతో నా చేతిని పట్టుకున్నారు. తన పక్కన ఉన్న ఆసనంపైన నన్ను కూర్చుండపెట్టారు. వెంటనే మాట కలుపుతూ "మిమ్మల్ని కలవడం నాకు చాలా సంతోషంగా ఉంది" అని అన్నారు. "నేను కొంతకాలంగా అదే ఆశిస్తున్నాను" అని చెప్పారు. ఆయన పలుకులు స్వచ్ఛమైన హిందీ భాషలో వినిపించాయి.

"నేను కూడా" అని నేను పొడిపొడిగా జవాబిచ్చాను. "నేను మీ బంచ్ ఆఫ్ లెటర్స్' చదివినప్పటి నుండి.." అని నేను చెబుతుండగా, 'బంచ్ ఆఫ్ థాట్స్'

(గురూజీ లేఖావళి, పాంచజన్యం తెలుగు అనువాదం) అని నన్ను సరిదిద్దారు. ఆయనకు దానిపై నా అభిప్రాయాన్ని తెలుసుకోవాలని లేదు. ఆయన నా చేతుల్లో ఒకదాన్ని తన చేతుల్లోకి తీసుకుని దానిపై సుతారంగా తట్టారు. ఆయన నావైపు ప్రశ్నార్థకంగా చూస్తూ "ఆ తర్వాత?" అని అడిగారు.

"నాకు ఎక్కడ నుంచి ప్రారంభించాలో తెలియడం లేదు. మీరు ప్రచారానికి దూరంగా ఉంటారని, మీ సంస్థ రహస్యంగా ఉంటుందని విన్నాను"

"మేము ప్రచారం కోరుకోవడం లేదు అనేది నిజమే కానీ మా గురించి రహస్యం ఏమీ లేదు. మీరు కావాలంటే ఏదైనా నన్ను అడగండి!"

"జాక్ కుర్రాన్ రాసిన 'ది ఆర్ఎస్ఎస్ అండ్ హిందూ మిలిటరిజం'లో మీ ఉద్యమం గురించి చదివాను. ఆయన ఇలా అంటారు..."

"అది పక్షపాతంతో కూడుకున్న కథనం" అని అంటూ గురూజీ జోక్యం చేసుకున్నారు. (ఆ అభిప్రాయం) "అన్యాయమైంది, సరికానిది. అతడు నాతో పాటుగా చాలా మందిని తప్పుగా ఉటంకించాడు. మా ఉద్యమంలో సైనికవాదం లేదు. మేము క్రమశిక్షణకు విలువ ఇస్తామనేది వేరే సంగతి" అని అన్నారు. నేను కుర్రాన్‌ను ఐరోపా, ఆఫ్రికాలో సీఐఏ కార్యకలాపాల అధిపతిగా వర్ణించే ఒక కథనాన్ని చదివానని ఆయనతో అన్నాను. "నేను దానిని ఎప్పుడూ శంకించలేదు" అని చెప్పాను. "అతడు నాకు ఇరవై సంవత్సరాలుగా తెలుసు'' అని నేను చాలా అమాయకంగా అన్నాను.

గురూజీ నావైపు నవ్వుతూ చూస్తూ "ఇది నాకు ఏమాత్రం ఆశ్చర్యం కలిగించదు" అని అన్నారు. ఈ వ్యాఖ్య కుర్రాన్‌ను సీఐఏకి చెందిన వ్యక్తి అని నేను అన్నదానిపైననా? లేక నా అమాయకత్వంపైన చేసిందా? అనేది నాకు అర్థం కాలేదు.

"ఆర్ఎస్ఎస్‌కు సంబంధించిన ఒక విషయం నన్ను కలవరపెడుతోంది. మీరు అనుమతిస్తే, నేను వీలైనంత నిర్మొహమాటంగా వివరిస్తాను" అని అన్నాను

"అలాగే కానివ్వండి!" అని గురూజీ అన్నారు.

"మైనారిటీల పట్ల, ముఖ్యంగా క్రైస్తవులు, ముస్లింల పట్ల మీ వైఖరి" అని అడిగాను.

"క్రైస్తవులు రోగులకు మందులు లేదా ఆకలితో ఉన్నవారికి రొట్టె ఇస్తూనే తమ మతాన్ని ప్రచారం చేసుకోవడానికి అలాంటి వారి పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకోకూడదు. భారతీయ చర్చిలను రోమ్ నుండి విముక్తి కల్పిస్తూ, వాటికి స్వయంప్రతిపత్తి కల్పిస్తూ తీసుకున్న చర్య పట్ల నేను సంతోషిస్తున్నాను" అని బదులిచ్చారు

"ముస్లింల సంగతేంటి?" అని అడిగాను.

"వాళ్ల సంగతి ఏంటి?" అని గురూజీ ఎదురు ప్రశ్నించారు.

చాలా మంది ముస్లింలు భారతదేశం, పాకిస్తాన్ రెండింటి పట్ల ప్రదర్శిస్తున్న ద్వంద్వ విధేయతలకు చారిత్రక కారణాలే హేతువని చెప్పడంలో నాకెలాంటి సందేహం లేదు. హిందువులు కూడా దీనికి కారణమని చెప్పవచ్చు. విభజన తర్వాత వారిని బాధపెట్టిన అభద్రతా భావన నుండి కూడా ఇది పుడుతుంది. ఏదేమైనా, కొంతమంది చేసిన తప్పులకు మొత్తం సమాజాన్ని బాధ్యులుగా చేయలేము.

"గురూజీ, మనతో పాటుగా ఇక్కడ ఆరు కోట్ల మంది భారతీయ ముస్లింలు ఉన్నారు" అని అన్నాను. "మనం వారిని నిర్మూలించలేము, వారిని వెళ్లగొట్ట లేము, వారి మతం మార్చలేము. ఇది వారి ఇల్లు. వారిలో ఇది నాది అనే భావన కలిగేలా మనం వారికి భరోసా ఇవ్వాలి. వారి హృదయాలను ప్రేమతో గెలుచుకుందాం. ఇది ఒక కథనంలో.." అని నేను అంటుండగా, ఆయన మధ్యలో కల్పించుకుంటూ "నేను దీని వరుస మారుస్తాను" అని అన్నారు.

మధ్యతరగతి అపార్ట్‌మెంట్. లోపల పూజలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. బయట వరుసగా చెప్పులు. అగర్బత్తి సువాసన. లోపల ఎక్కడో మహిళల సందడి. గిన్నెల చప్పుడు. ఒక చిన్న గదిలో మచ్చలేని తెల్లటి కుర్తాలు, ధోతీలలో డజను మంది పురుషులు కూర్చొని ఉన్నారు.స్వచ్ఛంగా, నిష్కల్మషంగా కనిపిస్తున్నారు. మహారాష్ట్ర బ్రాహ్మణులు మాత్రమే అలా ఉండగలరు. భుజాల వరకు నల్లటి జుట్టు, నోటిని కప్పుతూ మీసం, వేలాడుతూ మెరిసే గడ్డం, చెరగని చిరునవ్వు, కళ్లద్దాల వెనుక కాంతిమంతమైన నల్లటి కళ్లతో, అరవైల మధ్యలో ఉన్న బక్కపలచని వ్యక్తిలా గురు గోల్వాల్కర్ కనిపించారు. ఆయన చూడ్డానికి అచ్చం భారతీయ హెూ చి మిన్ లాగా ఉన్నారు. ఇటీవలే రొమ్ము క్యాన్సర్‌కు శస్త్రచికిత్స చేయించుకున్నారు. అయినప్పటికీ అసాధారణంగా ఆరోగ్యంగా, ఉల్లాసంగా కనిపిస్తున్నారు.

సింగ్ కలిసినప్పుడు....

"నిజానికి ముస్లింల పట్ల ఒక్కగానొక్క విధానం ఏదైనా ఉందంటే అది ప్రేమతో వారి విధేయతను గెలుచుకోవడమే అని నేను అంటాను" అని తెలిపారు.

ఆయన మాటలతో ఆడుకుంటున్నారా? లేక ఆయన ఆ మాటలను సరైన అవగాహనతోనే అన్నారా? అని నేను ఆశ్చర్యపోయాను. ఆయన తన వాదనకు మరింత బలం చేకూరుస్తున్నట్టుగా మాట్లాడుతూ "జమాతే-ఇ-ఇస్లామీ ప్రతినిధి బృందం నన్ను చూడటానికి వచ్చింది. ముస్లింలు భారతదేశాన్ని పాలించిన సంగతిని మర్చిపోవాలని నేను వారికి చెప్పాను. వారు విదేశీ ముస్లిం దేశాలను తమ మాతృభూమిగా చూడకూడదు. వారు భారతీయతా ప్రధాన స్రవంతిలో చేరాలి" అని అన్నారు.

"ఎలా?" అని అడిగాను.

"మనం వారికి విషయాలను వివరించాలి. కొన్నిసార్లు ముస్లింలు చేసే పనులకు వారిపై కోపం వస్తుంది, కానీ హిందూ రక్తం ఎప్పుడూ ఎక్కువ కాలం ద్వేషాన్ని కలిగి ఉండదు. కాలం దివ్యమైన ఔషధం. అది దేన్నయినా మాన్పివేస్తుంది. నేను ఆశావాదిని. హిందూత్వం, ఇస్లాం ఒకదానితో ఒకటి కలిసిమెలిసి జీవించడం నేర్చుకుంటాయని ఆశిస్తున్నాను" అని అన్నారు.

అందరికీ టీలు వచ్చాయి. గురూజీ చేతిలోని గాజు మగ్గు అసలు విషయాన్ని పక్కదారి పట్టించింది. మిగతా వారిలాగా పింగాణీతో చేసిన కప్పులో ఎందుకు తాగరని నేను ఆయన్ను అడిగాను. "నేను ఎప్పుడూ ఈ మగ్గులోనే తీసుకుంటాను. నేను ఎక్కడికి వెళ్ళినా దీనిని నాతో తీసుకెళ్తాను" అని గురూజీ నవ్వుతూ చెప్పారు. ఆయన సన్నిహిత సహచరుడు, ఆర్ఎస్ఎస్‌కి తన జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ థాట్టే దాని గురించి మాట్లాడుతూ "పింగాణీ అరిగిపోయి లోపల ఉన్న బంకమట్టిని బహిర్గతం చేస్తుంది. బంకమట్టి సూక్ష్మక్రిములను కలిగి ఉంటుంది." అని చెప్పారు.

"ప్రపంచంలో అనేక మంది మతం లేనివారుగా, అజ్ఞేయవాదులు(Agnosticists)గా మారుతున్నప్పుడు మీరు మీ విశ్వాసాన్ని మతంపై ఎందుకు ఉంచుతారు?" అని అడిగాను.

'హిందూత్వం ఎటువంటి సిద్ధాంతం లేని కారణంగానే దృఢంగా ఉంది. గతంలో అందులో అజ్ఞేయవాదులు ఉన్నారు. అది మరే ఇతర మత వ్యవస్థ కంటే కూడా మతతత్వపు అల తాకిడిని బాగా తట్టుకుంటుంది" అని అన్నారు.

"మీరు అలా ఎలా చెప్పగలరు? నిదర్శనం మరో విధంగా ఉంది. స్థిరంగా నిలబడి, ప్రజలపై తమ పట్టును పెంచుకుంటున్న కాథలిక్కులు, వారి కంటే ఇస్లాం మతాలు సిద్ధాంతం మీద ఆధారపడి ఉన్నాయి" అని అడిగాను.

"ఇది ఒక సంధి కాలం. అజ్ఞేయవాదం వాటిని అధిగమించినట్టుగా హిందూత్వను అధిగమించలేదు. నిఘంటువు అర్థంలో మనది ఒక మతం కాదు అది ఒక ధర్మం, ఒక జీవన విధానం. హిందూత్వం అజ్ఞేయవాదాన్ని తన చెప్పుచేతల్లో ఉంచుకుంటుంది" అని చెప్పారు.

నేను గురూజీ నుంచి అరగంట కంటే ఎక్కువ సమయాన్ని తీసుకున్నప్పటికీ. ఆయనలో ఎలాంటి అసహనం కనిపించలేదు. నేను సెలవు తీసుకుంటున్నప్పుడు నేను ఆయన పాదాలను తాకకుండా నా చేతులను ఆయన మరోసారి నిలువరించారు.

నేను ఆయనకు ప్రభావితుడనయ్యానా? అంటే అయ్యాననే అంగీకరిస్తున్నాను. ఆయన తన అభిప్రాయంతో నన్ను ఏకీభవించేలా చేయడానికి ప్రయత్నించలేదు. అదేసయమంలో నాతో ఏకీభవించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అభిప్రాయాన్ని నాలో కలిగించారు. నాగపూర్‌లో జరిగేవి స్వయంగా చూడాల్సిందిగా నన్ను ఆహ్వానించారు. ఆయన ఆహ్వానాన్ని నేను స్వీకరించాను. బహుశా ఆర్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమైన హిందూ-ముస్లిం ఐక్యతకు నేను ఆయనను దగ్గర చేయవచ్చు. లేకుంటే నేను ఒక సగటు సర్దార్జీగా ఉండిపోతానా?

'RSS an Open Book
Less Known Dimenstions' నుంచి

ట్రెయిన్ టు పాకిస్తాన్ రచయిత మజిలీ

కుశ్వంత్ సింగ్ (1915-2014) ప్రఖ్యాత ఇండో-ఆంగ్లియన్ రచయిత. పత్రికా రచయిత. నవలాకారుడు. విఖ్యాత కాలమిస్ట్. ఢిల్లీ, లాహోర్, లండన్‌లలో (ఎల్ఎల్ఎం) చదివారు. కొద్దికాలం లాహోర్ హైకోర్టులో న్యాయవాద వృత్తిని అభ్యసిం చారు. బ్రిటిష్‌వారు దేశం విడిచి వెళ్లడానికి కొద్ది ముందే భారత విదేశాంగ విభాగంలో చేరారు. ఆకాశవాణిలో, యునెస్కోలో పనిచేశారు. కొన్ని దినపత్రికలలో, వారపత్రికలలో పనిచేశారు. ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా, నేషనల్ హెరాల్డ్ పత్రికలకు సంపాదకులుగా పనిచేశారు. ఇందిరా గాంధీ సిఫారసుతో హిందూస్తాన్ టైమ్స్‌కు సంపాదకుడయ్యారు. ఎన్నో కథలు రాశారు. ఆయన నవల 'ట్రెయిన్ టు పాకిస్తాన్' దేశ విభజన నాటి విషాదాన్ని, విద్వేషాలను చిత్రించింది. రంజిత్‌సింగ్ చరిత్ర, సిక్కుల చరిత్ర, గదర్ పార్టీ చరిత్రల గురించి కూడా ఆయన రాశారు. 1980-1986 మధ్య రాజ్యసభ సభ్యుడు. 1974లో పద్మభూషణ్ పురస్కారం అందుకున్నారు. అయితే ఆపరేషన్ బ్లూస్టార్ (అమృత్‌సర్ స్వర్ణాలయంపై సైనిక చర్య)కు నిరసనగా ఆ పురస్కారాన్ని వాపసు ఇచ్చారు.అయితే 2007లో మళ్లీ పద్మ విభూషణ్ పురస్కారం స్వీకరించారు.

కథ

చివరి డాక్టర్ లక్ష్మీ రాఘవ



"రామ్మా నందితా! ఊ నీ గురించే ఆలోచిస్తున్నా.." నవ్వుతూ ఆహ్వానించాడు శంకరరావు.

"చెప్పండి అంకుల్.. ఈ రోజు నేను తీరికగా ఉన్నాను.." అని అతని టేబుల్ దగ్గర కుర్చీలో కూర్చుంది నందిత.

వాళ్లు మాట్లాడుతూ ఉంటే తన గది నుండే గమనిస్తూ సంతోషపడ్డాడు రాకేశ్. ఒక గంట తరువాత నందిత వెళ్లి పోయింది. ఆ రోజు సాయంకాలమే నందితను తన క్లినిక్‌లో కలిశాడు.

"మీ నాన్న గురించిన బెంగ అక్కరలేదు రాకేశ్. ఇప్పుడు ఆయన ఇంకో ప్రపంచంలో తొంగి చూడాలని అనుకుంటున్నాడు.. మీ అమ్మ పోయిన బాధలో మొదట కొన్ని నెలలు ఆయన మానసికంగా ఆవేదనలో ఉండిపోతున్నాడని నీవు కంగారు పడి ఉండవచ్చు. కానీ ఆయన ధోరణి ఇప్పుడు మారింది.."

"నందితా! ఆయన ప్రొఫెసర్ ఉద్యోగం చేసినప్పుడు రీసర్చ్ పేపర్స్ కోసం ఎంత సీరియస్‌గా పని చేసేవారో నాకు తెలుసు. అమ్మ చనిపోయిన మూడు నెలలు నాన్న స్తబ్ధతను చూసి భయపడ్డా. డాక్టర్ దగ్గరికి వెడదామంటే..' 'వద్దు.. వాళ్లు నిద్రకు మాత్రలు ఇస్తారు' అన్నారు. అసలే ఆయన సబ్జక్ట్ కెమిస్ట్రీ. ఏమందు దేనికి పనిచేస్తుందో తెలుసు. అందుకే నీదగ్గరికి వచ్చాను... నిన్ను నాన్నకు పరిచయం చేశాక కాస్త మెరుగనిపిస్తోంది..ఆయనకు నీ వృత్తి తెలియకపోవడంతో ఫ్రీగా ఉంటున్నాడు. కానీ ఈమధ్య మరీ గంటల తరబడి గదిలొనే కూర్చుని ఏమి చేస్తున్నాడో తెలియటం లేదు. నా దగ్గర దాస్తున్నాడు.. అందుకే .." రాకేశ్ మాటల్లో ఆరాటం తెలుస్తోంది నందితకు.

"ఎక్కువగా ఆలోచించకు రాకేశ్. త్వరలో నీ ప్రశ్నలకు సమాధానం చెబుతా... ప్రస్తుతం మీ నాన్నకు 'ఎవరికీ చెప్పనని మాట ఇచ్చా..'అన్న నందిత మాటలకు ఆశ్చర్యపోతూ

"అదేంటి.. నీవు కూడా నాతో చెప్పకుండా ..."

"అవును. నేను నీకు ఎంత ఫ్రెండ్ అయినా సైకాలజిస్ట్‌ని ... నీవు మీ నాన్నను నా క్లయింట్ గా అప్పగించావు... కొద్ది రోజుల్లో నీకు వివరంగా చెబుతాను. వింటే నీవే ఆశ్చర్యపడేలా ..."నందిత నవ్వుతూ అన్నా రాకేశ్‌కు మనసు కొద్దిగా బాధ కలిగింది. కానీ మాట్లాడే పరిస్థితి లేదని ఊరుకున్నాడు.

ఒక వారం రోజుల తర్వాత నందిత క్లినిక్‌కు

పుస్తకం

భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన

రమ్మంది. ఆఫీసు నుంచి నేరుగా వెళ్లాడు.

"ఈ రోజు నీకు మీ నాన్న గురించి చెప్పే సమయం వచ్చింది..."

"త్వరగా చెప్పు ప్లీజ్.."ముందుకు వంగి నందిత ముఖంలోకి చూస్తూ అన్నాడు.

"నీవు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఎంత ముందుకు వెళ్లావో నాకు తెలియదు కానీ కెమిస్ట్రీ చదివిన మీ నాన్నగారు మనిషికి సంబంధించిన భావనల ప్రభావాన్ని తన ఆలోచనలతో ఎంతో ముందుకు నడిపించారు.."

"అదేంటి?నాకు అర్థం కావటం లేదు.." భయంగా చూశాడు రాకేశ్.

"నాకూ అలాగే అనిపించింది మొదట కానీ ఆ ఆలోచన వెనుక ఉన్న తపన అర్థం చేసుకున్నా.. ఎన్నో ఏళ్ల అనుబంధం వారిది. భార్యను పోగొట్టుకున్నాక చాలా బాధ పడ్డారు. బయటకు చెప్పుకోవడం ఇష్టం లేదు... ఆయన స్తబ్ధత నిన్ను కంగారు పెడుతోందని తానే ఇంకోవిధంగా ఆలోచన చేసి ఒక రీసర్చ్‌లాగా ఎన్నో తెలుసుకుని.. చివరకు అది ఎంత వరకూ సమంజసం అన్న భావన కలిగాక అంతా ఒక కథ లాగా రాశారు..."

"కథనా ???" రాకేశ్ నోరు మూత పడలేదు కాస్సేపు.

"అవును కథే! అలాగ ఎందుకు అంటే రీసర్చ్ పేపర్ కన్నా ఒక కథ అందరినీ చేరుతుంది. ఎందుకంటే కథకు ఒక ముగింపు ఇవ్వచ్చు. ఆయన రాసిన విధానం చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను రాకేశ్.." అంటూ ఒక ఫైల్ తీసి అతని చేతిలో పెట్టింది.

"మొదట నీవు చదువు అర్థం అవుతుంది.. అతనిలో ఒక రీసెర్చ్ బుర్రనే కాకుండా మంచి కథకుడు ఉన్నాడు. అతను నార్మల్‌గా ఉండాలంటే ఇదే ఆలోచనలతో ఎన్నో రాయచ్చు.. అది ఊహానే కాదు ముందుకు జరగబోయేది ఇదేనేమో అని అనిపించేంతగా ఆదరిస్తారు.." అంటూ లేచి నందిత "పూర్తి చదివాక చెప్పు.." అని లేచింది..

"అన్నట్టు ఈ ఫైల్ తిరిగి నాకే ఇవ్వు."అని హెచ్చరించింది.

ఇంటికి వచ్చిన రాకేశ్ ఆ రాత్రి చదవటం మొదలు పెట్టాడు..కథ శీర్షికే ఆసక్తిని పెంచింది!

"చివరి జ్ఞాపకం"

భార్య సుజాతను యూనిట్ బయట నుంచి చూస్తున్నాడు శంకర్. ఐసీయూ లో ప్రత్యేక విభాగం అది. అక్కడ పేషంట్ ను ఎప్పుడైనా చూడటానికి అనుమతి ఉంది.

ఆక్సిడెంట్ జరిగి ఐదు రోజులు..కారులో ఇద్దరూ ఉన్నా ఆక్సిడెంట్ అయినప్పుడు సుజాత వైపున ఉన్న భాగం పక్కకు పడి తల భాగం బాగా దెబ్బతింది. తను చిన్న గాయాలతో రెండు రోజుల్లోనే తేరు కున్నాడు. సుజాతను చాలా విధాలుగా మానిటర్ చేస్తూ ట్రీట్మెంట్ ఇస్తున్నారు.శంకర్ ఎక్కువ భాగం హాస్పిటల్‌లోనే గడుపుతున్నాడు.. ముప్పై ఏళ్ల కాపురం.. ఎందుకో సుజాతని ఇలా చూడటానికి కావటం లేదు. కళ్లలో నీరు తిరిగింది.. తుదుచుకో బోతూ ఉండగా భుజం మీద చేయి పడింది. వెనక్కి తిరిగితే కొడుకు రాకీతో బాటు అతని చిన్ననాటి స్నేహితుడు అనంత్..చిన్నగా తల ఉపాడు అనంత్. తర్వాత విజిటర్స్ రూమ్‌లోకి వెళ్లారు.

రాకీ "నాన్నా, నేను ఆఫీసుకి వెళ్లాలి. మీరు అనంత్‌తో మాట్లాడండి..''అని చేయి తట్టి వెళ్లిపోయాడు.

"అంకుల్! మీరు ఒకసారి నా లాబ్‌కి రావాలి.." అన్నాడు అనంత్ అభ్యర్థనగా.

"ఎక్కడికీ పోవాలనిపించదు అనంత్. నీకు తెలుసు మా గురించి.."గొంతు గద్గదమైంది.

"తెలుసు అంకుల్.. అందుకే మిమ్మల్ని రమ్మంటు న్నాను."

"సరే వస్తాను. నేను వచ్చినప్పుడు నీవు ఫ్రీగా ఉంటావో లేదో.."

"అదేం లేదు. మీరు రావాలి అంతే .." భరోసాగా అన్నాడు.

అతను వెళ్లాక శంకర్‌కి కుతూహలం పెరిగింది. దానికి తోడు మార్పు కోసమైనా అనంత్‌ను కలవాలని మరురోజే అతని లాబ్‌కి వెళ్లాడు.

అక్కడ వివిధ రకాల సిస్టమ్‌లు ఉన్నాయి.

''ఇన్నిటితో పనిచేస్తావా?..''ఆశ్చర్యంగా అడిగాడు.

"అవును అంకుల్. మీరు కూర్చోండి. టీ తాగుతూ మాట్లాడుకుందాం" అని రిలాక్స్ చేశాడు.

"మీకు నేను చేస్తున్న రీసెర్చ్ గురించి చెబుతాను.."

"నాకెందుకు??"

"ఆ ప్రశ్న నేను చెప్పింది విన్నాక అడుగుదురు గానీ.." అని మొదలు పెట్టాడు

"అంటే.." అతని ప్రశ్నకు జవాబు ఇవ్వకుండా మొదలు పెట్టాడు అనంత్.

"మీరెప్పుడైనా "మెమరీ క్లౌడ్ టెక్నాలజీ" గురించి విన్నారా?"

"పేరు విన్నాను కానీ దాని మీద అంత దృష్టి పెట్టలేదు."

"ఇప్పుడు నేను చేస్తున్నరీసర్చ్ దాని మీదే. కొంచెం శ్రద్ధగా వినండి"

"నేను ఇప్పుడు వినాలా?" అనాసక్తిగా చూశాడు.

"అవును.మీకే ఉపయోగపడుతుంది" అనంత్ మాటలకు మౌనంగా కూర్చున్నాడు.

రచయిత్రి పరిచయం

ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా కురబలకోటకు చెందిన డాక్టర్ లక్ష్మీ రాఘవ హైదరాబాద్‌లో వనితా మహా విద్యాలయలో జంతుశాస్త్ర విభాగంలో రీడర్‌గా పదవీ విరమణ పొందారు. మొదటి కథ ఆంధ్రసచిత్ర వార పత్రికలో (1966) ప్రచురితమైంది. రెండు వందలకు పైగా కథలు రాశారు. తొమ్మిది కథా సంపుటాలు వెలువరించారు. వాటిలో రెండు కన్నడంలోకి తర్జుమా అయ్యాయి. రచనా వ్యాంసంగతో పాటు కళలపై ఆసక్తి గల ఆమె కొన్ని చిత్రకళా ప్రదర్శనలు నిర్వహించారు.

9440124700

"మెమరీ క్లౌడ్ టెక్నాలజీ ఒక అద్భుతం. అది కేవలం యంత్రాల ఆవిష్కరణ కాదు, మనసుల రక్షకురాలు. మనిషి మెదడులోని ప్రతి జ్ఞాపకాన్ని, ప్రతి భావాన్ని ప్రత్యేక న్యూరో-స్కానర్ సేకరించి, క్వాంటం సర్వర్లలో భద్రపరుస్తుంది. దాంతో ఒక మనిషి శరీరం లేకపోయినా, అతని స్వరం, ఆలోచన, ఆప్యాయత అంతా అదేవిధంగా హోలోగ్రామ్ రూపంలో మళ్లీ ప్రత్యక్షమవుతాయి. నిజానికి మరణాన్ని ఆపలేము కానీ ప్రేమను ఎప్పటికీ మాయమవకుండా కాపాడు కోవచ్చు.."

"అవునా?? ఇంకొంచెం వివరణ కావాలి" అతనిలోని ప్రొఫెసర్ మేల్కొన్నాడు.

"తప్పకుండా, మీలాంటి వారికే పూర్తిగా తెలియాలి..

కొన్నేళ్లుగా వైద్య విజ్ఞానంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. వాటిలో అతి గొప్పది మెమరీ క్లౌడ్ టెక్నాలజీ. ప్రత్యేక న్యూరో-స్కానర్ ద్వారా మానవ మెదడులోని న్యూరాన్ల జ్ఞాపకాలు, భావోద్వేగ ముద్రలు అన్నీ చదివి, వాటిని క్వాంటం-డిఎన్ఏ సర్వర్లలో ఎన్‌కోడ్ చేస్తారు. ఈ విధంగా భద్రపరిచిన జ్ఞాపకాలు కేవలం మనసు చిత్రాల్లా కాకుండా, ఆ వ్యక్తి ఆలోచన, మాటల తీరును కూడా పునరావృతం చేస్తాయి. ఆ డేటాను హోలోగ్రామ్ లేదా డిజిటల్ రూపంలో చూపిస్తుంది.అది కేవలం స్మృతుల భాండాగారం కాదు, ఒక కొత్త జీవన విస్తరణ అనే భావనను వస్తుంది ఎందుకంటే హోలోగ్రామ్ రూపం చనిపోయిన మనిషిని మళ్లీ ప్రత్యక్షంగా చూస్తున్నట్లే అనిపిస్తుంది...."

"నిజంగా??" శంకర్ ఆశ్చర్యంగా అన్నాడు.

"అంకుల్, ఇది నిజం"

శంకర్ వెంటనే అనంత్ చేయి పట్టుకుని "అయితే సుజాతకి ఏమైనా అయినా జీవితాంతం ఇలా ఉంచుకోవచ్చునా??" ఆర్తిగా అడిగాడు.

"అదే చెప్పబోతున్నాను. ఆంటీ ఆరోగ్యం చాలా ఆందోళన కలిగిస్తూ ఉది. అలాటప్పుడు ఈ పరిస్థితిలో ఆమెను మెమరీ క్లౌడ్‌లో నమోదు చేసుకుంటే, ఆమె హోలోగ్రామ్ రూపంలో తిరిగి మీతో మాట్లాడగ లదు.."

"ఇంకోసారి చెప్పు అనంత్" ఆతృత అంతా మాటల్లోనే తెలుస్తూంది.

"సుజా ఆంటీ శరీరం మృతి చెందవచ్చు. కానీ ఆమె మనస్సు మాత్రం డిజిటల్‌గా నిలిచి ఉంటుంది. తన జ్ఞాపకాలను, భావాలను పంచుకునేలా చేయ్యచ్చు" అనంత్ ఆపాడు.

శంకర్ మళ్లీ అనంత్ చేయి పట్టుకున్నాడు

''టెక్నాలజీలో ఇంత ఊహించలేని స్థాయి వస్తుందనుకోలేదు అనంత్. నీ పేరు సాక్షిగా "అనంతం" అన్న పదానికి నిర్వచనంలా నిలిచావు.." అంటూ నమోదు చేయడానికి ప్రక్రియ ఎలా మొదలు పెట్టాలో తెలుసుకున్నాడు.

రెండురోజులు వరసగా అనంత్‌ను కలిశాడు.

* * *

వారం రోజుల్లో సుజా కొద్దిగా కొలుకున్నట్లు కనిపించినా లాభం లేక పోయింది. శంకర్, రాకీ చాలా బాధ పడ్డారు..

అన్ని కార్యక్రమాలూ ముగిశాక అనంత్ చెప్పిన రోజు శంకర్ మెమరీ క్లౌడ్ సెంటర్‌కు వెళ్లాడు.

అనంత్ ఆయనను ఒక పారదర్శక గదిలో కూర్చోబెట్టాడు

కంట్రోల్ ప్యానెల్ ఆన్ చేశారు.

ఒక కాంతి వెలిగింది.

అకస్మాత్తుగా ఎదురుగా సుజాత రూపం హోలోగ్రామ్‌గా ప్రత్యక్షమైంది.

అదే చూపు,అదే స్వరం,అదే ప్రేమ !!!

అప్రయత్నంగా "సుజా " అన్నాడు ఆశ్చర్యంగా.

''ఎలా ఉన్నారు?''ఆమె స్వరంలో మాట వినబడిన ఆ క్షణంలో, మృతితో వేరుపడిన దూరం అతనికి మాయం అయింది...

వెంటనే రాకీ, అనంత్‌లతో మాట్లాడి హోలోగ్రామ్ ఏర్పాట్లు ఇంట్లోనే చేసుకున్నాడు.

రోజుకోసారి భార్యతో మాట్లాడేవాడు. వారి జ్ఞాపకాలను మళ్లీ మళ్లీ గుర్తు చేసుకుంటూ "జీవితం తిరిగి వచ్చింది"అనుకునేవాడు.

ఒక్కోసారి రాత్రిళ్లూ ఆ హోలోగ్రామ్ పక్కన కూర్చుని నిద్రపోయేవాడు.

కానీ కొన్నిరోజుల తర్వాత అతను ఒక వింత గమనించాడు.

"రాకీ ప్రొమోషన్ చాలా సంతోషకరమైన విషయం కదా" అని ఒక రోజు సుజాత అనడంతో అతనికి సందేహం వచ్చింది.. ఇది సుజాత ఆలోచనా? లేక హోలోగ్రామ్ తెలివా?? అని ఎందుకంటే

ముందురోజే ఈ విషయం రాకీ చెప్పడం, తను ఆలోచించడం గుర్తుకు వచ్చింది.అంటే... సుజాత గతాన్ని మాత్రమే కాదు... ఇప్పటి వ్యక్తిగత ఆలోచనలు కూడా ముందుగానే తెలిసినట్టుగా ఎలా మాట్లాడుతుంది?తనకు సంబంధించిన భవిష్యత్తు విషయాలను కూడా ఊహించగలదా??

రెండు రోజుల్లో ఆ ఊహ నిజమవడంతో అతనికి ఆశ్చర్యం వేసింది.

అతను వెంటనే కంపెనీని ప్రశ్నించాడు.

వారు గంభీరంగా సమాధానమిచ్చారు "మెమరీ క్లౌడ్ కేవలం జ్ఞాపకాలను నిల్వ చేయదు. అది AI సాయంతో ఆ వ్యక్తి వ్యక్తిత్వాన్ని ముందుకు తీసుకెళ్తుంది. అంటే మీ భార్య హోలోగ్రామ్ ఇప్పుడు ఒకకొత్త చైతన్యంపొందింది."

అప్పటి నుంచీ హోలోగ్రామ్‌ల తీరును గమనించ సాగాడు.

ఒక రోజు రాకీ ఆఫీసులో కొత్తగా వచ్చిన శ్రీజ అనే అమ్మాయి గురించి చెప్పాడు.. క్రమంగా రాకీ దినచర్యలో మార్పులు, మాటల్లో ఎక్కువగా శ్రీజ ప్రస్తావన రావటం గమనించాడు. రాకీ గురించిన విషయం సుజాతతో పంచుకోవాలనిపించింది.

"రాకీకి పెళ్లి వయసు వచ్చింది.."అన్నాడు

"తెలుసు మీరు అదే ఆలోచిస్తున్నారు కదా. శ్రీజ మంచి అమ్మాయే కానీ రాకీకి అన్ని విధాలా సరిపోతుందా చూడాలి.."

"అదే నేను రాకీని అడుగుతున్నాను. ఆమెను ఇంటికి తీసుకుని వద్దామంటే ప్రాజెక్ట్ అయిపోనీ అన్నదని చెప్పాడు."

"అలా అయితే ఆ అమ్మాయికి తన పని మీదే ఎక్కువ మక్కువ ఉన్నట్టు. రాకీకి ప్రేమగా చూసుకునే అమ్మాయి కావాలి. మరోసారి ఆలోచించండి."

"అలా ఎందుకు అనుకోవాలి? ఇప్పుడు అందరూ మొదట ఆలోచించేది కెరీరు గురించే కదా.."

"కెరీరు ముఖ్యమైనా జీవితం ఆనందంగా ఉండటానికి అన్ని విధాలా తోడుగా, ప్రేమతో ఉండే అమ్మాయి కావాలి.. కావాలంటే బోలెడు మంది క్యూ కడతారు రాకీకి." గంభీరంగా వినిపించింది సుజాత గొంతు.

ఆరోజు మొదటి సారిగా శంకర్ తనుఈ క్లౌడ్ హోలోగ్రామ్ అధీనంలోనే ఉండి స్వతంత్రంగా

ఒక రోజు రాకీ ఆఫీసులో కొత్తగా వచ్చిన శ్రీజ అన్న అమ్మాయి గురించి చెప్పాడు..

క్రమంగా రాకీ దినచర్యలో మార్పులు, మాటల్లో ఎక్కువగా శ్రీజ ప్రస్తావన రావటం గమనించాడు. రాకీ గురించిన విషయం సుజాతతో పంచుకోవాలనిపించింది. "రాకీకి పెళ్లి వయసు వచ్చింది.." అన్నాడు "తెలుసు మీరు అదే ఆలోచిస్తున్నారు కదా. శ్రీజ మంచి అమ్మాయే కానీ రాకీకి అన్ని విధాలా సరిపోతుందా చూడాలి.."

ఆలోచించలేక పోతున్నాడా? అన్న అనుమానం వచ్చింది.

సుజాతతో తన జ్ఞాపకాలు శాశ్వతంగా ఉండటం కోసం ఇలా హోలోగ్రామ్‌లో ఉండాలనుకున్నాడు. ఇప్పుడు సుజాత కృతిమ మేధస్సు పెరిగి కొత్త చైతన్యంతో రాకీ జీవితానికి కూడా చుక్కానిగా మారితే ఎంతవరకూ సమంజసం? తన జ్ఞాపకాలు ముఖ్యమా? భవిష్యత్తు నిర్ణయాలపై అభిప్రాయాలు ముఖ్యమా? ఇవి మనశ్శాంతిని ఇస్తాయా??

రాత్రంతా నిద్ర పట్టలేదు..

భార్య జ్ఞాపకాలే తనకు అజరామృతం కావచ్చు కానీ టెక్నాలజీ ఎంతో అద్భుతంగా ఎదిగిందని! చనిపోయిన వాళ్లతో ఇలా జీవించడం ప్రకృతి వ్యతిరేకం కాదా? మనిషి మరణం నిజమని అంగీకరించకపోతే, జీవితం విలువే కోల్పోతుంది.

తెల్లారుజామున ఆలోచనలకు ఒక స్పష్టత వచ్చింది.

మరుసటి ఉదయం శంకర్ హోలోగ్రామ్ ముందు నిలబడి...."సుజా! నువ్వు నా గుండెలో శాశ్వతంగా ఉంటావు. కానీ మేము ఇప్పుడు ముందుకు సాగాలి అంటే వియోగం తప్పదు. క్షమించు"

సిస్టమ్‌ను ఆపేసాడు.

హోలోగ్రామ్ కాంతి క్రమంగా మాయమైంది.

గదిలో నిశ్శబ్దం..

ఆ క్షణాన అతను హోలోగ్రామ్‌ను విడిచి పెట్టాడు.. కానీ ఆమె జ్ఞాపకం శాశ్వతంగా అతనిలోనే ఉంది.

ఇన్ని రోజులూ మరణానికి ఒక సాంకేతిక ప్రత్యామ్నాయం లభించింది అనుకున్నా, హెలోగ్రామ్ గతాన్ని దగ్గర చేసినా..నిజమైన జీవితం ప్రస్తుతాన్ని అంగీకరించడం, భవిష్యత్తును నిర్మించడం... అంతే..

ఆ భావనతో అతని హృదయంలో ఒక నిండుదనం!

* * *

కథ చదివాక రాకేశ్ కుర్చీలో వెనక్కి వాలి హాయిగా చిరునవ్వు నవ్వుకున్నాడు.

నాన్న తన మనసులో భావనల మార్పిడి ఎంత అందంగా మలచుకున్నాడో స్పష్టంగా తెలుస్తోంది.

నాన్న ఆలోచన ఒకవ్యక్తిగత అనుబంధం నుంచి స్వతంత్రత దిశగా వెళ్తుంది.

అంటే... 'మరణాన్ని అంగీకరించడం, ప్రస్తుతం బ్రతకడం' అన్న సూత్రాన్ని అనుసరించగలడు.ఎంత టెక్నాలజీ పెరిగినా మానవ విలువలు ఎప్పటికీ మెరుస్తూనే ఉంటాయి.

రాకీకి ఇప్పుడు మనసు ప్రశాంతంగా ఉంది..ఈ విశ్లేషణకు సహకరించిన నందితకు కృతజ్ఞతలు చెప్పుకున్నాడు మనసులోనే... ★

కొన్ని దశాబ్దాల క్రితం రుతువుల క్రమంలో స్థిరత్వం, సమతుల్య రుతు ప్రభావం ఉండేది. ఈ మధ్యకాలంలో, ముఖ్యంగా గత 2,3 దశాబ్దాలలో వాతావరణంలో విపరీత మార్పులు సంభవించి రుతుధర్మంలో విపరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఫలితమే– అకాల వర్షాలు, విపరీత మైన వరదలు, భీకర తుపానులు. ఊళ్లు, నగరాలు, నదీపరీవాహక ప్రదేశాలు, పీఠభూములు అనే తేడా లేకుండా అన్ని చోట్లా వరదలతో జనజీవనం అతలాకుతలమవుతోంది. ఊళ్లు, నగరాలు మునిగిపోవడమే కాదు ఆస్తి, వంటల, ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయి. ప్రకృతి ప్రకోపంతో పాటు మానవ తప్పిదాలు కూడా ఇందుకు ముఖ్య కారణాలుగా పేర్కొనవచ్చు. ఒకప్పుడు వర్షాకాలంలోనే నదులు, జలాశయాలు, పెద్ద పెద్ద కాలువలు ఉన్న చోట్లలో వరదలు వచ్చేవి. ఆస్తి, ప్రాణనష్టాలు కూడా అంతంత మాత్రంగానే ఉండేవి. ఇప్పుడు నగరాలకూ ఈ బెడద పెరిగింది. ప్రతిచోటా అతి వర్షాలు, తుపానులు, వరదలతో జనజీవనం స్థంభించిపోతున్నది. శాస్త్రీయ దృక్కోణం (సైంటిఫిక్ వ్యూ)లో సమస్యను పరిశీలిస్తే సామాజిక దృక్కోణంలో విశ్లేషించుకుని నష్ట నివారణ చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది.

మానవ తప్పిదాలతో

ప్రకృతి ప్రకోపాలకు నిర్దిష్ట కారణాలు ఉన్నాయనే వాతావరణ పరిశోధన విభాగం అంచనా. దేశంలో అధిక భూభాగం తూర్పున బంగాళాఖాతం, పశ్చిమంలో అరేబియా సముద్ర తీరం ఉన్నాయి. ముఖ్యంగా బంగాళాఖాతంలో అల్ప పీడనాలు ఎక్కువ. అరేబియా సముద్రంలో తుపానులు వచ్చే అవకాశాలు పెరుగుతున్నాయి. కాబట్టే మన దేశానికి తుపానుల ద్వారా వానలు, వరదలు వచ్చే అవకాశాలు ఎక్కువే నని వాతావరణ విభాగం పేర్కొంటోంది. ఆ సముద్రాల వల్ల ప్రభావితమయ్యే రాష్ట్రాలను తుపాను ప్రభావిత రాష్ట్రాలు (సైక్లోన్ హాట్ స్పాట్స్) అంటారు. పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌లను మేజర్ హాట్ స్పాట్స్ అంటారు కూడా. సాధారణంగా అధిక తుపానులు బంగాళాఖాతంలోనూ, కొద్ది సంఖ్యలో అరేబియా సముద్రంలోనూ సంభవిస్తూ ఉంటాయి. 2024 సంవత్సరంలో బంగాళాఖాతంలో మూడు, అరేబియా సముద్రంలో ఒకటి తీవ్ర తుపానులు వచ్చిన సంగతి ఇక్కడ గుర్తు చేసుకోవాలి.

తుపానులతో సంబంధం లేకుండా వర్షా కాలంలో దేశంలోని అన్ని ప్రాంతాలలోను వర్షాలు సాధారణంగా, సమానంగా పడకుండా కొన్ని ప్రాంతాల్లో ఎక్కువ, కొన్నిప్రాంతాల్లో తక్కువగానూ పడుతున్నాయి. అధిక వర్షపాతం నమోదైన ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. ఉదాహరణకు 2024లో సెంట్రల్ పెనిన్సులార్ ఏరియాస్‌లో ఎక్కువగానూ ఈశాన్య ప్రాంతాలలో తక్కువగానూ వర్షాలు నమోదయినాయి. విపరీత వాతావరణ పరిస్థితులను చూస్తే, 2024 సంవత్సరంలో 274 రోజులలో దాదాపు 255 రోజులు ఈ విపరీత వాతావరణ పరిస్థితుల వల్ల భారీ వర్షాలు, వరదలు, కొండ చరియలు పడి దాదాపు 1900 మంది వరకు ప్రాణాలు కోల్పోయారని వాతావరణ శాఖ పేర్కొన్నట్లుగా నివేదికలు చెబున్నాయి. అలాగే తుపానుల సంఖ్య చూస్తే 2024లో 12 సంభవించాయి. ఇది సరాసరి ఒక సంవత్సరంలో నమోదైన 11.2 తుపానుల కంటే ఎక్కువే. వీటిలో 4 అత్యంత తీవ్రమైనవని చెప్పారు.

వాతావరణంలో మార్పులను గమనించి మనకు సూచించే శక్తి సామర్థ్యాలను భారత వాతావరణ పరిశోధన విభాగం గణనీయంగా అభివృద్ధి పరచుకొంది. ఇవి అత్యాధునికమైనవి, దేశంలో తయారైనవి కూడా. దీనినే "డెసిషన్ సపోర్ట్ సిస్టం అండ్ మల్టీ మోడల్ ఎన్సెంబ్లె ఫోర్ కాస్టింగ్ సిస్టం" అంటారు. దీనిద్వారా వాతావరణంలోని తీవ్రతర మార్పులను కచ్చితంగా నిర్ధారించి సరైన, తగిన సూచనలను ప్రభుత్వానికి, ప్రజలకు ఇవ్వడంలో వాతావరణ విభాగం కీలక పాత్ర పోషిస్తోంది. తద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ఆస్తి, ప్రాణనష్టాలు తగ్గించడానికి లేదా నివారించడానికి వీలవుతోంది. ఒక్కొక్కసారి వాతావరణ విభాగం అంచనాలు తప్పవచ్చు. అయితే ఈ వ్యత్యాసాలు అనుమతించిన పరిధుల (విథిన్ అక్సెప్టబుల్ మార్జిన్ అఫ్ ఎర్రర్) లోనే ఉండడం మన వాతావరణ విభాగం ఉత్తమ కుశలతా ప్రమాణాలను వెల్లడిస్తున్నది. దీనిద్వారా వాతావరణ విభాగం జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, ఇతర సంబంధిత సంస్థలతో అనుసంధానమై వాతావరణ సంబంధ విపత్తుల గురించి ముందే హెచ్చరికలు (అలెర్ట్స్), సైక్లోన్స్, హెవీ రైన్స్‌టైమ్స్‌లో ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేయడం వల్ల ప్రభుత్వాలు తగు జాగ్రత్తలు, సహాయక చర్యలు తీసుకోవడానికి వీలుపడుతోంది. అయినా ఒక్కొక్కసారి తీవ్ర నష్టాలు తప్పడం లేదు. దీన్ని ప్రకృతి ప్రకోపంగా పరిగణించ వచ్చు. అయితే వాతావరణంలో విపరీత మార్పులకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యం ఒక కారణమని అంగీకరించాలి. దానివల్ల సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, తుపానులు, వానలు, వరదలు సంభవించి, ప్రకృతి ప్రకోపానికి ఒక ముఖ్య కారణం.

> మన పురాణాల్లో వ్యాసుడు సముద్రాన్ని ఔపోశన పట్టినట్లు, పరశురాముడు సముద్రాన్ని గీత గీసి వెనుకకు పంపినట్లు, శ్రీరాముడు సముద్రాన్ని ఎండబెట్టేస్తానని బెదిరించినట్లు ప్రస్తావనలు ఉన్నాయి. అంటే వారు ప్రకృతి మీద సముద్రం మీద పూర్తి నియంత్రణ కలిగిన శక్తిమంతులు. ఈ కలియుగంలో అంతటి శక్తిమంతులను ఊహించలేం. మనం ప్రకృతిని శాశించలేం కాబట్టి ప్రకృతిని గౌరవించి కాలుష్యం తగ్గిస్తే కొంతవరకు ఈ ఆకస్మిక తుపానులు, వరదలు తగ్గించవచ్చు.

తుపానులూ, తత్సంబంధిత వర్షాలూ, వరదలూ ప్రపంచ దేశాల సముద్రతీరాలలోను సంభవిస్తాయి. కాబట్టి ప్రపంచం దృక్పథం (గ్లోబల్ వ్యూ) ఎలా ఉందో గమనించాలి. వాటిని భూమిపైకి ప్రయాణించే ఉష్ణ మండల తుపానులు (ల్యాండ్ ఫాలింగ్ ట్రాపికల్ సైక్లోన్స్) అంటారు. ఇవి ఎక్కువగా దేశాలకు ఉత్తరంలో ఉన్న సముద్రం వల్ల వస్తాయి. మన దేశానికి తూర్పు ఉత్తరాన, పశ్చిమ ఉత్తరాన రెండూవైపులా సముద్రం ఉండటం వల్ల ఉష్ణ మండల తుపానులు (ట్రాపికల్ సైక్లోన్స్) ఎక్కువే. అంచనాల ప్రకారం ప్రపంచంలో సంభవించే ల్యాండ్ ఫాలింగ్ ట్రాపికల్ సైక్లోన్స్‌లో దాదాపు 5 శాతం మన దేశంలోనే సంభవిస్తాయట. విపరీత వానలు, వరదలు తీర ప్రాంత భూమిమీద సంభవించడం ఈ ట్రాపికల్ సైక్లోన్‌ల ప్రత్యేకత.

వర్షాలు, తుపానుల గురించి చెబుతుంటే వినిపించే పేర్లు ఎల్ నినో–లా నినో. వీటి ప్రభావాలు (ఎఫెక్ట్స్) ఏమిటి? ఎల్‌నినో అంటే వర్షభావ పరిస్థితులు. దీనివల్ల భూమి ఉపరితలం నుంచి వేడి గాలులు వీచి సముద్రాల ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. తద్వారా సముద్ర పీడనాల్లో మార్పులు సంభవించి తుపానులు, వర్షాలు, వరదలు వస్తున్నాయి. ఈ

తేనే ప్రకృతి విలయం

ఎల్‌నినోలకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యం దోహదం చేస్తోందని అంచనా. అలాగే లానినో అంటే కొన్ని ప్రాంతాల్లో అతి శీతల పరిస్థితులు ఏర్పడి అధిక వర్షపాతం ఏర్పడడం. మనదేశంలో ఎల్‌నినో, లా నినో పరిస్థితులు కూడా విపరీత వాతావరణ విపత్తు లేర్పడడానికి కారణాలుగా భావించవచ్చు.

కరుగుతున్న హిమనీ నదాలవల్ల క్లౌడ్ బరస్ట్, వానలు, వరదలు కూడా మన దేశంలో సంభవించడం ఈ మధ్య కాలంలో పరిపాటి అయింది. ఇలా అనేక కారణాల వల్ల మన దేశంలోని వివిధ ప్రాంతాలు ఆకస్మిక -అత్యధిక వర్షపాతంతో వరదలకు నెలవుగా మారింది. అత్యధిక వర్షపాతం తద్వారా వచ్చే వరదల నమన్యను ఎలా అధిగామించవొచ్చునన్నదే ఇప్పుడు ప్రశ్న. ఈ సమస్యను ఎలా ఆధిగమించడం అన్నది మనకు పెను సవాలు. దీనిని రెండు విధాలుగా ఎదుర్కొనవచ్చు అన్నది ఒక అభిప్రాయం.

మన పురాణాల్లో అగస్త్యుడు సముద్రాన్ని ఔపోశన పట్టినట్లు, పరశురాముడు సముద్రాన్ని గీత గీసి వెనుకకు పంపినట్లు, శ్రీరాముడు సముద్రాన్ని ఎండబెట్టేస్తానని బెదిరించినట్లు ప్రస్తావనలు ఉన్నాయి. అంటే వారు ప్రకృతి మీద సముద్రం మీద పూర్తి నియంత్రణ కలిగిన శక్తిమంతులు. ఈ కలియుగంలో అంతటి శక్తిమంతులను ఊహించలేం. మనం ప్రకృతిని శాసించలేం కాబట్టి ప్రకృతిని గౌరవించి కాలుష్యం తగ్గిస్తే కొంతవరకు ఈ ఆకస్మిక తుపానులు, వరదలు తగ్గించవచ్చు. ఇంతకు మించి మనం వాతావరణాన్ని నియంత్రించలేం. మరి రెండో పద్ధతి ఏమిటి?

మనం భవిష్యత్తులో ప్రణాళికాబద్ధంగా గ్రామాలు, పట్టణాలు, నగరాలు నిర్మించుకుంటే ఇంకా ప్రస్తుతం ఉన్న వ్యవస్థలో సమూల మార్పులు చేసి ఆకస్మిక వర్షాలు, వరదలు వచ్చినా ఆ నీరు పరిసరాలను ముంచేయకుండా మనం ఏర్పరచిన మార్గాల గుండా ప్రవహించి దగ్గరలోని నదుల ద్వారా సముద్రం లో కలిస్తే ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న ఆస్తి, ప్రాణనష్టాలను తగ్గించినవారం కాగలము. లేదా నివారించిన వారం కూడా కాగలం. ఇక్కడ ప్రస్తావించిన కొన్ని ఉదాహరణలు సమస్యను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడవచ్చు.

గత కొద్ది సంవత్సరాలుగా హైదరాబాదు - సికింద్రాబాద్ జంటనగరాలలో ఏ కొద్దిపాటి వర్షం పడినా రోడ్లు జలమయమవడం, డ్రైనేజీలు పొంగి మురికి కూపాలుగా మారడం, కాలనీలు మునిగి పోవడం, కార్లు, బైకులు కొట్టుకుపోవడం చూస్తున్నాం. దీనికి కారణం జనాభా పెరగడం, చెరువులు-కుంటల విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోవడం. నిజానికి జనాభా పెరిగితే దానికి అనుగుణంగా ఈ జలాశయాల విస్తీర్ణత, నగర డ్రైనేజీ వ్యవస్థ పెరిగి ఉండాల్సింది. కాని పరిస్థితి తారుమారయింది. అందుకే వర్షమొచ్చినపుడు కాలనీలు మునిగిపోవడం, సామాన్య ప్రజలు సర్వం కోల్పోవడం జరుగుతోంది. మూసీ నది పరిస్థితి గమనిస్తే ఒక నాటి విస్తీర్ణమెంత, ఈనాటి విస్తీర్ణమెంత? మూసీని రెండువైపులా ఆక్రమించి, మధ్యలో బస్టాండ్లు కట్టి విస్తీర్ణం తగ్గిస్తే ప్రక్క కాలనీలు మునగక ఏమౌతుంది? ఇలాంటి మానవ తప్పిదాలు జరుగుతుంటే మౌనం వహించి ప్రకృతిని నిందిస్తే ఏమి లాభం? అలాగే 2024లో విజయవాడ బుడమేరు పొంగి పలు కాలనీలు ఊహించని పరిమాణంలో మునిగి పోలేదా? ప్రజలు సర్వస్వం కోల్పోలేదా? బుడమేరు పొంగినపుడు వరదలను తట్టుకోవడానికి ఉన్న వరదమైదాన ప్రాంతం ఆక్రమణలకు గురై ఈ దుస్థితి రాలేదా? ఇది మానవ తప్పిదం కాదా? నిన్న, మొన్న వచ్చిన మొంథా తుపాను ఫలితంగా హన్మకొండ-వరంగల్ పూర్తిగా మునిగిపోలేదా? దీనికి అనంబద్ధ పట్టణీకరణ కారణం కాదని చెప్పగలరా? ఇలా ఎన్నో ఉదాహరణలున్నాయి.

ఇవే పరిస్థితులు దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలలో ఉన్నాయి. ఇలా పరిశీలిస్తే ప్రకృతి వైపరీత్యాలకు దీటుగా జరుగుతున్న మానవ తప్పిదాలు వరద పరిస్థితులు తీవ్రతరం కావడానికి మూలం కాదా అనే ప్రశ్న తలెత్తుతుంది? నానాటికీ పెరుగుతున్న ఆకాశహర్మ్యాలు, మెట్రో ఫ్లైఓవర్లు (ఈమధ్య ఫ్లైఓవర్ ల మీదకూడ వరదలొస్తున్నాయి) విశాలమైన రోడ్లు, పుట్టగొడుగుల్లా వెలుస్తున్న మాల్‌లు, అవసరం ఉన్నా లేకపోయినా నిర్మిస్తున్న గేటెడ్ కమ్యూనిటీ విల్లాస్‌ని చూస్తూ మనం అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నామని మురిసిపోతున్నాం. కాని వీటి మధ్యలో నీరు ఇంకాల్సిన భూభాగం లుప్తమవడం, వర్షపునీరు పారి దూరప్రాంతాలకు తీసుకెళ్లే నాలాలు క్రుంగి, కృశించి, అదే నీరు మురికితో కలిసి అవే ఆకాశహర్మ్యాల ప్రాంతాలలో, విశాలమైన-అందమైన రోడ్లమీద, కాలనీలలోకి, గేటెడ్ కమ్యూనిటీల్లోకి ప్రవేశించినపుడు విపత్తు నిర్వహణగా తూతూ మంత్రంగా చర్యలు చేపడితే ఏమిలాభం? కాబట్టి ఇప్పటికైనా సమగ్ర ప్రణాళికలను చేపట్టి, జలాశయాలను విస్తరించి, నీటి/మురుగు కాలువలను విస్తరించి వర్షపునీరు సునాయాసంగా దూరప్రాంతాలకు తరలిపోయేటట్లు చర్యలు తీసుకోవాలి. పట్టణాలను ప్రణాళిక బద్ధంగా విస్తరించే చర్యలు, కొత్త గ్రామాలూ, పట్టణాలూ ప్రణాళికాబద్ధంగా నిర్మించే ఆలోచనలూ ఉంటే అకాల, ఉధృత వర్షాలతో వచ్చే వరదలనుండి మనలను మనం కాపాడుకోగలం. ఈ సమూల మార్పుకై వేచి చూద్దాం.

"సర్వే జనాః సుఖినోభవంతు"

మహావాది రామకృష్ణ

భాగం-9

ఏది సత్యం? ఏది అసత్యం?!

గ్రీకు తత్వవేత్తలలో ప్లేటో అంతర జగత్తుకు ప్రాధాన్యమిచ్చాడు. అరిస్టాటిల్ బాహ్య - అంతర జగత్తులు రెండింటినీ నిర్వచించాడు. అరిస్టాటిల్ చేసిన తత్వబోధ భారతీయుల వేదాంత శాస్త్రానికి కొంచెం దగ్గరగా ఉంటుంది. పాశ్చాత్యులు భౌతికవాదానికి పెద్దపీట వేశారు. వస్తుతత్వమే విభిన్న రూపాలుగా విస్తరించి ఈ విశ్వసృష్టికి కారణమవుతోందన్న పాశ్చాత్యుల వాదన సర్వత్ర ఆమోదయోగ్యంగా ఉండదు.

మనం ఎప్పుడైనా మంచుపై కొద్దిసేపు చేయి ఉంచి... వెంటనే సలసల మరిగే నీటిలో ముంచితే... వేడిమి బాధించదు. అదే ముందుగా చల్లటి నీటిలో చేయి ముంచి, ఆ తరువాత వేడినీటిలో పెడితే చల్లగా అనిపిస్తుంది. ఈ విధంగా ఆ జలం వేడిమి కలిగినదీ లేనిదీ కూడా అయింది. ఏనుగు కంటికి చిట్టెలుక 'అల్పప్రాణి'గా కనిపిస్తుంది. కానీ చీమ కంటికి అదే ఎలుక 'భారీ జంతువు'గా తోస్తుంది. ఈ విధంగా ఆ మూషికం అల్పప్రాణి, భారీ జంతువు కూడా అయింది. దృష్టిభేదం ఉండే సావకాశం వల్ల ఇక్కడ ఉపయోగించిన యుక్తిని అనేక ఇతర అంశాల విశ్లేషణలో కూడా ఉపయోగించవచ్చు. దాంతో ఏ ఇంద్రియానుభూతమైన వస్తువైనా వైరుధ్య గుణాలతో కూడి ఉంటుందని తెలుసుకోవడం సాధ్యపడుతుంది. ఈ గుణాలు స్థిరంగా ఉండేవి కావు.

ఇంద్రియాలతో గ్రహించిన జ్ఞానం సత్యం కాదు. ప్రామాణికం కాదు. ఒక చిత్రం ఒకరి కంటికి అందంగా తోస్తుంది. మరొకరి కంటికి బాగా అనిపించదు. 'దేని గుణం నిశ్చితం, స్థిరం అవుతుందో లేదా దేనికి గుణాభావం (గుణం లేకపోవడం) నిశ్చితమై ఉంటుందో అది నిత్యవస్తువు కాదు.' గ్రీకు తత్వవేత్త ప్లేటో దృష్టిలో, 'ఇంద్రియ సంబంధమైన జగత్తును తెలుసుకోజాలము.' ఒకరకమైన విజ్ఞానం అనుభూతి స్థాయికి వస్తోందంటే... అది ఎవరిది? అని అడగాల్సి వస్తుంది. ఈ ప్రశ్నకు ప్లేటో సమాధానం... 'రూప జగత్తుకు లేదా ధారణకు చెందినది' అని. ప్లేటోకి రేఖాగణితంలో అభిరుచి ఉండేది. అందువల్ల అతనికి కాల్పనిక వస్తు జగతిపై స్వాభావికంగానే మొగ్గుదల ఉండేది.

వస్తువులకు చెందిన ఇంద్రియానుభూతిలో గుణాల నుంచి ఉపలబ్ధమైన కారణ రూపం ఉంటుంది. దానివల్లనే వాటియందు సత్యత్వ ఆభాస ఉంటుంది. రూపానికి చెందినదే సమ్యక్ జ్ఞానమై ఉంటుంది. రూప, శబ్దాల ఆధారంగా మనం శాశ్వతమైనదాన్ని పొందాలని కోరుకుంటున్నాం. సారాంశం ఏమిటంటే అసంపూర్ణమైన బాహ్యజగత్తును ఆధారం చేసుకుని మనం, నిత్యసిద్ధ పూర్ణతను అన్వేషించాలనుకుంటున్నాం.

అరిస్టాటిల్ బాహ్య అంతర జగత్తులు రెండింటినీ వ్యాఖ్యానించాడు. 'విశాలమైన ఆలోచనల నుంచి తత్వజ్ఞానం పుడుతుంది' అని చెప్పాడు. అరిస్టాటిల్‌కి జీవశాస్త్రంలో అభిరుచి ఉండేది. అందువల్ల మార్పు చెందని ప్రకృతి స్వభావాలలో వికారము, పరివర్తన మొదలైన సంస్కారాల ప్రాబల్యం చేత కలిగే మార్పులపై అతనికి ఆసక్తి ఉండేది. అతడి దృష్టిలో ఆకారం కలిగిన వస్తువు మాత్రమే అంతకంటే విశిష్టమైన రూపాన్ని తీసుకుంటుంది. విభిన్న వస్తువులలోని వస్తుతత్వమే మళ్లీ మళ్లీ వేర్వేరు రూపాలు తీసుకుంటూ ఉంటుంది. శిలలోని వస్తుతత్వం శిల్పి రూపొందించిన రూపాన్ని తీసుకున్నట్లే ఇది కూడానూ. చెట్లు, పశువులు, మానవులు మొదలైన వాటన్నింటి శరీరాకృతిలో వస్తుతత్వమే ఉంది. రూపం ఏర్పడిన తరువాతనే వాటియందు ఇంద్రియానుభూతులు వగైరా భేదాలన్నీ పుడుతున్నాయి. రూపం కంటే భిన్నమైన వస్తువు ఏదీ లేదు. ఎందుకంటే భూమి, నీరు, అగ్ని, వాయువు మొదలైనవన్నీ కూడా ఏదో ఒక మూల వస్తువు నుంచి అవస్థా విశేషాలుగానే ఏర్పడ్డాయి. విశ్వానికి గతిదాయకుడు పరమేశ్వరుడే. అయినప్పటికీ ఆయన స్థాణువే. ఆయనలోని సన్మాత్ర నుంచి ఈ విశ్వం పరిపూర్తి అయింది. ఆయనకు అభిముఖంగానే దీనికి వికాసం కలుగుతోంది.

అరిస్టాటిల్ దృష్టిలో కూడా అన్ని వస్తువులూ బీజరూపంలోనే స్థితమై ఉంటాయి. 'అచేతనమైన మాయా ప్రకృతియే మిగిలిన అన్నింటిలోని చైతన్యానికి కారణం అవుతుంది' అని అతడి అభిప్రాయం. 'అంతర్నిహితమైన శక్తిని తనలో నింపుకున్న భూతమే (ఆకాశాది పంచభూతాలు) మానవుడు, జంతువులు, చెట్లు మొదలైన రూపాలలో పరిణతి చెందుతుంటుంది. ఈ విధంగానే జీర్ణమైపోయిన - శిథిలమైన కలప నుంచి చెద పురుగులు, కుళ్లిన మలం నుంచి పేడపురుగులు, తడి జుట్టునుంచి పేలు, తడినేలలో తేళ్లు మొదలైనవి ఉత్పన్నమవుతూ ఉంటాయి' అని అభిప్రాయపడ్డాడు. కానీ ఇది వాస్తవం కాదు. మార్క్స్ వాదాన్ని సమీక్షించే సందర్భంలో ఈ విషయాన్ని గురించిన విస్తృత అధ్యయనం చేద్దాము. అంతవరకు ఇక్కడ పేడపురుగులు, చెద పురుగులు, పేలు మొదలైనవి జుత్తు మొదలైన వాటితో కూడి ఉన్న జడ శరీరం నుంచి ఉత్పత్తి కావు అని మాత్రమే చెప్పవలసి ఉంది. అలాగే వాటియందున్న చేతనత్వం ఆత్మది కాదు అని కూడా చెప్పాలి. అక్కడ కూడా మిగిలిన అన్నిచోట్లా ఉన్నట్లే వేరేచోటి నుంచి పుట్టుకలు సంభవిస్తుంటాయి. అక్కడ వాటి అభివ్యక్తి మాత్రమే కలుగుతోంది. ఎలాగైతే ఇనుము, కలప, బొగ్గు, నీరు మొదలైనవాటిలో స్వయంప్రతిపత్తి కలిగినదైన అగ్నికి అభివ్యక్తి కలుగుతుందో... అలాగే సర్వత్ర ఉనికిలో ఉన్న చైతన్యమే శరీరాల ద్వారా తన అభివ్యక్తిని తెలియచేస్తుంటుంది.

(వచ్చేవారం... తత్వశాస్త్రంలో అణువిజ్ఞానం)

హిందీమూలం : కరపాత్రీ స్వామి

అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

భారత ప్రపంచ కప్ కల నిజమాయెగా!

ప్రపంచ మహిళా వన్డే ప్రపంచకప్ విజేతగా నిలవాలన్న భారత్ కల 47 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఫలించింది. సొంతగడ్డపై జరిగిన ఐసీసీ ప్రపంచకప్ టైటిల్-2025 సమరంలో దక్షిణాఫ్రికాను చిత్తు చేసి సరికొత్త ఛాంపియన్ గా అవతరించింది.

హర్మన్ ప్రీత్‌కౌర్ నాయకత్వంలోని భారత మహిళా క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. 50 ఓవర్ల క్రికెట్లో విశ్వవిజేతగా నిలవాలన్న చిరకాల స్వప్నాన్ని ఎట్టకేలకు సాకారం చేసుకోగలిగింది. నాలుగున్నర దశాబ్దాల మహిళ వన్డే ప్రపంచకప్ చరిత్రలో విజేతగా నిలిచిన నాలుగోజట్టుగా రికార్డుల్లో చేరింది. భారత్ వేదికగా గత మూడువారాలుగా సాగిన ఐసీసీ వన్డే ప్రపంచకప్-2025 లీగ్ కమ్ నాకౌట్ టోర్నీలో అతిథ్యజట్టు పడిలేచిన కెరటంలా దూసుకొచ్చింది. లీగ్ దశలో మూడు వరుస (ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా జట్ల చేతిలో) పరాజయాలు ఎదురైనా, పోరాడి నాకౌట్ రౌండ్లో అడుగుపెట్టింది.

ప్రపంచ రికార్డు చేజింగ్ తో...

సెమీఫైనల్లో ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ జట్టు, ఏడుసార్లు విజేత ఆస్ట్రేలియాపై సంచలన విజయంతో టైటిల్ రౌండ్‌లోకి అడుగుపెట్టింది. ఎనిమిదోసారి ప్రపంచకప్ తమదేనన్న ధీమాతో సెమీస్ సమరానికి సిద్ధమైన కంగారూ జట్టు నిర్దేశించిన 339 పరుగుల రికార్డు స్కోరును భారత్ అలవోకగా అధిగమించింది. ఓపెనర్లు స్మృతి మందన, షఫాలీవర్మ విఫలమైనా వన్ డౌన్ జెమీమా రోడ్రిగ్స్, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌ల రికార్డు భాగస్వామ్యంతో అనూహ్య విజయాన్ని సాధించింది. హర్మన్ ప్రీత్ 89, జెమీమా 127 పరుగుల నాటౌట్ స్కోర్ల కారణంగానే భారత్ మూడోసారి ప్రపంచకప్ ఫైనల్స్ చేరుకోగలిగింది. మహిళా వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యధికంగా 339 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన తొలిజట్టుగా భారత్ సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పింది. 2005, 2017 వన్డే ప్రపంచకప్ ఫైనల్స్ చేరినా రన్నరప్ స్థానాలతో సరిపెట్టుకొన్న భారత్ అందివచ్చిన మూడో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న పట్టుదలతో బరిలోకి దిగింది.

సంచలనాల దక్షిణాఫ్రికాతో జరిగిన టైటిల్ పోరులో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 299 పరుగుల స్కోరుతో ప్రత్యర్థికి గట్టి సవాలే విసిరింది. ఓపెనర్ షఫాలీ వర్మ మెరపు బ్యాటింగ్ కు ఆల్ రౌండర్ దీప్తి శర్మ అర్ధశతకం, రిచా ఘోష్ 34 పరుగుల కీలక స్కోర్లు జత కావడంతో భారత్ ఈ స్కోరు సాధించగలిగింది. సమాధానంగా..300 పరుగుల భారీ లక్ష్యంతో చేజింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 246 పరుగులకే కుప్పకూలింది. భారత స్పిన్నర్ దీప్తి శర్మ 39 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టడంతో 52 పరుగుల తేడాతో భారత్ విశ్వ విజేతగా రికార్డుల్లో చేరింది. భారత్ విజయంలో ప్రధానపాత్ర వహించిన ఓపెనర్ షఫాలీవర్మకు ప్లేయర్ ఆఫ్ ది ఫైనల్, టోర్నీ మొత్తంలో నిలకడగా రాణించడం ద్వారా బ్యాటింగ్ లో 232 పరుగులు, బౌలింగ్‌లో 22 వికెట్లు పడగొట్టిన దీప్తి శర్మకు ప్లేయర్ ఆఫ్ ది ప్రపంచకప్ అవార్డులు దక్కాయి.

నాలుగోజట్టుగా భారత్....

1973 నుంచి 2025 ప్రపంచకప్ వరకూ మొత్తం 13 టోర్నీలు జరిగితే ఆస్ట్రేలియా ఏడుసార్లు(1978, 1982, 1988, 1993, 1997, 2013, 2022),ఇంగ్లండ్ నాలుగుసార్లు (1973, 1993, 2009, 2017), న్యూజిలాండ్ ఒకే ఒక్కసారి (2005) విజేతలు కాగలిగాయి. ప్రస్తుత ప్రపంచకప్ తో భారత్ సైతం పై మూడుజట్ల సరసన నిలువగలిగింది.

మిథాలీరాజ్ నాయకత్వంలో 2005 ప్రపంచకప్ ఫైనల్లో న్యూజిలాండ్ తో, 2017 ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడిన భారతజట్టు రన్నరప్ స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కెప్టెన్ గా మిథాలీ సాధించలేని ఘనతను హర్మన్ ప్రీత్ కౌర్ చేజిక్కించుకొంది.

బీసీసీఐ నజరానా 51 కోట్లు...

విశ్వవిజేతగా నిలిచిన భారతజట్టుకు ఐసీసీ వన్డే ప్రపంచకప్, బంగారు పతకాలతో పాటు రూ. 39 కోట్ల 55 లక్షల ప్రైజ్ మనీ దక్కింది. గత ప్రపంచకప్ విజేత ఇంగ్లండ్ అందుకొన్న మొత్తం 10 కోట్ల రూపాయలు మాత్రమే. మహిళా ప్రపంచకప్ ప్రైజ్ మనీ మొత్తాన్ని ఐసీసీ 297 శాతం మేర పెంచడం విశేషం. టైటిల్ పోరులో భారత్ చేతిలో ఓడిన దక్షిణాఫ్రికాకు రూ. 19.77 కోట్లు లభించాయి. భారతజట్టు సభ్యులకు రూ. 51 కోట్ల నజరానాగా ఇస్తున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. ఈ మొత్తాన్ని జట్టులోని 16 మంది సభ్యులతో పాటు ప్రధాన శిక్షకుడు అమోల్ ముజుందార్, ఇతర సహాయక సిబ్బంది పంచుకోనున్నారు.

పురుషుల విభాగంలో మాత్రమే కాదు..మహిళల విభాగంలో సైతం భారత్ ఐసీసీ ప్రపంచకప్ గెలుచుకోగలదని ప్రస్తుత 2025 ప్రపంచకప్ ద్వారా తేలింది. మహిళా క్రికెట్లో మూడు అగ్రశ్రేణిజట్ల ఆధిపత్యానికి గండికొట్టిన తొలిజట్టుగా భారత్ నిలిచింది.

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

వంద వసంతాల ప్రవాహం సంఘ గంగ

అనంతపురం: హిందూ ఐక్యత కోసం 1925లో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ నేడు విశ్వవ్యాప్తమై ఈ విజయదశమికి 100 ఏళ్లు పూర్తి చేసుకుందనీ, దేశవ్యాప్తంగా 3,000 మంది ప్రచారకులు ఉన్నారని ఆర్ఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ ప్రాంత కార్యకారిణి సభ్యులు యుగంధర్ అన్నారు.'తెలుగు ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్', 'రాయలసీమ రాజకీయ ఋషి' (డీఎస్పీ రెడ్డి జీవితం) పుస్తకాల ఆవిష్కరణోత్సవంలో ఆయన పాల్గొన్నారు. లక్షలాదిమంది గృహస్థు కార్యకర్తలతో సంఘం బలపడిందని చెబుతూ, అనంతపురం నగరంలో డీఎస్పీ రెడ్డిని గుర్తు చేశారు. ఆయన అజాతశత్రువు అని అన్ని పార్టీలవారు అభిమానించేవారని, మాజీ మంత్రి రఘువీరారెడ్డి పార్టీ వేరైనా డీఎస్పీ రెడ్డినే గురువుగా చెప్పుకునే వారన్నారు. ఆర్ఎస్ఎస్, గోపాలరావు ఠాకూర్ స్మారక సమితి సంయుక్తంగా నిర్వహించిన పుస్తక ఆవిష్కరణోత్సవం అనంతపురంలోని జీఆర్ ఫంక్షన్ హాల్‌లో అక్టోబర్ 30న జరిగింది.

నవయుగ భారతి సలహా సభ్యులు డాక్టర్ వడ్డి విజయసారథి మాట్లాడుతూ మహారాష్ట్ర నుంచి వచ్చిన దత్తోపంత్ బంధిష్టే, గోపాల్‌రావు ఠాకూర్ వంటి ప్రముఖులు తెలుగు ప్రాంతాలలో సంఘ వ్యాప్తికి కృషి చేశారన్నారు. తాను డీఎస్పీ రెడ్డి కలసి ఎమర్జెన్సీ సమయంలో ఒకే జైలులో నాలుగునెలలు ఉన్నామని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ప్రసంగిస్తూ, 100 వసంతాల ప్రవాహం సంఘ గంగ అని, ఎందరో రుషులు, మునులు ఈ కార్యాన్ని ముందుకు నడిపిస్తున్నారని, ఈశ్వరార్చన భావనతో ఆదర్శవంతమైన కార్యకర్తలకు సంఘంలో ఉన్నారనేందుకు దేవిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి ఒక నిదర్శనమని అన్నారు. సూర్యప్రకాశ్ రెడ్డిని రాయలసీమ గాంధీగా పిలుచుకుంటారని, తన తండ్రి పీవీ చలపతిరావుతో డీఎస్పీ రెడ్డికి ప్రత్యేక అనుబంధం ఉండేది అన్నారు. డీఎస్పీరెడ్డి మొత్తం మూడుమార్లు ఎమ్మెల్సీగా గెలిచారని అందులో ఎమర్జెన్సీ తర్వాత జైలులో ఉండి ఎమ్మెల్సీ అయ్యారని రాయలసీమ పశ్చిమ నియోజక వర్గంలోని అన్ని పార్టీలు డీఎస్పీ రెడ్డి ఎమ్మెల్సీ కావడానికి సహకరించి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాయన్నారు. ఎమర్జెన్సీలో అనంతపురం జిల్లాలోనే అత్యధిక సత్యాగ్రహాలు జరిగాయి అన్నారు. డీఎస్పీ రెడ్డి అనంతపురం జిల్లాలో సంఘ విస్తృతి కోసం బాగా కృషి చేశారని, ఒక స్వయంసేవక్ రాజకీయాలలోకి వస్తే ఎంతటి ఆదర్శవంతంగా ఉండాలో చేసి చూపించారన్నారు. అందుకే అలాంటి వ్యక్తిని వరుసగా మూడుసార్లు ఎమ్మెల్సీ పదవి వరించిందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెడ్డి కోడలు లక్ష్మీదేవి, గోపాల్‌రావుఠాకూర్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు సత్యమూర్తి, అనంతపురం విభాగ్ సంఘచాలక్ హిమకర్, సంఘ జ్యేష్ఠ కార్యకర్తలు, బీజేపీ కార్యకర్తలు, పుర ప్రముఖులు 500 మందికి పైగా పాల్గొన్నారు.

సంఘ శతాబ్ది సందర్భంగా వంద వైద్య శిబిరాలు

విశాఖ: ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా విశాఖపట్నంలో అల్లూరి సీతారామరాజు సేవయాత్ర, నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ & సేవాభారతి కలిసి అక్టోబర్ 31వ తేదీన 100 మెడికల్ క్యాంప్స్ నిర్వహించారు. 110 సేవాబస్తీలలో వైద్య శిబిరం జరిగింది.

ఈ కార్యక్రమంలో 4 మెడికల్ కాలేజీలు, 88 మంది డాక్టర్లు, 873 మంది ఎమ్‌బిబిఎస్ విద్యార్థులు పాల్గొని 8779 మందికి వైద్యం చేశారు. 467 మంది కార్యకర్తలు పని చేశారు.

నేషనల్ మెడికల్ కౌన్సిల్ మాజీ చైర్మన్, బెంగళూరు పూర్వ సంఘచాలక్ డాక్టర్ గంగాధర్, గాయత్రి మెడికల్ కాలేజీ ఎమ్‌డి డాక్టర్ సోమరాజు, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి , కార్డియాలజిస్ట్, ఎన్ఎమ్ఓ విశాఖ ప్రెసిడెంట్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, సేవా భారతి ప్రాంత కార్యదర్శి డాక్టర్ తిరుపతి రావు, ఎన్ఎమ్ఓ ప్రాంత సంఘటన మంత్రి డాక్టర్ కుళ్లాయి రెడ్డి, విభాగ్ ప్రచారక్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం పరిమళించిన వేళ...

తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ, వరంగల్, కాశిబుగ్గ ప్రాంతాలను ముంచెత్తిన వరదలు జనజీవితాన్ని అతలాకుతలం చేశాయి. అటువంటి విపత్కర పరిస్థితుల్లో, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కార్యకర్తలు చూపిన సేవానిరతి ఎందరికో ధైర్యమిచ్చింది. వారి సేవ కేవలం ఒక బాధ్యత కాదు, అది మానవత్వం పట్ల వారికి ఉన్న ప్రగాఢమైన విశ్వాసం.

కాశీబుగ్గలోని ఎస్.ఆర్. నగర్ వరద నీటిలో మునిగిపోయినప్పుడు, ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయి. ఆ సమయంలో, స్వయంసేవకులు వరద నీటిని లెక్కచేయకుండా నీటి ప్రవాహంలోకి దిగారు.

వరద నీరు నిండిన గృహాల నుండి భయంతో వణికిపోతున్న ప్రజలను, చిన్న పిల్లలను, వృద్ధులను భుజాలపై మోస్తూ, బురదలో నడుస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

వరంగల్ ఎం.ఆర్.ఓ., పోలీసు వారి సహకారంతో సమన్వయం చేసుకుంటూ, ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకుండా తరలింపు ప్రక్రియను విజయవంతం చేశారు.

వరద బాధితులకు తాత్కాలికంగా శుభం గార్డెన్‌లో ఆశ్రయం కల్పించి, వారికి అండగా నిలిచారు. ఈ విపత్కర పరిస్థితిలో స్వయంసేవకుల రూపంలో ఆ దేవుడే వారికి ఆసరాగా నిలిచాడని బాధితులు భావించారు.

వరంగల్–కరీంనగర్ జాతీయ రహదారిపై చింతగట్టు సమీపంలో వరద నీరు ఉద్ధృతంగా ప్రవహించి, ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. వాహనదారులు, ప్రయాణికులు భయంతో రోడ్డుపై చిక్కుకుపోయారు.

ఈ ప్రమాదకర పరిస్థితుల్లో, స్వయంసేవకులు ఎటువంటి భయం లేకుండా, తక్షణమే రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

వారు నిలబడబట్టే వాహనాలు సురక్షితంగా, నెమ్మదిగా ముందుకు సాగగలిగాయి. ఇది కేవలం ట్రాఫిక్ నియంత్రణ కాదు, వారు తమ తోటి పౌరులకు భద్రత, భరోసా అందించారు.

ఒకపక్క రక్షణ, మరోపక్క ఆశ్రయం కల్పిస్తూనే, హనుమకొండ స్వయంసేవకులు వరద బాధితుల ఆకలి తీర్చే మహాయజ్ఞంలో పాల్గొన్నారు.

ఎంతో ప్రేమగా, శ్రమించి వందలాది భోజనం పొట్లాలు తయారు చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్న బాధితుల వద్దకు వెళ్లి, అక్కడ ఆకలితో ఉన్న వారికి భోజనం పంపిణీ చేశారు.

సేవే మార్గంగా...విపత్కర పరిస్థితుల్లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు శాఖలో నేర్చుకున్న సంస్కారం, అలవడిన సేవాగుణం సమాజం పట్ల వారికి ఉన్న అంకితభావాన్ని సూచిస్తుంది. దేశానికి, ధర్మానికి ఎప్పుడు ఆపద వచ్చినా, మేము సిద్ధంగా ఉంటామని చెప్పకనే చెప్పారు.



ఆంధ్రప్రదేశ్ : ఆంధ్రప్రదేశ్ మొంథా తుఫాన్ వలన కాకినాడ జిల్లా, పిఠాపురం ఖండ, యు.కొత్తపల్లి మండలం నాగులపల్లి, రామనక్కపేట రహదారిలో అడ్డంగా పడిపోయిన చెట్లను తొలగిస్తున్న స్వయంసేవకులు. నెల్లూరు నగరంలో పెన్నా తీరం లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. సేవాభారతి ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న వారందరికీ తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసి వేలాదిమందికి మూడు పూటలా భోజనం, త్రాగు నీరు అందజేశారు.

మొత్తం 9 సేవా బస్తీలలో 2000 మందికి వితరణ జరిగింది. 3 వాహనాలలో 28 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తాగ్రేసరులు

శ్రీరామ్‌వాసుదేవ్ మహరాజ్

శ్రీరామ్‌వాసుదేవ్ మహరాజ్ పూరి జగన్నాథుడి పరమభక్తుడు. అయోధ్య సమీపంలో జన్మించిన ఆయన, తండ్రి మరణానంతరం తన 18వ ఏట తల్లితో తీర్థయాత్రలు చేస్తూ, పూరి చేరుకున్నాడు. తల్లి అక్కడ కాలం చేయడంతో తాను పూరిలోనే స్థిరపడాలని సంకల్పించుకొన్నాడు. విశిష్టాద్వైత మత ప్రవర్తకులు రామానుజాచార్యుల సంప్రదాయాన్ని పాటిస్తూ, సర్వవేళలా పూజాదికాలు, భగన్నామస్మరణ, ఆధ్యాత్మిక గ్రంథ పఠనంలో లీనమయ్యేవారు. ప్రాపంచిక విషయాలను విస్మరించి, శాస్త్రబద్ధంగా జీవించాలని, శ్రీమత్ భాగవత పఠనం, విష్ణుసహస్రనామ పారాయణాలను ప్రోత్సహించేవారు. రోజు లక్షసార్లు భగవన్నామస్మరణ చేసేవారట. జగన్నాథస్వామి ఆలయం సమీపంలోని సమాధి మఠం ఆయన నివాసమైనా, కేవల అది నిద్రకే పరిమితం. మిగతా సమయమంతా ఆలయంలో జగన్నాథుడి సేవలో గడిపేవారు. భక్తులు/శిష్యులు శ్రీరామ్ వాసువేవ్‌ను 'సచల జగన్నాథుడు' అని చెప్పుకొనేవారు.

కథ

నక్క తెలివి

అడవిలో ఒక చిన్న చెరువులో ఒక మొసలి ఉండేది. ఆ చెరువులో బోలెడన్ని చేపలు కూడా ఉన్నాయి. వాటిని తింటూ ఆ మొసలి అక్కడే ఉంటోంది.

అది ఉన్నదనే భయానికి అక్కడికి ఏ జంతువులూ వచ్చేవికావు. ఆ చెరువు దగ్గరలోనే ఒక పీత ఉంటోంది. మొసలికి అది మిత్రుడు.

ప్రతీరోజూ చేపలు తినితినీ మొసలికి వెగటు పుట్టింది. అందుచేత ఏదైనా ఉపాయం చెప్పి, తనకు వేరే ఆహారం ఏదైనా దొరికేటట్లు చూడమని మొసలి పీతతో చెప్పింది.

పీత బాగా అలోచించి దానికొక సలహా చెప్పింది. 'నీవు ఒడ్డుపైన చచ్చిపోయినట్లుగా పడి ఉండు! నేను వెళ్లి అడవిలోని జంతువులన్నింటికి నీవు చచ్చిపోయావని చెప్తాను. ఆపైన జంతువులన్నీ ఇక్కడకు నీళ్లు తాగడానికి వస్తాయి. అప్పుడు నీ ఇష్టం వచ్చిన జంతువుని పట్టుకొని తినవచ్చు' అని చెప్పింది.

"ఓహో! నీ సలహా చాల బాగుంది!" అంది మొసలి. పీత వెంటనే అడవిలోకి వెళ్లి "మిత్రులారా! చెరువులోని మొసలి చచ్చిపోయింది. మీరింక భయం లేకుండా వచ్చి నీళ్లు తాగవచ్చు" అని చెప్పింది.

దాని మాటల్ని అన్ని జంతువులు నమ్మాయి. కాని వాటిలో ఒక తెలివైన నక్క మాత్రం నమ్మలేదు.

పద్యం

చదివి చదివి కొంత చదువంగ చదువంగ
చదువు చదివి యింకొక చదువు చదివి
చదువు మర్మములను చదువలేడయ్యెను
విశ్వదాభిరామ వినుర వేమ!

భావం : ఎంత కాలం చదివినా, ఎన్నెన్ని చదువులు చదివినా, చదువుల మర్మమైన ఆత్మతత్వాన్ని తెలుసుకోలేకపోతే ఆ చదువులన్నీ నిరర్థకాలు.

శ్లోకం

అజం నిజః పరోవేత్తి
గణనా లఘు చేతసాం
ఉదార చరితానంతు
వసుధైక కుటుంబకమ్

భావం : వీడు నా వాడు, వీడు పరాయివాడు అనే ఆలోచన అల్ప మనస్కులకు ఉంటుంది. అదే విశాల భావాలు గల మహాపురుషులు అందరూ ఒకే కుటుంబం అని భావిస్తారు.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

సింహం	మేఘాలు
నీలి	చేప
బందరు	చెట్టు
వేప	జూలు
సారె	లడ్డు

జవాబులు : సింహం-జూలు, నీలి-మేఘాలు, బందరు-లడ్డు, వేప-చెట్టు, సారె-చేప

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు



రామచంద్ర నాగస్వామి
(10-08-1930 - 23-01-2022)

తమిళనాడుకు చెందిన ప్రముఖ చరిత్రకారుడు, పురావస్తు శాస్త్రజ్ఞుడు, శాసన పరిశోధకుడు. తమిళనాడులోని ఆలయ శాసనాలు, కళా చరిత్రపై అనేక పరిశోధనలు చేశారు. 1966 నుండి 1988 వరకు తమిళనాడు పురావస్తు విభాగానికి సంచాలకుడిగా సేవలు అందించారు. ఆయన సేవలకుగానూ భారత ప్రభుత్వం 2018లో 'పద్మభూషణ్'తో సత్కరించింది.

జనరల్ నాలెడ్జ్

1. 2025లో ప్రపంచపు Fastest Growing Economy గా గుర్తింపు పొందిన దేశం ఏది?
2. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2025 ఎక్కడ జరిగాయి?
3. 2025లో నోబెల్ శాంతి బహుమతి ఎవరు గెలుచుకున్నారు?

జవాబులు: 1. భారత్, 2. బీహార్, 3. మరియా కొరినా మచాడో

మెదడుకు మేత

జీడివారి కోడలు వేడి
వారి మరదలు వైశాఖ
మాసంలో ఇంటికి
తిరిగి వస్తుంది?

జవాబు : ఉడుత

"నీతో వస్తాను, నాకు చచ్చిన మొసల్ని చూపించు" అని పీత వెనకే వెళ్లింది నక్క.

మొసల్ని చూసి అది చావలేదని అనుమానించింది. దానికి ఒక పరీక్ష పెట్టాలనుకుంది. మిగతా జంతువులతో "మిత్రులారా! మొసలి చచ్చిపోయిందని మీరు నమ్ముతున్నారా? అది తోక కదుపుతున్నట్లు మీరెవరైనా చూశారా? నాకు ఒక గుడ్లగూబ చెప్పిన ప్రకారం, మొసలి చచ్చినా సరే దాని తోక కదులుతూ ఉంటుందట" అని నక్క గట్టిగా అరచి చెప్పింది.

తెలివిలేని ఆ మొసలి, నక్కమాట విన్నవెంటనే తోక కదల్చడం మొదలెట్టింది. అది బ్రతికే ఉందని, నక్కకు అర్థమైంది. వెంటనే గట్టిగా "మిత్రులారా పారిపోండి! మొసలి చావలేదు. బ్రతికే ఉంది." అని అరచింది. వెంటనే జంతువులన్నీ అక్కడి నుండి పారిపోయాయి. ★

మంచిమాట

పెదవి దాటని మాటకు
నువ్వు రాజు, పెదవి దాటిన
మాటకు నువ్వు బానిసవి

వారఫలాలు

10-16 నవంబర్, 2025

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కొత్త కాంట్రాక్టులు దక్కించు కుంటారు. ఆదాయం మరింత సంతృప్తినిస్తుంది. కుటుంబ సమస్యల నుంచి బయటపడతారు. స్థిరాస్తి కొను గోలులో ఆటంకాలు అధిగమిస్తారు. వ్యాపారులకు కొత్త పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు ఊహించని మార్పులు సంభవం. రాజకీయ వేత్తలకు ఆహ్వానాలు. కళాకారులు, రచయితలకు అనుకూలత. 13,14 తేదీల్లో వృథా ఖర్చులు. లేనిపోని వివాదాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

వాహనాలు, ఆరోగ్యవిషయాలలో కొంత శ్రద్ధ వహించాలి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొం టారు. రావలసిన సొమ్ము సకాలంలో అందక నిరాశ చెందుతారు. కుటుంబ సమస్యలు చికాకు పరుస్తాయి. వ్యాపారస్తులకు లాభాలు కష్టమే. ఉద్యోగస్తులకు బాధ్యతలు పెరుగుతాయి. పారిశ్రామిక వర్గాలు, కళా కారులకు అవకాశాలు. క్రీడాకారులు, పరిశోధకులకు ఒత్తిడులు. 12,13 తేదీల్లో శుభవార్తలు. ఆకస్మిక ధనలాభం. శ్రీరామరక్షాస్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

కొన్ని వివాదాలు నేర్పుగా పరిష్కరించు కుంటారు. అవసరాలకు సొమ్ము అందుకుంటారు. కుటుంబంలో మీ మాటే పైచేయిగా ఉంటుంది. కొద్దిపాటి శారీరక రుగ్మతలు బాధిస్తాయి. వ్యాపారులు స్వల్ప లాభాలతో సరిపెట్టుకోవాలి. ఉద్యోగులకు విధి నిర్వహణ ఆశాజనకంగా ఉంటుంది. రాజకీయ వేత్తలు, కళాకారులకు ఉత్సాహవంతం. క్రీడాకారులు, పరిశోధకులకు కార్యసిద్ధి. 15,16 తేదీల్లో వ్యయ ప్రయాసలు. శివపంచాక్షరి పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

దేవాలయాలు సందర్శిస్తారు. కాంట్రాక్టర్లకు చేజారిన అవకాశాలు తిరిగి దక్కుతాయి. రావలసిన సొమ్ము సకాలంలో అందుతుంది. శారీరక రుగ్మతలు బాధించినా కొంత ఉపశమనం పొందుతారు. వ్యాపా రులకు కొత్త ఆశలు. ఉద్యోగులు బాధ్యతలు సమర్థ వంతంగా నిర్వహిస్తారు. సాంకేతిక, పారిశ్రామిక వర్గాలవారి యత్నాలు ఫలిస్తాయి. రచయితలు, క్రీడా కారులకు ఉత్సాహం. 10,11 తేదీల్లో బంధువులతో విరోధాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

రుణబాధలు తొలగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. ఆరోగ్యం కొంత కుదుటపడి ఊపిరి పీల్చుకుంటారు. వ్యాపారులు లాభాల బాటలో నడుస్తారు. ఉద్యోగులకు విధుల్లో అవాంతరాలు తొలగుతాయి. పారిశ్రామికవేత్తలకు అనుకోని ఆహ్వానాలు. రచయితలు, కళాకారులకు కొత్త ఆశలు. 13,14 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. స్నేహితులతో తగాదాలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

కాంట్రాక్టర్లకు అప్రయత్నంగా అవకాశాలు. భూములు, వాహనాలు కొనుగోలు. ఆదాయానికి ఇబ్బందిలేకుండా గడిచిపోతుంది. వ్యాపారులు అనుకున్న లాభాలు దక్కించుకుంటారు. ఉద్యోగాలలో అనుకూల వాతావరణం. రాజకీయవర్గాల శ్రమ ఫలిస్తుంది. కళాకారులు, క్రీడాకారులకు అనుకున్న కార్యాలు నెరవేరతాయి. 14,15 తేదీల్లో అనుకోని ఖర్చులు. ఆంజనేయ దండకం పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

అందరిలోనూ ప్రత్యేకతను నిలుపుకుంటారు. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. కొంత అనారోగ్య సూచనలు. వ్యాపారస్తులకు నూత నోత్సాహం. ఉద్యోగుల శ్రమ ఫలిస్తుంది. రాజకీయ వర్గాలకు కొత్తగా పదవులు లభించే సూచనలు. రచయితలు, క్రీడాకారులకు అంచనాలు నిజం కాగలవు. 11,12 తేదీల్లో వృథా ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

రుణబాధలు తొలగుతాయి. వాహనసౌఖ్యం. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన. సోదరులతో మరింత సఖ్యత. ఆరోగ్య సమస్యలు తీరతాయి. వ్యాపారస్తులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. ఉద్యోగస్తులకు కొంత ఊరట లభిస్తుంది. కళాకారులకు ఊహించని అవకాశాలు. పరిశోధకులు, రచయిత లకు కొత్త ఆశలు. 12,13 తేదీల్లో కుటుంబంలో చికాకులు. వినాయకుని స్తోత్రాలు పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

చిన్ననాటి స్నేహితుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. నిరుద్యోగులకు ఉద్యోగలాభం. రావలసిన సొమ్ము అంది అవసరాలు తీరతాయి. శారీరక రుగ్మతలు కొంత బాధిస్తాయి. ఉద్యోగస్తులకు బాధ్యతల నుంచి కొంత ఉపశమనం. క్రీడాకారులు, రచయితల యత్నాలు సఫలం. 13,14 తేదీల్లో వృథా ఖర్చులు. అనుకోని ప్రయాణాలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆకస్మిక ధనలాభాలు. కుటుంబసభ్యుల నుంచి ఆశించిన సహాయం అందుతుంది. కొన్ని సమస్యల నుంచి గట్టెక్కి ఊరట చెందుతారు. వ్యాపారస్తులకు లాభాలు తథ్యం. ఉద్యోగస్తులకు కొత్త ఆశలు చిగురిస్తాయి. పారిశ్రామికవేత్తలకు సంతోషకరమైన సమాచారం. క్రీడాకారులు, పరిశోధకులకు మంచి గుర్తింపు. 15,16 తేదీల్లో దుబారా ఖర్చులు. బంధువిరోధాలు. ఆదిత్య హృదయం పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని సమస్యల నుంచి బయటపడతారు. కొద్దిపాటి అనారోగ్యం. వ్యాపారస్తులకు కొత్త పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగస్తులకు అనుకోని అభివృద్ధి కని పిస్తుంది. రాజకీయవర్గాలకు గతం కంటే మెరుగ్గా ఉంటుంది. రచయితలు, కళాకారులకు శుభవార్తలు. 15,16 తేదీల్లో ధనవ్యయం. దూరప్రయాణాలు. శివస్తుతి మంచిది.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

శుభకార్యాల నిర్వహణపై చర్చలు జరుపుతారు. ఆదాయం గతం కంటే మెరుగుపడుతుంది. ప్రముఖులతో పరిచయాలు. ఆరోగ్య సమస్యల నుంచి కొంత ఉపశమనం. వ్యాపారస్తులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. ఉద్యోగస్తులకు ఒక సమాచారం మరింత ఊరటనిస్తుంది. కళాకారులకు శ్రమానంతరం అవకాశాలు. పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులు అనుకున్నది సాధిస్తారు. 11,12 తేదీల్లో విచిత్రమైన సంఘటనలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

పదరసం-537



ఆధారాలు

అడ్డం

1. అమ్మ సోదరుడు (4)
4. రుచి, అనుభవం (2)
6. పల్లె, ఊరు (2)
7. మిగతా...(3)
9. ఒయ్యారం, చిరునామా (3)
10. వానరాలు (3)
11. భూమి, లోకం (3)
14. నేర్పు, పటుత్వం (3)
15. పెద్దక్క తరువాత (3)
17. కొడవలి (3)
19. కావేరీ తీరంలోని వైష్ణవ క్షేత్రం (3)
20. తేమ, పొడి కాదు...(2)
22. శ్రీపతి చెల్లాచెదురయ్యాడు (3)
24. స్వర్గంలో పుట్టినవారు (4)
27. అలనాటి ప్రఖ్యాత చిత్రకారుడు (4)
29. అహంకారం, అతిశయం (2)
30. శిశువుల స్నానం.. ముద్దుగా... (2)
31. సర్పవైరి (3)
33. ధనుస్సు (2)
34. నాన్న నాన్న (2)
35. వ్యాజ్యం (2)

నిలువు

1. సోదరి కూతురు (5)
2. మాతకు బహువచనం (3)
3. బుద్ధి, మనసు (2)
5. అనేక, పలు (3)
6. ఆహారం (2)
8. గజ నియంత్రకుడు (3)
12. అందమైన తీగ (4)
13. కష్టాలు, ఇబ్బందులు (3)
15. ఆశ్చర్యం, బొమ్మ (20
16. ఎడతెగక, క్రమం (4)
18. బస, నివాసం (3)
19. 'మహాప్రస్థానం' కర్త (2)
21. అనగనగా ఒక....(2)
22. సముద్రంలో పెద్ద చేప (4)
23. ఆ వైపు, తరువాత (3)
25. వైరాగ్యుడు, యోగి (2)
26. లోపించినది, నిరుపయోగం (2)
28. దుఃఖం, ఏడుపు (3)
31. చల్లకొచ్చి దీనిని దాచనేల? (2)
32. ఎల్లవేళలా (2)

పదరసం - 536 సమాధానాలు



మాస్ మహారాజా అని అభిమానులు ప్రేమగా పిలుచుకునే రవితేజ 75వ చిత్రం 'మాస్ జాతర'. గత కొన్నేళ్లుగా ఆయనకు చెప్పుకోదగ్గ సక్సెస్ లేదు. ఆ మధ్య చిరంజీవితో కలిసి చేసిన 'వాల్తేరు వీరయ్య' మాత్రమే విజయం సాధించింది. సోలో హీరోగా నటించిన సినిమాలన్నీ పరాజయం పాలయ్యాయి. ఏ సినిమా కూడా అనుకున్న సమయానికి విడుదల కావడం లేదు. 'మాస్ జాతర' అనేక సార్లు వాయిదా పడి చిట్ట చివరకు నవంబర్ 1న విడుదలైంది. దానికి ఒకరోజు ముందే అన్ని ఊళ్లలో ప్రీమియర్ షోస్ పేరుతో రెండు ఆటలను ప్రదర్శించారు. సినిమా పేరే 'మాస్ జాతర' కాబట్టి మానసికంగా అందుకు సిద్ధపడి థియేటర్లకు వెళ్లాలని కొందరు చెబుతున్నారు. కానీ మానసికంగా ఎంత సిద్ధపడి వెళ్లినా ప్రేక్షకులను మెప్పించడంలో 'మాస్ జాతర' ఫెయిల్ అయ్యింది.ఫలితంగా రవితేజ ఖాతాలో మరో పరాజయం చేరింది.

చిల్లర పాత్రల 'మాస్ జాతర'

సినిమా కథేమిటంటే.. పోలీస్ అవ్వాలని చిన్నప్పటి నుండి కలలు కంటూ ఉంటాడు లక్ష్మణ్ భేరీ (రవితేజ). మిలటరీలో పనిచేసే అతని తాతయ్య (రాజేంద్ర ప్రసాద్) నిజాయితీ పరుడైన పోలీస్ కొడుకు, కోడలు చనిపోవడంతో వాలెంటరీ రిటర్మెంట్ తీసుకుని వచ్చేస్తాడు. తండ్రిలాగా పోలీస్ కావాలనుకున్న లక్ష్మణ్‌ను వారించి, రైల్వే పోలీస్ అయితే రిస్క్ తక్కువ అని చెప్పి తాతయ్య ఒప్పిస్తాడు. కానీ లక్ష్మణ్ భేరీ ఎక్కడికి ట్రాన్స్‌ఫర్‌పై వెళ్లినా, రైల్వే స్టేషన్ మాత్రమే కాదు... ఊరు మొత్తాన్ని తన కంట్రోల్‌లోకి తీసుకుని అక్కడి పరిస్థితుల్ని సరిచేస్తుంటాడు. అతని ట్రాక్ రికార్డ్ గమనించిన ఉన్నతాధికారి అజిత్ నారాయణ (సముతిరకని) ఉత్తరాంధ్రలోని 'అడవివరం' కు పంపుతాడు. అక్కడ గంజాయి వ్యాపారి శివుడు (నవీన్‌చంద్ర)కు లక్ష్మణ్ భేరీ ఎలా బుద్ధి చెప్పాడన్నదే మిగతా సినిమా. వయసు దాటిపోతున్నా తాత కారణంగా పెళ్లి పెటాకులు లేకుండా ఉండిపోయిన లక్ష్మణ్ భేరీకి అడివివరంలో గంజాయి వనంలో తులసి మొక్కలా తులసి (శ్రీలీల) అనే అమ్మాయితో కలిగిన పరిచయం ప్రేమగా మారుతుంది. ఊహించని ట్విస్ట్‌లతో సాగే ఆ లవ్ ట్రాక్ ఎలా సుఖాంతం అయ్యిందన్నది మరో కథ! గత కొంతకాలంగా తెలుగు సినిమాలు గంజాయి కథల చుట్టూ తిరుగుతున్నాయి. ఈ యేడాది దాదాపు పది పన్నెండు సినిమాలు ఇదే ఇతివృత్తంతో వచ్చాయి. అయితే... ప్రేక్షకులను ఎలాంటి ఒత్తిడికి గురి చేయకుండా రైటర్ కమ్ డైరెక్టర్ భాను భోగవరపు నేరుగా కథను నడిపాడు. కాకపోతే ఒకటి రెండు ట్విస్టులు పెట్టాడు. కానీ వాటిల్లో ఎలాంటి కొత్తదనం లేదు. కథ మొదలైన దగ్గర నుండి ముగింపు వరకూ సాదాసీదాగా సాగిపోతుంది. మూస ఫార్ములాలోనే కామెడీ సీన్స్ కూడా సాగాయి. మనసు పడ్డ అమ్మాయిని రావణుడులా తీసుకొచ్చి తన ఇంటిలో బందీగా ఉంచిన విలన్‌కు శివుడు అనే పేరు ఎందుకు పెట్టారో అర్థమే కాదు. 'శివుడంటే గంగను నెత్తిన పెట్టుకున్నవాడు, నీ మాదిరి ఇంటిలో బంధించేవాడు కాదు' అంటూ మళ్లీ డైలాగ్స్ కొన్ని.

ఆ మధ్య వచ్చిన 'ఘాటీ'లో గంజాయి వ్యాపారం చేసి హీరోహీరోయిన్లు తమ గూడెం పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తపన పడుతుంటారు. కానీ తాము చేసే గంజాయి వ్యాపారంతో ఎంతమంది చెడిపోతున్నారో వాళ్లకు పట్టదు. ఇందులోనూ హీరోయిన్ తన కష్టాలనుండి గట్టెక్కడానికి తండ్రితో కలిసి గంజాయి అమ్మేస్తుంటుంది. అలానే మిలటరీలో పనిచేసి వచ్చిన హీరో తాతయ్య... చపలచిత్తుడిలా అమ్మాయిల వెంట పడుతుంటాడు. పెళ్లైతే మనవడు ఎక్కడ దూరమైపోతాడో అని అతనికి వచ్చిన సంబంధాలను చెడగొడుతుంటాడు. ఇదేమి లాజిక్కో అర్థం కాదు. ఇలాంటి చిల్లర క్యారెక్టర్స్‌తో తీసిన చిల్లర సినిమా 'మాస్ జాతర'. టైటిల్‌కు తగ్గట్టుగా మాస్ పాటలు సరే సరీ! ఏది డ్యుయేటో ఏది ఐటమ్ సాంగో తేల్చుకోవడం కష్టం. టీవీలో వచ్చే డాన్స్ రియాలిటీ షోస్ తో చిన్నపిల్లలతో వల్గర్ స్టెప్పులేయిస్తుంటే చాలామంది తల కొట్టుకుంటూ ఉంటారు. ఇప్పుడది సినిమాలకూ పాకింది. ఈ సినిమా ప్రీ క్లయిమాక్స్ లో వచ్చే 'సూపర్ డూపర్ హిట్' సాంగ్ లో చిన్నపిల్లలతో పిచ్చిపిచ్చి స్టెప్పులు వేయించారు. అదేం ఆనందమో!?

రవితేజ మూడు దశాబ్దాలకుపైగా సినిమా రంగంలో ఉన్నాడు. హీరోగా దాదాపు యాభై, అరవై సినిమాలు చేశాడు. తనదైన కామెడీతో ఓ వర్గం ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. కానీ ఇప్పుడు కథల గురించి వాటిని తెరకెక్కించే దర్శకుల ప్రతిభ గురించి రవితేజ పట్టించుకుంటున్నట్టుగా అనిపించడం లేదు. రెమ్యూనరేషన్ ఇస్తున్నారు, సినిమా చేసేద్దాం అనే తీరే కనిపిస్తోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో 'ఈ మధ్య కాలంలో మిమ్మల్ని చెత్త సినిమాలతో బాగా విసిగించాను. ఈ సినిమా విషయంలో అలా జరగదు' అని రవితేజ హామీ ఇచ్చాడు. కానీ అదే జరిగింది. ఇందులో శ్రీలీల, రాజేంద్ర ప్రసాద్, నరేశ్, సముతిర కని, హైపర్ ఆది, అజయ్ ఘోష్, తారక పొన్నప్ప, సమ్మెట గాంధీ, నవ్య సామి, ప్రవీణ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఆర్టిస్టుల్లో బాగా చేసింది, కష్టపడింది నవీన్ చంద్ర ఒక్కడే. గతంలో వచ్చిన 'అరవింద సమేత'ను గుర్తు చేసే పాత్రే అయినా బాగా చేశాడు. మిగిలిన వాళ్లంతా కంఫర్ట్ జోన్ లో చేసుకుంటూ వెళ్లారు. పేరున్న చాలామంది ఆర్టిస్టులను దర్శకుడు సరిగా ఉపయోగించుకోలేదు.

సంగీత దర్శకుడు భీమ్స్ ఇచ్చిన బాణీల్లో కొత్తదనం లేదు. జాతర నేపథ్యంలో జరిగే క్లయిమాక్స్ ఫైట్‌లో ఎంచక్కా దండకాలు పెట్టేసి వదిలేశాడు. ఈ మధ్య కాలంలో ఇలాంటి సినిమాలకు ఇదే ఆనవాయితీ అయిపోయింది. హీరోల ఊచకోతలను ఎలివేట్ చేస్తూ దేవుడి దండకాలను, స్తోత్రాలను వాడేస్తున్నారు. ఇలాంటి సినిమాలు చూసినప్పుడు అందరికీ వచ్చే సందేహం ఒక్కటే! అసలు నిర్మాతలు కథలు వింటున్నారా? లేకపోతే కాంబినేషన్‌లో వర్కౌట్ అయిపోతుందిలే అనే అతినమ్మకంతో సినిమాలు తీస్తున్నారా? అని. దీనికి ఈ చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ సమాధానమిస్తూ, 'ఈ సినిమాలోని చివరి పాట 'ఈ పాటకు రిథమ్ లేదు.. కదం లేదు... పదం లేదు... అర్థంపర్థం లేదు... దీనికి సెన్స్, కామన్ సెన్స్ లేదు' అన్నారు.అవే పదాలు ఈ సినిమాకూ వర్తిస్తాయి. సెన్స్... కామన్స్ సెన్స్ లేని సినిమా ఇది. దీనికి దూరంగా ఉండటం ఆరోగ్యకరం!

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.300/-



వెల : ₹.100/-



వెల : ₹.400/-

వెల : ₹.300/-



వెల : ₹.60/-



వెల : ₹.250/-



వెల : ₹.50/-

వెల : ₹.200/-



వెల : ₹.275/-



వెల : ₹.100/-

వెల : ₹.499/-



వెల:₹.499/-



వెల :₹.450/-



వెల : ₹.999/-



వెల : ₹.125/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠి, హైదరాబాద్. 9440589722,

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 04

ఆత్మ విస్మృతితో, కాలం చేసిన వేనవేల గాయాలతో
కునారిల్లుతున్న ఈ సమాజానికి నవశక్తినీ,
ఆకృతినీ ఇస్తున్న సంస్థ డాక్టర్ హెడ్గెవార్ స్థాపించిన ఆర్ఎస్ఎస్.
ఈ చారిత్రక వాస్తవాలను తిరుగులేకుండా నిరూపిస్తున్నదే సంఘ శతాబ్ది వేడుక.

RSS @100

ఈ సందర్భంగా సంఘ శతాబ్ది శుభాకాంక్షలతో...

విజయలక్ష్మి ముచ్చర్ల, సుధాకర్ రావు ముచ్చర్ల దంపతులు. కుమారుడు తేజ్‌నారాయణ ముచ్చర్ల.

Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyd-01